
RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 255 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, డిసెంబర్,17, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది



- ఇప్పుడేమో రాజ్యాంగం అంటూ కలవరిస్తోంది
- లోక్‌సభలో దుయ్యబట్టిన మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,డిసెంబర్16 : కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని కాంగ్రెస్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దుయ్యబట్టారు. ఇప్పుడు మాత్రం రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోం దని సీతారామన్ మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. అధికార పక్షం తరఫున కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చర్చను ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రె స్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'రెండో ప్రపంచయుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్య్రం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి. కాలక్ర మంలో పలు దేశాలు తమ రాజ్యాంగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశాయి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకొని నిలబడింది. వాక్ స్వాతంత్ర్యా న్ని అణచివేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది.ఇందిర హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించారు.

## లగచర్ల అంశంపై.. బీఆర్ఎస్ పట్టు..




- అసెంబ్లీ నేటికి వాయిదా
- అసెంబ్లీలో చర్చకు డిమాండ్
- బీఆర్ఎస్ వాయిదా తీర్మానానికి స్పీకర్ నో
- సభలో బీఆర్ఎస్ నేతల నినాదాలు
- దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అంటూ గందరగోళం
- రైతుల బేడీల ఫోటోలతో నిరసన
- మార్షల్స్ వచ్చినా వెనక్కి తగ్గని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్,డిసెంబర్,16,తెలంగాణ పత్రిక : లగచర్ల అంశంపై శాసనసభలో చర్చకు బీఆర్ఎస్ పట్టుబట్టింది. దీనిపై వాయిదా తీర్మానం కూడా నేడు స్పీకర్ కు అందజేసింది. అయితే ఈ తీర్మానాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ తిరస్కరించారు.. అయినప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెనక్కి



తగ్గలే దు . పర్యాటక శాఖపై కాకుండా లగచర్ల రైతుల బేడీల విషయంలో చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.చర్చకు అనుమతించాలని ప్లకార్డులు పట్టుకుని నిరసనలు తెలిపారు. లగచర్ల అంశంపై చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసనలతో అసెంబ్లీ దద్దరిల్లింది. లగచర్ల రైతులకు బేడీలు వేయడంపై శాసనసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. రైతులకు బేడీలు వేసిన ఫొటోలతో కూడిన ప్లకార్డులతో నిరసనలు తెలిపారు. ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. దో పిడీ రాజ్యం.. దొంగల రాజ్యం అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. రైతులకు బేడీలు వేస్తారా సిగ్గు సిగ్గు అంటూ విమర్శించారు. బీఆర్ఎస్ ఆందోళనతో శాసనసభ లాబీలో భారీగా మార్షల్స్ మోహరించారు. శాసనభ నుంచి బీఆ ర్ఎస్ ఎమ్మెల్యేలను బలవంతంగా బయటకు పంపించేందుకు యత్నించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గలేదు. పర్యాటక శాఖపై కాకుండా లగచర్ల రైతుల బేడీల విషయం లో చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. లగచర్ల అంశంపై ఎందుకు చర్చ చేపట్టడం లేదని ప్రశ్నించారు. విపక్ష సభ్యుల ఆందోళన తో శాసన సభను స్పీకర్ గడ్డం ప్రసాద్ రేపటికి వాయిదా వేశారు...

## సంక్రాంతి తరువాత కొత్త రేషన్ కార్డుల మంజూరు



**- మంత్రి ఉత్తమ్**

హైదరాబాద్,డిసెంబర్,16,తెలంగాణ పత్రిక :
సంక్రాంతి తరువాత కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీ ప్రక్రియను మొదలు పెట్టబోతునట్లు రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. సోమవారం ఉదయం రాష్ట్ర శాసనమండలిలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆచార్య కోదండరెడ్డి, మీర్జా రియాజుల్ హసన్ ఏఫెండి లతో పాటు జీవన్ రెడ్డి, సత్యవతి రాథోడ్ తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానమిస్తూ.. ప్రభుత్వ అంచనా ప్రకారం కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండ వచ్చని సూచన ప్రాయంగా సభకు వివరించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరికి తాజాగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు

## జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు : భట్టి



హైదరాబాద్,డిసెంబర్,16,తెలంగాణ పత్రిక :
జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగాల ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలను నిర్వహిస్తామన్నారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు. శాసన మండలిలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల భర్తీ కోసమే జాబ్ క్యాలెండర్ ప్రకటించామని దశలవారీగా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు.కాగా, 'అదిగో జాబ్ క్యాలెండర్.. ఇదిగో జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగులను ఊరించిన రేవంత్‌రెడ్డి సర్కారు, ఈ ఏడాది ఆగస్టు 3న గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఖాళీల వివరాల్లేని.. నోటిఫికేషన్, పరీక్షల తేదీల్లేని జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉసూరుమనిపించింది. జాబ్ క్యాలెండర్‌లో మొత్తం 20 రకాల షెడ్యూళ్లను ప్రకటించగా వీటిలో అర్హత పరీక్ష అయిన టెట్ రెండు సార్లు ఉన్నది.

## శ్రీలంకకు లిక్విడ్ న్యాచురల్ గ్యాస్..

**ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన**



న్యూఢిల్లీ,డిసెంబర్ 16:
భారత పర్యటనలో ఉన్న శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ఇవాళ ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య ఉన్న రక్షణ, ఇంధన, వాణిజ్య సంబంధాలను భవిష్యత్ దృష్టికోణంలో మరింత బలోపేతం చేసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. త్వరలోనే రక్షణ సహకార ఒప్పందాన్ని కూడా కుదుర్చుకోవాలని, ఎలక్ట్రిసిటీ కనెక్టివిటీ, మల్టీ-ప్రొడక్ట్ పెట్రోల్ పైప్‌లైన్‌లను ఏర్పాటుచేసి ఇంధన సంబంధాలను కూడా పెంచుకోవాలని సమావేశంలో చర్చించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యానికి పెట్టుబడి ఆధారిత వృద్ధి అవసరమని ఇరుపక్షాలు నిర్ణయించాయి.

## భూములు ఇవ్వకపోతే జైల్లో పెడతారా?: కేటీఆర్



హైదరాబాద్,డిసెంబర్ 16:
అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం చెప్పిన అబద్ధాలు ఆర్బీఐ నివేదికలో తేటతెల్లమైందన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సభను తప్పుదోవ పట్టిస్తున్నారని సభాహక్కుల ఉల్లంఘన కింద నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులపై వాస్తవాలను సరి చేసుకుంటే ఇబ్బందేమీ లేదన్నారు. గతంలో సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి నోటీసులిస్తే అప్పటి స్పీకర్ చర్చకు అనుమతి ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు."ఎమ్మెల్యే ప్రొటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశాం. ప్రభుత్వ కార్యక్రమాలకు కాంగ్రెస్ ఇంఛార్జ్‌లను పిలుస్తున్నారు.. మా ఎమ్మెల్యేలను పిలవడం లేదు. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై ప్రత్యేక చర్చజరపాలని స్పీకర్‌ను కోరాం. 'మా భూమి మేము ఇవ్వం' అన్న పాపానికి లగచర్ల రైతులను జైల్లో పెట్టారు. భూములు ఇవ్వకపోతే జైల్లో పెడతారా? జైల్లో రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు.

## తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ కన్నుమూత

### సీఎం రేవంత్ రెడ్డి సంతాపం

న్యూఢిల్లీ,డిసెంబర్ 16: భారత ప్రముఖ తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ (73) కన్నుమూశారు. గత కొన్నిరోజులుగా గుండె సంబంధిత సమస్య లతో బా ధపడుతున్న ఆయన అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో ఆసుపత్రిలో ఆదివారం తుదిశ్వాస విడిచారు. జాకీర్ హుస్సేన్ పూర్తి పేరు జాకీర్ హుస్సేన్ అల్లారఖా ఖురేషి. 1951 మార్చి 9న ముంబై లో ఆయన జన్మించారు. ప్రముఖ తబలా విద్యాంసుడు ఉస్తాద్ అల్లా రఖా ఖాన్ తనయుడే జాకీర్ హుస్సేన్ తబలా విద్వాంసుడిగా దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా జాకీర్ హుస్సేన్‌కు అభిమానులు ఉన్నారు. ఏడేళ్ల ప్రాయంలోనే ఆయన తబలా వాయించడంలో నిష్ణాతుడయ్యాడు. 12 ఏళ్లు వచ్చేసరికి దేశమంతటా తన ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నాడు. భారతీయ శాస్త్రీయ సంగీతానికి ఎనలేని సేవ చేసిన ఆయనకు కేంద్ర ప్రభుత్వం నుంచి 1988లో పద్మశ్రీ , 2022లో పద్మ విభూషణ్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు వరించాయి.



## గురుకులాల ఏర్పాటులో నిర్లక్ష్యం..

**కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డ ఎమ్మెల్సీ కవిత**

హైదరాబాద్,డిసెంబర్,16,తెలంగాణ పత్రిక :
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క బీసీ గురుకుల పాఠశాలను కూడా ఏర్పాటు చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కనీసం గురుకులాలను ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా ప్రభుత్వానికి లేకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు.సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేవలం19 బీసీ సంక్షేమ పాఠశాలలను మాత్రమే ఏర్పాటు చేసిందని తెలిపారు. కానీ పదేండ్లలో కేసీఆర్ 275 బీసీ పాఠశాలలను, 31 బీసీ డిగ్రీ కాలేజీలను, ప్రత్యేకంగా బీసీలకు రెండు వ్యవసాయ కాలేజీలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. బీసీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 14వేల కోట్లు విడుదల చేసిందని చెప్పారు.దీని ద్వారా 15 లక్షల విద్యార్థులకు లబ్ది జరిగిందన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక):-** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు టి మణిరాంసింగ్ తన దరఖాస్తులో 1993లో నిర్మించుకున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన బొద్దుల రాజయ్య తాను వృద్ధుడిని అయి పక్షవాతం వ్యాధి బాధపడుతున్నానని, తన కుటుంబ పోషణ కష్టంగా ఉందని, తనకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఆత్రం తిరుపతి తన తండ్రి పేరిట గ్రామ శివారులో గల భూమి వివరాలను తమకు తెలియకుండా పహాణి రికార్డులలో మార్చారని, ఈ విషయమై సవరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం సంద్రల్ పెట గ్రామానికి చెందిన గుమాస బానయ్య తన తండ్రి నుండి వరిపేట గ్రామ శివారులో వచ్చిన భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇట్టి భూమిని తమకు తెలియకుండా ఎవరి పేరిట మార్పు చేయవద్దని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భాజపా కోటపల్లి మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య తన దరఖాస్తులో మండలంలోని పారుపల్లి-లింగన్నపేట గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన వంతెనకు ఇరువైపులా ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగల కారణంగా ప్రయాణికులకు బస్సు సౌకర్యం లేకపోవడంతో పాటు పత్తి, ధాన్యం, గడ్డి ఇతరములు తరలించేందుకు ఇబ్బందిగా మారిందని, ఇట్టి విద్యుత్ తీగలను తొలగించి ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆఫీస్ స్థలాన్ని తిరిగి ఇప్పించండి, కలెక్టర్ కు వినతి



**బెల్లంపల్లి డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)**బెల్లంపల్లి పట్టణం కన్నాల బస్తీలోని టిడిపి కార్యాలయ స్థలాన్ని కబ్జా చేసిన వారి పై రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని టిడిపి పట్టణ అధ్యక్షులు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి మణి రామ్ సింగ్ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి కార్యాలయ స్థలాన్ని అక్రమించిన దాసరి అజయ్,సాలమ్మ పేరు మీద ఫేక్ పత్రాలు సృష్టించి కబ్జాలో ఉంచుకున్న ఎనిమిది గుంటల టిడిపి కార్యాలయ స్థలాన్ని పార్టీ వారికి అప్పగించాలని కోరారు. 1993 లో బెల్లంపల్లి చీఫ్ జనరల్ మేనేజర్ మా పార్టీ కార్యాలయం కొరకు 8 గుంటల స్థలం కావాలని కోరగా అప్పుడు ఉన్నటువంటి జిఎం నారాయణ రావు,కన్నాల బస్తీలో గల నార్త్ క్రాస్ మైనుకు దగ్గరలో ఫ్యాన్ దగ్గర ఆఫీసు నిర్మాణం కొరకు వారు స్థలము కేటాయించడం జరిగింది. అట్టి స్థలంలో 1994లో కె.వి.నారాయణరావు చీఫ్ విప్ బోడ జనార్ధన్ ఎమ్మెల్యే వేణుగోపాల చారిలు భూమి పూజ చేసి కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.అట్టి స్థలం లో కార్యాలయ నిర్మాణ పనులు కూడా జరిగాయని ఇదే క్రమంలో దాసరి అజయ్ దౌర్జన్యంగా మా పార్టీ స్థలాన్ని అక్రమించారు. స్థలాన్ని ఖాళీ చేయమంటే కులం పేరు తో మీ మీద అట్రాసిటీ కేసు పెడతానని బెదిరింపులు గుండాయిజానికి పాలు పడుతున్నాడని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు మా తెలుగుదేశం పార్టీ కార్యాలయంతో పాటు ఖాళీ స్థలాన్ని భూ కబ్జాదారుల నుండి విముక్తి కల్పించి పార్టీ కార్యాలయం ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. అలాగే బెల్లంపల్లిలో జరుగుతున్న భూకబ్జాదారులపై కొరడా దులిపించాలని అవినీతి అధికారుల ను సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలన్నారు. లేకుంటే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బెల్లంపల్లి మాజీ పట్టణ అధ్యక్షులు టి మణి రామ్ సింగ్ నియోజకవర్గ ఇంచార్జ్ గద్దెల నారాయణ, బెల్లంపల్లి పట్టణ మాజీ ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య మసాడి గోపాల్,ఉపాధ్యక్షులు గైన తిరుపతి,ఎస్ నవీన్ కుమార్, పొంతం యాదగిరి, ఆర్ గంగాధర్ గౌడ్,ఎం శంకర్ జి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక):** టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్టు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి తెలిపారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన టిజిపిఎస్సి గ్రూప్ 2 పరీక్ష సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని మాడ్యూలాస్ హై స్కూల్, గవర్నమెంట్ మల్టిపర్పస్ హై స్కూల్, నారాయణ హై స్కూల్ , శ్రీవాణి స్కూల్ లో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరిక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం మనుచౌదరి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులు రాస్తున్న పరీక్షలను పరిశీలించి పరీక్ష సమయానికి ప్రారంభం కావడానికి ఏమైనా సమస్యలు తలెత్తాయా.., ఎన్ని గంటలకు పరీక్ష పేపర్లు పరీక్ష కేంద్రాలకు వచ్చాయి.., ఎంతమంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు అని అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ని పరిశీలించి బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్ తీసుకోవడానికి ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తాయా అని పరీక్షల చీఫ్ సూపర్డెంట్లు మరియు రూట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిన్న గ్రూప్ 2 పేపర్ మరియు పేపర్ 2, ఉదయం గ్రూప్ 2 పేపర్ 3 మరియు మధ్యాహ్నం పేపర్ 4 పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగాయని అన్నారు. 37 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 13717 మంది అభ్యర్థులను కేటాయించగా 3వ పేపర్లో 50.07 శాతంతో 6869 మంది, 4 వ పేపర్లో 50.29 శాతంతో 6899 మంది హాజరైనట్టు తెలిపారు.

# నాచారం డివిజన్ లోని పలు సమస్యల పరిష్కారానికి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు వినతి పత్రం అందజేసిన

## నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)** నాచారం డివిజన్లో కొల సమస్యల పరిష్కారానికి చేదును మంజూరు కోరుతూ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ కు వినతిపత్రం అందజేసిన నాచారం డివిజన్ కార్పొరేటర్,అలాగే అంబేద్కర్ నగర్ కార్తికేయ నగర్ మధ్యలో ఉన్న పాత బ్రిడ్జి నిర్మాణం కొరకు మంజూరు అయిన 64 లక్షల నిధులు కన్సెల్ అవ్వగా బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని తిరిగి నిధులు మంజూరు చేయాలని కోరారు.దీనికి సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ తక్షణమే మంజూరు చేయటం జరిగింది.అలాగే రామ్ రెడ్డి నగర్ లోని వర్షపు నీటి సమస్య పరిష్కారానికి ఇదివరకు ఈ ఎస్ ఐ హాస్పిటల్ లో నుండి ఉన్న నాలా స్థానం లో పైపులైన్ వేయించాలని కోరడం జరిగింది.అలాగే రాఘవేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీ శాంతి గార్డెన్స్ ఇంద్రానగర్ రవీంద్ర నగర్ వైపు ప్రజలకు ఒక పార్కు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

# కాసిపేట: ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు



**బెల్లంపల్లి, డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)**కాసిపేట మండలంలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడులు చేసి ఆరుగురు పేకాటరాయిలను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. సీఐ రాజకుమార్ వివరాల ప్రకారం. చిన్నధర్మారం శివారు అడవి ప్రాంతంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై దాడులు చేసి పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 13,220/-నగదు, 5సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ లో అప్పగించామన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జడ్చర్ల పోలీస్ స్టేషన్ లోవార్షిక తనిఖీ నిర్వహించిన మల్టీ జోన్

## -2 ఐ.జి సత్యనారాయణ, ఐపిఎస్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి 17** మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీలలో భాగంగా సోమవారం నాడు మల్టీ జోన్ - 2 ఐ.జి శ్రీ సత్యనారాయణ, ఐపిఎస్ ,జడ్చర్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. అధికారులు మరియు సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు.జడ్చర్ల పోలీస్ స్టేషన్ నందు అధిక కేసులు నమోదు అవుతున్నాయి కావున సిబ్బంది ఆస్తి సంబంధిత నేరాలు, శారీరక నేరాలలో పాల్గొన్న నేరస్తులపై హిస్టరీ షీట్స్ తెరిచి వారిపై నిఘా ఉంచాలని నిర్దేశించారుపరిశోధనలో ఉన్న సీడీ ఫైల్ లు మరియు వీటిలో ఉన్న ఫైళ్లను పరిశీలించారు. జడ్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు జాతీయ రహదారులు జాతీయ రహదారి44 మరియు 167ఉన్నందున యాక్సిడెంట్ నివారణకు తగు ప్రయత్నాలు చేయాలని అన్నారు.ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్, డి.ఎస్.పివెంకటేశ్వర్లు, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ ఆది రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలు

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 16, తెలంగాణ పత్రిక** జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరిగిన గ్రూప్ 2 పరీక్షలు అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల సెయింట్ మేరీ పాఠశాలలో కొనసాగుతున్న గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లాలో 2 రోజులపాటు జరిగిన గ్రూప్ 2 పరీక్షలు మొదటిరోజు ఉదయం, మధ్యాహ్నం 2 పేపర్లు, సోమవారం ఉదయం, మధ్యాహ్నం 2 పేపర్లు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, షూ లు అనుమతించడం జరగలేదని, నిబంధనల ప్రకారం పరీక్షలను సజావుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద త్రాగునీరు, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు, మందులతో పాటు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బి టి రోడ్డు నిర్మాణానికి రూ 1.20 కోట్లు

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



**చొప్పదండి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 16** మండల పరిధిలోని కాట్నపల్లి నుండి రామడుగు మండలం మోతె బ్రిడ్జి వరకు గల ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ పైన బీటి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించినందున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సూచనల మేరకు రూ. 1.20 కోట్ల రూపాయల నిధులు సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేటాయించారని తెలిపారు . ఈరోడ్డు నిర్మాణం వల్ల ఎనిమిది గ్రామాల ప్రజలకు కరీంనగర్ వెళ్ళడానికి సులభతరం అవ్వడంతో పాటు నిత్యం పనిమీద వెళ్లేవారికి, విద్యార్థులకు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు. ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ తీర్చడానికి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన సూడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్,గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మునిగాల చందు, వొళ్ళాల క్రిష్ణహరి, తోడేటి డేవిడ్,మావురపు రాములు, గుంటి స్వరూప, మాజీ సర్పంచులు,ఎంపీటీసీ లు, మార్కెట్ డైరెక్టర్స్, గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం..

## -కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి.



**(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 16:**సిఎం రిలీఫ్ ఫండ్ పేద రోగుల పాలిట వరమని కాంగ్రెస్ పార్టీ లక్ష్మీపురం అధ్యక్షులు ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బాధితులు గాడి పెల్లి రఘు కు రూ. 25,000, తేజ కావ్య రూ. 12,000 లు చెక్కులను ఆయన అందజేశారు.రోగులు సీఎం సహాయ నిధి పొందడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిబంధనలు సరళతరం చేశారన్నారు. కార్యక్రమంలోలాలు నాయక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పి చంద్రయ్య బి వెంకన్న టి పరమేష్ నాయకులు ఎం మల్లయ్య జి యాకన్న బి సంజీవ బి పెద్ద బిక్షం యూత్ సభ్యులు బి కళ్యాణ్ పి శ్యామ్ పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించిన ఎం సిపిఐ యు నాయకులు

## బెల్లంపల్లి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి'




**బెల్లంపల్లి డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక)**భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు ఐక్య ఎం సి పి ఐ యు, పార్టీ అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయంలో కమలకు వినతిపత్రం అందజేశారు.

నాయకులు రాజేంద్రప్రసాద్, వెంకటేష్ మాట్లాడుతూ. 44 చట్టాలను పునరుద్ధరించి, 4కోడ్ లను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను స్థాపించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ జిల్లా సబ్బాని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, యు ప్రధాన కార్యదర్శి పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎస్. ఆర్.టీపాయింట్ ప్రారంభం



**వలిగొండ మండలం తెలంగాణ పత్రిక. డిసెంబర్17.**భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు వెంకటేశ్వర కాలనీ ఎదురుగా.నూతనంగా ఎస్. ఆర్.టీ పాయింట్ ను.

ఏ.జే.ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటీ జంగారెడ్డి పాల్గొని ప్రారంభించినారు.ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు మంచి రుచికరమైన టిని అందించాలని.ఓనర్లు బూడిద ఉపేందర్.ఏడవెల్లి రాజ ఇద్దరు షాపును కాపాడుకొని అభివృద్ధి చేసుకోవాలని మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అల్లు అరెస్టులో రాజకీయ అత్యుత్సాహం!

ఎవరైనా ప్రముఖుని అరెస్టు జరిగిన సందర్భంలో సహజంగానే చర్చ అంతా ఆ వ్యవహారం చుట్టే తిరుగుతుంది. మంచి చెడులు తప్పొప్పుల మాటలు అప్పుడు కనిపించవు. ఎవరికి తోచిన విధంగా వారు స్పందిస్తారు. ప్రజాదరణ కలిగిన నటుడు అల్లు అర్జున్ అరెస్టు విషయంలోనూ ఇదే జరుగు తోంది. ఇందులో వింత ఏమీ లేదు. ఈ అరెస్టు వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా కూడా చర్చనీయాంశంగా మారింది. అయితే అల్లు అర్జున్ అరెస్టుపై సినిమా ఇండస్ట్రీ కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, నేతలు స్పందించారు. ఇంకా స్పందిస్తూనే ఉన్నారు. గతంలో ఎప్పుడూ ఈ స్థాయి స్పందన రాలేదు. అల్లు అర్జున్‌కు రాజకీయాలకు సంబంధం ఏమిటి అనే ప్రశ్న ఇప్పుడు అనివార్యంగా వస్తుంది. అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన వెంటనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు ఆగమేఘాల మీద స్పందించారు. అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఆ తర్వాత బీజేపీ నుంచి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి నాయకులు స్పందించి.. అరెస్టును తప్పుబట్టారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాబట్టి వీరు అరెస్టయిన వ్యక్తికి మద్దతు ఇచ్చారని అనుకోవచ్చు. కానీ ఈ ఒక్క కారణం సరిపోతుందా అనేది ప్రజలే తేల్చాలి. క ఇదే సమయంలో కాంగ్రెస్ తరపున సీఎం రేవంత్ రెడ్డి మొదలుకొని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వరకూ ఈ అరెస్టుపై స్పందించారు. కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి.. చట్టం తన పని తాను చేసుకుపోతుందనేది రొటీన్ డైలాగ్. వీరూ అదే మాట చెప్పారు. అరెస్టును సమర్థించారు. నిజమే చట్టం తన పని తాను చేసుకుపోతుంది.. చేసుకుపోవాలి కూడా. కానీ ఇంత అత్యుత్సాహంతో ..వదిలితే ఇక దొరకడు అన్న విధంగా ఆగమేఘాల మీద అరెస్టు చేయటం అవసరమా? అనేది కూడా ప్రజలే తేల్చుకోవాలి. ఇక, వ్యవహారం సినిమా స్టార్ కు సంబంధించినది కనుక ఏపీ రాజకీయ పార్టీలు కూడా స్పందించాయి. ఐతే, అధికార టీడీపీ,, జనసేన పార్టీ నుంచి పెద్దగా స్పందన లేదు. ద్వితీయ శ్రేణి నాయకులు స్పందించి, అరెస్టును ఖండించారు. కానీ, ప్రతిపక్ష వైసీపీ తీరు ఆసక్తికరంగా ఉంది. పార్టీ అధినేత జగన్ మొదలు.. సాధారణ కార్యకర్త వరకూ బన్నీఅరెస్టుపై స్పందించారు. అన్ని పార్టీల కంటే ఓ అడుగు ముందుకేసి.. అల్లు అర్జున్ అరెస్టు వెనక చంద్రబాబు కూడా ఉన్నారని వైసీపీ ఆరోపించింది. ఇక వైసీపీ సోషల్ మీడియా అయితే.. గతంలో ఎప్పుడూ లేనివిధంగా సపోర్ట్ పోస్టింగ్ పెట్టింది. 'నువ్ మా కోసం నిలబడ్డావ్.. మేము నీ కోసం నిలబడతాం' అంటూ వైసీపీ కార్యకర్తలు పోస్టులు పెట్టారు. అటు బన్నీ కేసులో హైకోర్టులో వాదించిన లాయర్ నిరంజన్ రెడ్డి వైసీపీ తరపున రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. దీంతో ఈ వ్యవహారాన్ని వైసీపీ ఓన్ చేసుకుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్ లో కాపు నేతగా పవన్ కల్యాణ్ కు బన్నీ ద్వారా చెక్ పెట్టే వ్యూహం ఏమైనా దీనిలో ఉన్నదా అనే అనుమానం కలుగుతుంది. ఇది ఇలావుంటే, బన్నీ అరెస్టు వ్యవహారంలో ఓ ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. పుష్ప–2 సక్సెస్ మీట్ సందర్భంగా అల్లు అర్జున్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి పేరు చెప్పలేదని.. అందుకే కక్షగట్టి అరెస్టు చేశారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇలాంటివి సోషల్ మీడియాలో సహజం. ఈ దెబ్బతో 'మరోసారి రేవంత్ రెడ్డి పేరు మర్చిపోరు' అంటూ పెడుతున్న కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. మొత్తానికి అల్లు అరెస్టు.. అటు రాజకీయ, ఇటు సినిమా ఇండస్ట్రీని ఒక రోజంతా షేక్ చేసింది. ఒకే రోజులో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం మామూలే. కానీ ఒకే రోజులో అరెస్టు చేసి, రిమాండ్ విధించి జైలుకు తరలించి, ఆ వెంటనే బెయిల్ మంజూరు అయిన సందర్భాలు అరుదు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధిస్తే.. హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.ఏదేమైనా, గత కొంత కాలంగా తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు సర్వత్రా ఆసక్తికరంగా మారాయి. ఓ వైపు.. మంచు ఫ్యామిలీ ఎపిసోడ్ నడుస్తుండగానే.. ఇప్పుడు ఐకాన్ స్టార్ అరెస్టు దుమారం. త్వరలో మోహన్ బాబు కూడా అరెస్టు అవుతారనే మాట మీడియాలో వినిపిస్తోంది. ఎవరినీ ఎవరు ఊరకే ఎందుకు అరెస్టు చేస్తారు? టాలీవుడ్ సెలెబ్రిటీలపై రేవంత్ సర్కార్ కఠినంగా వ్యవహరిస్తుందనేది ఎంతవరకు కరెక్ట్? నిజంగానే టాలీవుడ్ మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష కట్టిందా? నిజానికి 'టాలీవుడ్ వర్సెస్ రేవంత్ రెడ్డి సర్కార్' అన్న చర్చ.. అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేయటంతోనే మొదలైందని అంటున్నారు. అక్రమాల నుంచి సినీ తారలకు మినహాయింపు ఇవ్వాలా? నేరారోపణలు వచ్చినపుడు చూసీచూడనట్టు వదిలేయాలా? ఇదేనా ప్రతిపక్షాలు కోరుకునేది. చట్టం ముందు అంతా సమానులే..అన్యాయం జరిగితే కోర్టులు ఉన్నాయి. ఇకనైనా ప్రతిభుత్వం చేసే ప్రతి పనికి వక్రభాష్యం చెప్పే దోరణనిని ప్రతిపక్షాలు విడనాడాలి. ఇదే సమయంలో ప్రభుత్వం అత్యుత్సాహాన్ని కాస్త తగ్గించుకుంటే మంచిది.

# ఇందిరమ్మ ఇల్లు కలగానే మిగిలేనా..?

**ఇందిరమ్మ ఇండ్ల సర్వేలలో తప్పుడు పేర్లు**
**కంప్యూటర్ ఆపరేటర్ ఇష్టారాజ్యంగా రాసిన పేర్లు**
**ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలుమాకు**
**సంబంధం లేదంటూ చేతులు దులిపేసుకుంటున్న**
**మున్సిపల్ కమిషనర్**

**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)**బీమహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం, గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల అవసరాలను నిర్లక్ష్యం చేస్తోందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ ప్రక్రియలో అనేక తప్పిదాలు చోటుచేసుకున్నట్లు సమాచారం రావడంతో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్నావారు. వారి సర్వేలో వచ్చిన పేర్లలో కొన్ని తప్పిదాలు వచ్చాయని ప్రజాపాలన దరఖాస్తులు ఇచ్చిన పేర్లు కాకుండా వేరే పేర్లు రావడం ఆధార్ కార్డు నెంబర్, ఇంటి నెంబర్ అన్ని ఉండి పేరు తప్పు రావడంతో వారికి ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయకుండా తొర్రూర్ మున్సిపల్ అధికారులు నామమాత్రపు సర్వే చేస్తున్నారు. పేర్ల తప్పిదం వల్ల నిరాశకు గురవుతున్న ప్రజలుఈ కార్యక్రమంలో ఇళ్లు నిర్మించుకున్న వారికి ఇళ్ల నంబర్లు, ఇతర వివరాలు సరైనప్పటికీ, వారి పేర్లు తప్పుగా నమోదు కావడం ప్రజల మధ్య ఆవేదనకు కారణమైంది. "ఇల్లు నిర్మించుకున్నదగ్గర వరకు బాగానే ఉంది, కానీ పేర్లు తప్పుగా ఉండటంతో ప్రభుత్వ పథకాల లబ్ధి అందుకోవడంలో సమస్యలు ఎదుర్కొంటున్నాం," అని బాధితులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై తొర్రూరు మున్సిపాలిటీ కమిషనర్ శాంతికుమార్‌ను వివరణ కోరగా, "మాకు ఎటువంటి సంబంధం లేదు," అని స్పష్టం చేశారు. స్థానిక అధికారులు ఈ అంశంపై అశ్రద్ధగా స్పందించగా, సమస్యను కలెక్టర్ కార్యాలయానికి తీసుకెళ్లినప్పుడు, అక్కడి అధికారులు కూడా అదే విధంగా, "మా పరిధిలో లేదు," అని అన్నారు. **ప్రజలకు న్యాయం జరిగేనా...?**

స్థానిక ప్రజల అభిప్రాయం ప్రకారం, అధికారులు ఒకరి మీద మరొకరు బాధ్యతలను మోపుతూ, సమస్య పరిష్కారం లేకుండా మూలుగుతున్నారని అంటున్నారు. "ప్రజల సమాచారం సక్రమంగా నమోదు చేయకుండా ఇలా నిర్లక్ష్యం చేస్తే, మరింత సమస్యలు




ఎదురవుతాయి," అని ఒక స్థానిక వ్యక్తి అభిప్రాయపడ్డాడు. చర్యలు తీసుకోవాలంటున్న స్థానిక ప్రజలుఈ నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం గమనించి, సమస్యను పరిష్కరించేలా తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "మా సమస్యలు పట్టించుకోని అధికారులను బాధ్యతకు లోబర్చాలి," అని ఒక వ్యక్తి పేర్కొన్నారు. ఈ సమస్యను మీడియా, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టడం అవసరమని బాధితులు తెలిపారు.

# ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడల లో భాగం కావాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం :** ప్రతి ఒక్కరూ క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు.. సోమవారం కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల ద్వారా మెడల్స్ సాధించడం కంటే ఆటలను ఆడుతూ ఆస్వాదించడంలో ఎంతో ఆనందం దాగి ఉంటుందని అన్నారు. సీఎం కప్ ద్వారా గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు రాణించి, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ ద్వారా బహుమతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించామని ఇందుకోసం అవసరమైన నిధులను సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు యువతను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడుతున్న అని చెప్పారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడటం ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయడంతో పాటు ఆటలాడడం ద్వారా మనస్సుకు ఆరోగ్యకరమైన ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. సీఎం కప్ లో పాల్గొనే క్రీడాకారులకు మంచి సలహాలు సూచనలు ఇస్తూ ప్రోత్సహించాలని సంబంధిత కోచ్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీ. యుగంధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి రాజేంద్రప్రసాద్, జిల్లా చైర్మన్ కే.మహీధర్ జిల్లా ట్రెజరర్ పి కాశీ హుస్సేన్, జిల్లా ఉపాధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు,జిల్లా



సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నరేష్,జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరందామరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు కమలారాణి, మట్టపర్తి రమేష్, ఇంద్రాల శ్రీధర్, ఉదయ్, ఇమామ్, భాస్కర్,గమలాపురం సత్యనారాయణ, మోతిలాల్,నాగేంద్ర, సలీం, సత్తిబాబు, వెంకట ప్రసాద్, డివైఎస్ఓ సిబ్బంది తిరుమలరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలువ తవ్వించి.. నీళ్ళు ఇవ్వండి

**- రెవెన్యూ రికార్డుల్లో అదనంగా తొలగించిన భూమిని తిరిగి నమోదు చేయించాలి.**
**- ఆర్డీవోకు విన్నవించిన ఎల్లాయిపల్లి భూనిర్వాసితులు**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక):** ఎల్లాయిపల్లిఊరు పెద్ద గండి చెరువుకు కాలువ తవ్వించి నీళ్లు ఇవ్వాలని.., భూ సేకరణ కంటే అదనంగా రెవెన్యూ రికార్డుల నుండి తొలగించిన భూమిని తిరిగి నమోదు చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఎల్లాయిపల్లి గ్రామ రైతులు సోమవారం సిద్దిపేట ఆర్డిఓ కార్యాలయానికి వచ్చారు. గత ప్రభుత్వం హయంలో నిర్మించిన అన్నపూర్ణ రిజర్వాయర్ భూ నిర్వాసితులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడత ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆర్డిఓ సదానందంతో చర్చించినట్లు రైతులు తెలిపారు. ఆర్డీవో సానుకూలంగా స్పందించి చెరువుకు కాలువ తవ్వించి, రికార్డులో నుండి తొలగించిన భూమి తిరిగి నమోదు చేపిస్తామని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. ఈ సందర్భంగా ఉడత ఎల్లయ్య మాట్లాడుతూ అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ నోటిఫికేషన్ కంటే అదనంగా రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా అదనంగా రెవెన్యూ రికార్డుల నుండి భూమిని తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తీసుకున్న భూములకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో ఇవ్వకపోగా అదనంగా రికార్డుల నుండి భూములను తొలగించి గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ మాత్రం రైతులకు ఉపయోగపడని విధంగా అన్నపూర్ణ ప్రాజెక్టు నిర్మించారని... పక్కనే గోదారి ఉన్న పట్టెడు నీళ్లు దొరకనట్లు... కనీసం చెరువులకు కాలువ తవ్వించకపోవడం సిగ్గుచేటు అన్నారు. మాచాపూర్ గ్రామ రైతు పంట పొలములో నుండి తాత్కాలికంగా కాలువలు తవ్వించి సదరు రైతుకు ఏట లక్ష రూపాయల పరిహారం అందించి నీళ్లు తెచ్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మిస్తే రైతుల బ్రతుకులు బాగుపడతాయని చెప్పి రైతులను బాధపెట్టినట్టే ఉందని ఆరోపించారు.



రైతులను ఆదుకుంటానని నమ్మించిన ఎమ్మెల్యే హరీష్ రావు రైతులను ఆగం చేశాడని అన్నారు. కార్యక్రమంలో భూ నిర్వాసితులు ఉడుత యాదయ్య, చింతలపల్లి ఆదిరెడ్డి, బద్దం స్వామి రెడ్డి, మీసం రాజయ్య, గొండటి సంపత్, నిమ్మల సాయిలు, నరసయ్య, రవి, కనకయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతికి ఏ సహాయనికైనా,వెనకాడము. జనంపల్లి దుష్యంత్ రెడ్డి

**ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 17 మహబూబ్నగర్** జిల్లా నవాబుపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ప్రతి విద్యార్థికి కార్పొరేట్ విద్యార్థులకు దీటుగా ప్రతి ఒక్క విద్యార్థికి షూట్ బెల్ట్ లతో దర్జాగా కనిపించాలని ప్రతి స్కూల్ విద్యార్థులు వారి జీవితాల్లో ప్రభుత్వ స్కూల్ పిల్లలు కూడా అత్యున్నత స్థాయికి ఎదగాలని చదువేవారికి సన్మార్గాన్ని చూపుతుందని మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత రెడ్డి కార్యక్రమంలో మాట్లాడారు. కారూరు ఇప్పటూరు చెన్నారెడ్డి పల్లె మల్లారెడ్డిపల్లి దొడ్డిపల్లె కూచూరు హనుమసానిపల్లె కాకర్లపాడు ఇపోన్బాయ్ సిద్దోటం తీగలపల్లి గ్రామాల్లో ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులకు శూల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగింది. జడ్చర్ల శాసనసభ్యులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి స్కూలుకు బూట్ల పంపిణీ చేస్తున్నారని,వచ్చే సంవత్సరం నాటికి బూట్లతో పాటు బ్యాగు వాటర్ బాటిల్ కూడా అందజేస్తామని ఈ కార్యక్రమంలో ఆయన తెలిపారు. ప్రతి స్కూల్లో మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి షూ,పంపిణీకి వస్తున్న సందర్భంగా విద్యార్థులు స్కూలు ఉపాధ్యాయులు పూల వర్షంతో పూలమాలతో శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులు చూపుతున్నటువంటి ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల చదువు కోసం వారి అభివృద్ధి కోసం ఏ సహాయానికైనా వెనకాడ బోమిని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కూచూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థులకు,దుష్యంత్ రెడ్డి హామీ ఇచ్చారు. సిద్దటంలో ఉన్న ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరిందని గ్రామస్తులు నాయకులు దుష్యంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. చిన్నారెడ్డి పల్లె పాఠశాలకు విద్యార్థుల మాటల్లో మాకు ఫిల్టర్ వాటర్ కావాలి అని విద్యార్థులు అడిగారు. దానికి ఆయన స్పందిస్తూ నెల రోజుల్లోనే పాఠశాల విద్యార్థులకు చిన్న వాటర్ ఫిల్టర్ ప్రొవైడ్ చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వాసు యాదవ్ మండల నాయకులు చైర్మన్ హర లింగం దేపల్లి వెంకటేష్ రమేష్ ముంత నర్సింలు జగన్మోహన్ రెడ్డి జైపాల్ రెడ్డి నిలియా నాయక్ ఇప్పటూరు మాధవులు సురేష్ రవి కిరణ్ కూచూరు నాయకులు తానేం సురేష్ సంతోష్ సామేలు శేఖర్ చెన్నయ్య ఆనోక్ చిట్టే రాజు సర్దార్ లాలు సిద్దోటం గ్రామ వైస్ ప్రెసిడెంట్ రమేష్ శంకరు జంగయ్య కృష్ణయ్య,శక్తి ప్రెసిడెంట్ శ్రీనివాసులు బక్క బాలయ్య, నెత్తికోపుల ఆశన్న , తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంముందర నిలువ ఉన్న మురికి

**కాలువ డ్రైనేజీని శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది**

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్** :16ముబారక్ నగర్ లో ఉన్న ఈ సందర్భంగా బిసి విద్యార్థి ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు నవతే ప్రతాప్ గారు ఈ సందర్భంగా కలెక్టర్ గారితో మాట్లాడుతూ ముబారక్ నగరంలో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయం గుడి ముందర నుండి డ్రైనేజీ మురికి కాలువ వెళ్తుంది గల్లి వాసులందరికీ కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మలేరియా వ్యాధులు డెంగ్యూ చికెన్ గుని ఎలాంటి రోగాలు దోమల ద్వారా వస్తున్నాయని గల్లి వాసులందరూ కూడా ఇబ్బందులకు గురి అవుతున్నారు బట్టి స్థానిక మున్సిపల్ కమిషనర్ గారికి గతంలో అనేక సార్లు చెప్పినప్పటికీ కూడా కమిషనర్ గారు నిమ్మకు నీరు ఎత్తిన విధంగా వివరించారు కాలువ డ్రైనేజీ వ్యవస్థను ఇంతవరకు పట్టించుకోలేదు ఈరోజు కలెక్టర్ గారికి ముబారక్ నగర్ గల్లి వాసులందరూ కూడా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ మురికి కాలువ కాల్వ



తారక్ నగర్ నుండి పెద్దమ్మతల్లి టెంపుల్ ముందు నుంచి వెళ్తున్నాయి ఈ డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకోక కలవట్లు కట్టలేక దుర్గంధం వెజిల్లుతుంది తక్షణమే ప్రజల ప్రాణాలు కాపాడాలని మురుకు నేటి దోమల విడుదల నుండి కాపాడాలని గారికి గల్లి వాసులు విన్నవించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో విట్టల్ నారాయణ రత్నాకర్ వంశీకృష్ణ కిషోర్ కుమార్ ఇప్పుడు బుచ్చిరెడ్డి కిరణ్ శివకుమార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నవతే ప్రతాప్ బీసీ విద్యార్థులు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు.

# గ్యాదర్ కిషోర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బన్నాల



**మేడ్చల్ జిల్లా (ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, ఫారుక్, శ్యామ్ ల తో కలిసి తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గ్యాదర్ కిషోర్ నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు

**- రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్**





**సిద్దిపేట, డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక):** బీ ఆర్ ఎస్ నాయకులు అధికారం కోల్పోవటంతో మతి భ్రమించి మాట్లాడుతున్నారనిరాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని గురుకుల హాస్టల్ ను కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులందరికీ ఒకే విధమైన ఆహారం అందించాలన్న సంకల్పంతో కామన్ డైట్ మెనూ అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ చార్జీలు 200 ల శాతం పెంచిందని చెప్పారు. దీని కోసం ప్రతి సంవత్సరం రూ.470 కోట్ల అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుందని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులని, వారి భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. రాష్ట్రంలోని గురుకులాల్లో ఎలాంటి సమస్యలు లేవని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంతోషం గా ఉన్నారని పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థుల చదువుపై అరా తీశారు. హాస్టల్లో భోజన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మత్స్య పరిశ్రమ కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్ ను, హరికృష్ణను గురుకుల పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలోడిసిసి ఉపాధ్యక్షుడు మంద పాండు, సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్, చేనేత విభాగం చైర్మన్ గూడూరు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కలీముద్దీన్, బొమ్మల యాదగిరి, మార్క సతీష్, దాస అంజయ్య, గోపి కృష్ణ, గయాసుద్దీన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, ప్రధాన కార్యదర్శి మంద వనజ, మిద్దె రవి, బిక్షపతి, గుర్రం అంజి రెడ్డి, రాములు, తప్పెట శంకర్, నరేందర్ రెడ్డి, చెంది శ్రీనివాస్, ఎరబోలు రాజి రెడ్డి, జనార్దన్ రెడ్డి, అక్బర్, కర్ణాకర్, బైరి శేఖర్, వనజ, నవీన్, ముదిరాజ్, రజని, దుర్గ ప్రసాద్, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

# జీరో జిలేట్ పద్ధతి మొక్కజొన్న సాగులో కలుపు నివారణ

**- వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున**



**తొగుట, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):**వానాకాలంలో వరి సాగు చేసి యాసంగి పంటగా మొక్కజొన్న సాగు చేసే రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున జీరో జిలేట్, పద్ధతిలో సాగు చేయడాని రైతులను ప్రోత్సహిస్తున్నారు.జీరో జిలేట్ అంటే భూమి దుక్కి దున్నకుండా సాగు చేసే పద్ధతిడా పిలుస్తారు. ఎల్లారెడ్డిపేట క్లస్టర్ పరిధిలోని రైతులు ఈ పద్ధతిలో సుమారు 80 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఈ పద్ధతి ద్వారా రైతులు దున్నుకానికి అయ్యే ఖర్చును తగ్గించుకోవచ్చు, పెద్దమాసాన్ పల్లి గ్రామ రైతు నాంచార్ పల్లి ఎల్లయ్య ఈ పద్ధతిలో సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఈ పద్ధతిలో ప్రధానంగా ఎదురయ్యే సమస్య కలుపు, రైతులు కలుపు నివారణ మందులు పిచికారి చేసుకోవాలని తెలిపారు. వరి మాగాణులలో భూమిని దున్నడం ఉండదు కనుక కలుపు ఎక్కువగా వస్తుందని, దీని నివారణకు ఎకరాకు 1.0 కిలో అట్రజిన్ 50 శాతం పొడి మందును 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 48 గంటల లోపు నేలంతా బాగా తడిచేటట్లు పిచికారి చేయాలన్నారు. వరి కొయ్యకాలు చిగురు వేసినట్లయితే సగం మోతాదు అట్రజిన్ ప్లస్ సగం మోతాదు పారాక్వాట్ అనగా 500 గ్రాములు అట్రజిన్ ప్లస్ 500 మిల్లీలీటర్లు పారాక్వాట్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయలని పేర్కొన్నారు. పంట 2 నుండి 4 ఆకుల దశలో ఉన్నప్పుడు టెంబో ట్రియాన్ 115 ఎంఎల్ ఎకరానికి లేదా టోప్రమెజాన్ 30-40 ఎంఎల్ ఎకరానికి, తుంగజాతి కలుపుకి హాలోసల్ ఫ్యురాం 36 గ్రాములు ఎకరానికి పిచికారి చేసుకోవాలని, విత్తుకున్న 20 నుంచి 25 రోజుల వ్యవధిలో కలుపును గమనించినట్లయితే మీసో ట్రయాన్ ప్లస్ అట్రాజిన్ కాంబినేషన్లో మార్కెట్లో కలారిస్ ఎక్స్ట్రా అనే పేరుతో ఉన్న మందు 1400 ఎంఎల్ ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు అనిల్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య**



**కొండపాక, డిసెంబర్ 16,(తెలంగాణ పత్రిక):**గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాల్సి డిమాండ్ చేస్తూ 17న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య కోరారు. సోమవారం ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీఓ మల్లికార్జున్ లకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి అనుమతి కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అనేకసార్లు రాష్ట్ర మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు విన్నమించుకున్న ఫలితం లేకపోయిందని అన్నారు. గ్రామాలను పట్టణాలను పరిశుభ్రం చేస్తూ ప్రజలకు రోగాలు రాకుండా గ్రామాలను శుభ్రపరుస్తూ వారు రోగాల బారిన పడిన వారి సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. కార్మికులందరిని పర్మనెంట్ చేసి కనీస వేతనం 26,000 ఇవ్వాలని, 51 జీవోను సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి పంచాయతీ ఉద్యోగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, నాయకులు గొడుగు నారాయణ, ముత్యాల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అరబిందో వ్యర్థాల గురించి,పత్రికల్లో వచ్చినా పట్టించుకోని కాలుష్య మండలి

**కలుషిత జలాలను అరికట్టే చర్యలు తీసుకోవాలి.**

**అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 17** జడ్చర్ల సెజ్ లోని అరబిందో ఫార్మా కలుషిత జలాలను ముదిరెడ్డిపల్లి చెరువులోకి వదులుతోందనే విషయాన్ని తాను ఇదివరకే అసెంబ్లీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చినా ఆ కంపెనీ కలుషిత జలాలను వదలడం ఆపలేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ విషయంగా కాలుష్యమండలి చర్యలు తీసుకోవాలని కోరారు.సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో అనిరుధ్ రెడ్డి పోలేపల్లి సెజ్ లోని అరబిందో ఫార్మా కంపెనీ ముదిరెడ్డిపల్లి చెరువులోకి కాలుష్య జలాలను వదులుతున్నందున పంటలు దెబ్బతింటున్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? అని వేసిన ప్రశ్నకు ముందుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమాధానం ఇస్తూ, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గతంలోనూ, ఇటీవల జరిగిన తనిఖీల్లో అరబిందో తో పాటుగా ఆమ్నెల్, ఏపిఎల్ హెల్త్ కేర్ పరిశ్రమల నుంచి ఎలాంటి వ్యర్థాలు విసర్జించడం లేదని, పరిశ్రమలు వదిలే జలాల కారణంగా భూసారానికి ఎలాంటి నష్టం జరగలేదని తేల్చడం జరిగిందని చెప్పారు. ఆ తర్వాత అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, అరబిందో పరిశ్రమ నుంచి వర్షపు నీటితో పాటు కలుషిత జలాలను ముదిరెడ్డిపల్లి చెరువులోకి వదులుతున్న కారణంగా చెరువులో చేపలు మరణిస్తున్నాయని, పంటలు దెబ్బతింటున్నాయని, ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని గత జూలై 30 న జరిగిన అసెంబ్లీ సమావేశంలోనూ చెప్పడం జరిగిందని గుర్తు చేసారు. అయితే తాను సభలో ఈ విషయాన్ని గురించి ఫిర్యాదు చేసిన తర్వాత కూడా అరబిందో పరిశ్రమ ముదిరెడ్డిపల్లి చెరువులోకి కలుషిత జలాలను వదలడం జరిగిందని, ఆగస్టు, అక్టోబర్ మాసాల్లో దీనికి సంబంధించిన వార్తలు ఆధారాలు, ఫోటోలతో సహా ప్రముఖ మీడియాలోనూ వచ్చాయని ప్రస్తావిస్తూ వాటికి సంబంధించిన క్లిప్పింగ్ లను స్పీకర్ కు చూపించారు. అయినా కాలుష్య మండలి అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోలేదని చెప్పారు. అరబిందో పరిశ్రమ నుంచి కలుషిత జలాలు చెరువులోకి వస్తున్నప్పుడు ముద్దిరెడ్డిపల్లి గ్రామస్తులు ఈ విషయం గురించి కాలుష్య మండలికి ఫిర్యాదు చేస్తే వారు వెంటనే వచ్చి ఆ విషయాన్ని పరిశీలించకుండా ఆ నీళ్లు ఆగిపోయి, ఆనవాళ్లన్నీ ఎండిపోయిన తర్వాత వచ్చారని విమర్శించారు.

# గజ్వేల్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదం.. ఒకరు మృతి..



**గజ్వేల్ నియోజకవర్గం!ప్రతినిధి, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):** గజ్వేల్ రింగ్ రోడ్డు వద్ద సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న క్రమంలో గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామ సమీపంలోకి రాగానే గజ్వేల్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద కారు ఒక్కసారిగా రోడ్డు దాటే క్రమంలో బస్సును ఢీ కొట్టింది. కాగా ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం క్షతగాత్రులను అంబులెన్స్ లో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి చేరుకునే సమయంలో శ్రావణి అనే మహిళ (30) మృతి చెందగా మరో నలుగురు క్షతగాత్రులను సుధాకర్ (40), గణేష్ (35), సాయి (28), లతిక్ (12) లకు చికిత్స అందిస్తున్నారు. వీరు సికింద్రాబాద్ లోని దమ్మాయిగూడ నుంచి తమ స్వగ్రామమైన సిద్దిపేట జిల్లాలోని మిరుదొడ్డి గ్రామానికి వెళ్లే క్రమంలో ప్రమాదం జరిగింది. క్షతగాత్రులు అంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం విషమంగా ఉన్న క్షతగాత్రులకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న గజ్వేల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైన ధనుర్మాస పూజలు



చేర్యాల, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):భక్తి పూజలతోనే కాకుండా ప్రేమ సేవలతో కూడా భగవంతున్ని ప్రసన్నం చేసుకోవచ్చని ప్రపంచానికి చాటిన శ్రీ ఆండాళ్ తల్లి ధనుర్మాస వ్రత పూజలు స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు మంగళగిరి శేషాచార్యులు, రాజుస్వాములు మాట్లాడుతూ సనాతన భారతీయతలో ఈ శ్రీ వ్రతానికి ఎంతో ప్రాధాన్యత ఉందని మాసానాం మార్గశీర్షనామ్ అని సాక్షాత్తు శ్రీమన్నారాయణడే తెలిపాడని వారన్నారు. భగవన్నామ స్మరణతోనే ముక్తి శక్తి లభిస్తుందని అన్నారు. ధనుర్మాస మార్గలి పూజలను మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపారాణి శ్రీధర్ రెడ్డి ప్రభాత వేల శాస్త్రోక్తంగా ప్రారంభించగా ఎన్నారై కల్వకోట రాజేశ్వరరావు, వికాస తరంగణి బాధ్యులు సరోజినీ, వేణుగోపాల చారి గోదాకేతనంకు కొబ్బరికాయ కొట్టి ధ్వజస్తంభం ఎత్తులో జెండా ఆవిష్కరించి హారతి ఇచ్చారు. నెల రోజులపాటు ప్రతిరోజు ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు నిత్య పూజలు ఉంటాయని, జనవరి 10న ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిణ, పద్మ, సునీత, స్వరూప, యశోద, వెంకట్ రామ్, అన్నపూర్ణ, లక్ష్మీ, గాయత్రి, సరస్వతి, కవితా తదితరులు పాల్గొన్నారు.

# పురుటి నొప్పులతోనే గ్రూప్-2 పరీక్ష రాసిన నిండు గర్భిణీ..



**తెలంగాణ పత్రిక డిసెంబర్ 16**నాగర్ కర్నూల్(గ్రూప్-2 ఎగ్జామ్: పురుటి నొప్పులతోనే ఓ అభ్యర్థి గ్రూప్-2 పరీక్ష రాసిన ఆసక్తికర ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. బల్మూరు మండలం బాణాల గ్రామానికి చెందిన రేవతి అనే నిండు గర్భిణీ మహిళ నాగర్ కర్నూల్ పట్టిన జెడ్పీ హైస్కూల్‌లో గ్రూప్-2 పరీక్ష రాసేందుకు వెళ్లారు..పరీక్ష రాస్తున్న సమయంలోనే ఆమెకు పురుటి నొప్పులు రాగా.. అప్రమత్తమైన పరీక్ష నిర్వహణ అధికారులు..ఆమెను హాస్పిటల్‌కు తీసుకెళ్లేందుకు సిద్ధం అయ్యారు. అందుకు ఆమె అంగీకరించకుండా.. పరీక్ష రాస్తానని పట్టుబట్టారు. మరోవైపు ఆమె కాన్పు తేదీ కూడా ఇవాళే కావడంతో పరీక్ష నిర్వహణ సిబ్బంది కాస్త ఆందోళనకు గురయ్యారు. పురుటి నొప్పులు వస్తున్నా పరీక్ష రాస్తానని చెప్పడంతో అధికారులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పరీక్షా కేంద్రంలో 108 అంబులెన్స్‌ను కూడా సిద్ధంగా ఉంచారు. ఆ గర్భిణి కోసం ప్రత్యేక వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి.. ఎప్పుడు తీవ్ర నొప్పులు వచ్చినా ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అన్నీ సిద్ధంగా ఉంచారు. పరీక్షా కేంద్రం వద్ద రేవతి భర్త, తల్లి అందుబాటులో ఉంచారు. ఆ నొప్పులతోనే అభ్యర్థి పరీక్షను పూర్తి చేశారు..

# నిరుపేదలందరికీ సొంత ఇండ్లను సమకూర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- స్పష్టం చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక)** :నిరుపేదలందరికీ సొంత ఇండ్లను సమకూర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని గజ్వేల్ మండల కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. సోమవారం వారు క్యాసారం గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ ఇన్చార్జ్, మున్సిపల్ అధికారులు, గ్రామ ప్రజలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి అప్లికేషన్ పెట్టుకున్న అర్హులు, నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఇండ్లను అందివ్వాలనే లక్ష్యంతో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి తాము ముందుండి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్క పథకాన్ని విజయవంతం చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, దీనికి ప్రజలు అందరు సహకరించి ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వంటేరు మల్లారెడ్డి, పట్టణ సేవాదళ్ అధ్యక్షుడు సయ్యద్ బాబా, కొండల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కప్ప భాస్కర్, అజ్గర్, కన్నా యాదవ్, కుమ్మరి శ్రీను, కప్ప శంకరయ్య, కప్ప యాదగిరి, మామిడి యాదగిరిగౌడ్, వడ్డారం స్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాగపురి పాఠశాల విద్యార్థులకు ప్యాడ్ల వితరణ





**చేర్యాల, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):**చేర్యాల పట్టణంలోని శ్రీ వీరభద్ర బుక్ డిపో యజమాని వంగపల్లి విజయ్ కుమార్ కుమార్తె విస్మిత (అమెరికా) పుట్టినరోజు సందర్భంగా సంఘ సేవకుడు అందే విజయ్ కుమార్ ద్వారా మండలంలోని నాగపురి పాఠశాల విద్యార్థులకు సోమవారం ప్యాడ్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలికట్టే ఐలయ్య మాట్లాడుతూ 37 మంది పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు వితరణ చేయడం, పుట్టినరోజు సందర్భంగా 150 మంది విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. పుట్టినరోజు జరుపుకుంటున్న విస్మితకు భగవంతుడు మంచి ఆరోగ్యం ఇచ్చి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా దీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది కృష్ణమూర్తి, నిరుపమా, విజయ్ కుమార్, మనోజ్ కుమార్, ప్రకాష్ రెడ్డి, మాధవి, యాదగిరి, స్వర్ణ కుమార్, రాజేశ్వరి, ఫహీం సుల్తానా, కనక లింగం, శ్రీధర్, ఉమర్, స్వామి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై కలెక్టర్ కు ఫిర్యాదు

**-బి ఆర్ ఎస్ నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్**



**ఆదిభట్ల మున్సిపాలిటీ డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక):** -రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా కోరుతూ బి ఆర్ ఎస్ నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్ సోమవారం రోజు ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి ఫిర్యాదు చేశారు.ఆదిబట్ల మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు భారీగా కొనసాగుతున్నాయని జిం2 ఇళ్ళ నిర్మాణాలకు అనుమతులు తీసుకొని జిం6 నిర్మిస్తున్నారని అన్నారు.అక్రమ నిర్మాణాల విషయమై మున్సిపల్ కమిషనర్ కి అనేక సార్లు ఫిర్యాదు చేసిన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.జిం6 అంతస్తుల వరకు నిర్మించుకునేందుకు ఆదిబట్ల కమిషనర్ నేరుగా బిల్డర్ల వద్దకు చేరుకుని బిల్డర్ల నుంచి లంచం తీసుకుంటూ ప్రభుత్వానిక ి,మున్సిపాలిటీకి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు.వెంటనే అక్రమ కట్టడాలను ఆపాలని ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ని పల్లె శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# పోచమ్మ ఎల్లమ్మ అమ్మవార్లకు వెండి కవచములు అందజేత





కొమురవెల్లి, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో కొలువై ఉన్న పోచమ్మ, ఎల్లమ్మ అమ్మవార్లకు హైదరాబాద్ ఈసీఐఎల్ కు చెందిన భక్తులు గిల్లా కుమార్ యాదవ్ పద్మావతి దంపతులు సోమవారం సుమారు పది లక్షల విలువ చేసే పదకొండు కిలోల వెండి కవచములు అందజేసి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అదేవిధంగా శ్రీ స్వామివారి ప్రసాద తయారీశాల యందు కావలసిన సుమారు మూడు లక్షల రూపాయల విలువ చేసే ఫర్నిచర్ ను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సురేందర్ రెడ్డి, శ్రీరాములు,శంకర్, ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్, ఉప ప్రధాన అర్చకుడు సాంబయ్య, ముఖ్య అర్చకులు ఆంజనేయులు, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

# ములుగు జిల్లాకు చేరిన సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర

## -ములుగు జిల్లా అధ్యక్షుడు పోరిక రాహుల్ నాయక్




**తెలంగాణ పత్రికడిశంబర్ 16,(ములుగు జిల్లా ప్రతినిధి )**ప్రజారాజోళ్ యాత్ర ములుగు జిల్లాకు చేరుకున్న సందర్భంగా మల్లంపల్లిలో ఆహ్వానం పలికిన సేవాలాల్ సేన విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షుడు గుగులో సంతోష్ నగర్ అలాగే సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోరిక రాహుల్ నాయక్ అలాగే సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య జంపన్న,ఈ కార్య క్రమానికి సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే ములుగు జిల్లాలోనిర్వహించనున్నారు . ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతంచేయవలసిందిగా కోరారు. సేవాలాల్ సేన పోరాట ఫలితంగా సాధించుకున్న విజయాలు చాలా ఉన్నాయని అందులో గిరిజన తండాలను గుడాలను పంచాయతీలుగా సాధించుకోవడం జనాభా దామాస ప్రకారం ఆరు శాతం నుండి 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంపుదలతో కృషి చేయడం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చేయడం అదేవిధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించడంలో సేవాలాల్ సేన ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక డిమాండ్ల సాధన తో పాటు వివిధ సమస్యలు పరిష్కరించి గిరిజన జాతి పక్షాన నిలబడ్డ ఏకైక సంఘం సేవాలాల్ సేన అని చెప్పారు గిరిజన చట్టాలను కాలరాస్తూ ప్రభుత్వ పాలకులు వ్యూహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాలను ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ గిరిజన రిజర్వేషన్లకు తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు ఈ నేపథ్యంలో సామాజికంగా రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ రంగాలలో గిరిజనులపై నిత్యం జరుగుతున్న భౌతిక దాడులను చూస్తుంటే గిరిజన జాతిని అణిచివేయుటకు బలమైన కుట్ర జరుగుతుందనేది అర్థమవుతుందని అన్నారు అందుకు మనకు మనమే రక్షించుకుంటూ గిరిజనుల పట్ల ప్రభుత్వ పాలకులు చూపిస్తున్న వివక్షతను ఎండగడుతూ గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గిరిజన మేధావులకు విద్యావంతులకు విజ్ఞప్తి చేశారు గత ఎన్నికలలో ప్రభుత్వ పాలకులు గెలువులకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని రంగాలలో గిరిజనులకు రావాల్సిన హక్కులను పోరాడి సాధించుకునే దిశగా సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం ప్రజలను చైతన్యం చేయుటకు మరెన్నో న్యాయమైన డిమాండ్లతో ప్రజా రగ్ జోళ్ యాత్రలిచేపట్టడం జరిగిందని అన్నారు దేశవ్యాప్తంగా 15 కోట్ల బంజారా లు మాట్లాడే భాష గోర్ బోలిని భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి అధికార భాషగా గుర్తించాలి ఐదో ఆరవ షెడ్యూల్లో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి జీవో నెంబర్ 3ను పునర్దించి చట్టబద్ధత కల్పించాలి 100% అవకాశాలు ఏజెన్సీ గిరిజనులకు కల్పిస్తూ చట్టబద్ధత కల్పించాలి. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన విద్యార్థి విభాగా రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ నాయక్ సేవాలాల్ సేన రైతు విభాగ అధ్యక్షుడు బద్రునాయక్ భద్రాద్రి కొత్తగూడెం రవి నాయక్ అలాగే ములుగు జిల్లా కమిటీ అజ్మీరా రతన్ సింగ్ ప్రధాన కార్యదర్శి డేటావత్ పవన్ కుమార్ విద్యార్థి విభాగ ములుగు జిల్లా అధ్యక్షుడు ములుగు జిల్లా బంజారా నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచుల ముందస్తు అరెస్ట్ సరికాదు

## - తొగుట మండల సర్పంచుల ఫోరం వైస్ ప్రెసిడెంట్, తాజా మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్




**తొగుట, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):**సర్పంచుల సమస్యలపై ఎలాంటి ముట్టడి కార్యక్రమాలకు పిలుపుని ఇవ్వకపోయినా రాష్ట్రవ్యాప్తంగా తాజా మాజీ సర్పంచులను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం సరికాదని తొగుట మండల సర్పంచుల ఫోరం వైస్ ప్రెసిడెంట్ బొడ్డు నర్సింలు యాదవ్ అన్నారు. సోమవారం తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలో మాట్లాడుతూ తక్షణమే అరెస్టు చేసిన సర్పంచుల అందరిని బే షరుతుగా విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లును కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలకు పోవాలని అన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**కొండపాక, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):**ముఖ్యమంత్రి సహాయనిది నిస్సహాయ స్థితిలో వైద్యం చేయించుకోలేని పేదలకు ఎంతో తోడ్పాటును అందిస్తుందని బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్యాల విష్ణు అన్నారు. నాచారం గ్రామానికి చెందిన ముస్త్యాల మహేష్ కు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం పంపిణీ చేశారు. మంజూరుకు సహకరించిన స్థానిక శాసనసభ్యులు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాస్, మాజీ వార్డు మెంబర్ కర్ణాకర్, యాదగిరి, బాలు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా సైబర్ బాధితులు పోగొట్టుకున్న నగదు తిరిగి అందజేత

## - జిల్లా ఎస్పీ సింధు శర్మ



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16:**కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు సైబర్ మోసాలకు గురైన బాధితులకు పోగొట్టుకున్న సొమ్మును నగదును తిరిగి అందజేయడం జరిగిందని జిల్లా ఎస్పీ సింధు శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.జనవరి 2024 లో 1930 అనే హెల్ప్‌లైన్‌ని సైబర్ నేరాల రిపోర్టింగ్ కొరకు ప్రారంభించడం జరిగినది. దాంతోపాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో సైబర్ యోధులను కూడా ఏర్పాటుచేసుకోడవడం జరిగినది. తెలంగాణ రాష్ట్రం లో టి జి సి ఎస్ బి (తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో) జిల్లాల్లో డిస్ట్రిక్ట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలను ఏర్పాటు చేసి వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ ద్వారా గాని వెబ్సైట్ ద్వారా గాని సైబర్ నేరాల రిపోర్టింగ్ చేయడం జరుగుతున్నదని, తద్వారా బాదితులు పోగొట్టుకున్న నగదు భద్రపరిచే అవకాశం కలదు. ఈ నెల 14 న జరిగిన లోక్ అదాలత్ ద్వారా మన జిల్లాలో సైబర్ నేరస్తుల మోసలకు గురి అయిన 64 మంది బాదితుల యొక్క రూ. 9,14,599/- బాదితులు తిరిగి పొందే విధముగా కోర్ట్ ద్వారా వివిద బ్యాంక్ అధికారులకు ఉత్తర్వులు జారి చేయడం జరిగినదన్నారు. గత లోక్ ఆధాలత్ లో 62 కేసులలో 12 లక్షలు బాదితులకు తిరిగి ఇవ్వడం జరిగినది. ఇప్పటివరకు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడిన సైబర్ కేసుల వివరాలు తెలిపారు. 25 వేల లోపు నగదు మోసపోయిన కేసులు (32), 25 వేల పై బడిన నగదు మోసపోయిన కేసులు (32), మొత్తం కేసులు (64) మొత్తం నగదు -9,14,599. సైబర్ మోసాలలో ముఖ్యంగా క్రెడిట్డె,బిట్ కార్డ్ మోసాలు, ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ మోసాలు, ఫేడెక్స్ , బ్లూ డార్ట్, కంపెనీల వలె నకిలీ కస్టమర్ కేర్ సర్వీస్ మోసాలు, ఆదాయపు పన్ను మోసాలు, ఏటీఎం కార్డ్‌ని బ్లాక్ చేయడం, పరిమితి పెంపుదల, కేవైసీ అప్‌డేషన్, పాన్ కార్డ్ లింకేజీ, కార్డ్ రీప్లేస్‌మెంట్, రివార్డ్ పాయింట్ల పేరుతో మోసగాళ్లు అమాయక ప్రజలను మభ్యపెట్టి మోసలకు గురిచేయుచున్నారు.ప్రజలందరూ ఎప్పటికప్పుడు సైబర్ మోసాగాళ్ల మోసాల తీరులు తెలుసుకొని వాటి బారీనా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్తుతులలో కూడా ఏటీఎం పిన్ నంబర్ కానీ మన సెల్ ఫోన్ లకు వచ్చిన ఓటిపి లను కానీ ఎవరికి తెలియజేయరాదన్నారు. ఇప్పటి వరకు సైబర్ బాధితులు పోగొట్టుకున్న 229 కేసులలోని 33,14,895 రూపాయల నగదును తిరిగి ఇప్పించడం జరిగినదని ఆమె ప్రకటనలు తెలిపారు.

# ముందస్తు మాజీ సర్పంచుల అరెస్ట్




**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16:** మాచారెడ్డి మండల కేంద్రంలోని మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు. చెల్లించాలని కోరుతూ సోమవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా మాజీ సర్పంచులు హంజి నాయక్, హెమ్ల నాయకులను మాచారెడ్డి పోలీసులు అరెస్టు చేశారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు మధ్యాహ్న భోజన కార్మికుల మద్దతు

## - సీఎం కప్పుతో ముగ్గులు వేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

## -రోడ్లమీద ఎక్కిన మహిళ కాంట్రాక్టు ఉద్యోగులు




**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16:**సమగ్ర శిక్ష ఉద్యోగుల తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. సోమవారం మహిళా ఉద్యోగులు ముగ్గులు వేసి వారి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సంపత్ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, తమని రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులే తమ సమస్యల సాధనకై రోడ్డుమీద ఎక్కి ముగ్గులు వేస్తూ మహిళల పట్ల నీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్ ,హర్యానా, హిమాచల్ ప్రదేశ్,ఢిల్లీ ఇతర రాష్ట్రాల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేశారని, తెలంగాణ రాష్ట్రమస్తే తమ 18 సంవత్సరాల సేవలను గుర్తించి రెగ్యులరైతామని అనుకున్నామన్నారు. ఒకవేళ మీకు జీవో 16 హైకోర్టు ఇచ్చిన తీర్పు అడ్డొస్తే సెర్ప్,ఈజీఎస్ ఉద్యోగులకు వాలే పే స్కేల్ అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన అన్ని సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఇప్పటికే కేజీబీవీ లో విద్యా బోధన బంద్ అయిందని, ఎమ్మార్సీలకు తాళాలు పడ్డాయని, అన్ని సర్వేలు బహిష్కరించామని ఉద్యోగులు తెలిపారు, తమ సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే విద్యార్థులతో సహా రోడ్లపై బైఠాయించి సమ్మెను ఉధృతం చేస్తాం అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు పూర్తి మద్దతు తెలుపుతూ విద్యార్థులకు విద్య నేర్పి ఉపాధ్యాయులు రోడ్లు ఎక్కడం బాధాకరమని సమస్యలు పరిష్కారం కాకుంటే విద్యార్థి సంఘాలు మద్దతిస్తూ విద్యార్థులతో సహా మీ వెంట ఉంటామని



తెలిపారన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కు మద్దతుగా రాష్ట్ర మాల మహానాడు పిలుపుమేరకు జిల్లా మాల మహానాడు అధ్యక్షులు ఎడ్ల రాజు మద్దతుగా ఇచ్చారు. ఎండిఎం జిల్లా అధ్యక్షులు కృష్ణ గౌడ్, రామచంద్రం, వెంకటేశం, సోమలింగం, నారాయణ, రెవెన్యూ డిపార్ట్మెంట్ అధ్యక్షులు రాజు, చిరంజీవి, పి ఆర్ టి యు పిట్లం మండల బాధ్యులు తదితరులు సోమవారం వద్ద తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ మహిళా అధ్యక్షురాలు వాసంతి, హరిప్రియ, మైసకల,కాళిదాస్ శైలజ,వనజ,గంగ ప్రసాద్,దినేష్ లక్ష్మణ్, శంకర్, కృష్ణ,నవీన్,లింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచార గృహంపై పోలీసుల దాడి...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 16:నగరంలోని ఓ వ్యభిచారం గృహంపై పోలీసులు దాడి చేశారు. సీసీఎస్ ఏసీపీ నాగేంద్ర చారి తెలిపిన వివరాల ప్రకారం.. నగరశివారులోని పాంగ్రా కల్లు బట్టీ ప్రాంతంలో వ్యభిచారం జరుగుతుందనే సమాచారం మేరకు సోమవారం సీఐ అంజయ్య సిబ్బందితో కలిసి తనిఖీలు జరిపారు. ముగ్గురు విటురాళ్లను, ఒక విటుడిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3,500 నగదు స్వాధీనం చేసుకున్నారు.

# దొంగతనం కేసును 24 గంటల్లోనే చేదించిన గంభీరావుపేట పోలీసులు..




**గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 16** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని పోలీసులు దొంగతనం జరిగిన 24 గంటల్లోనే దొంగను పట్టుకున్నారు గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన చిందం వీరయ్య గత నాలుగు రోజుల క్రితం తన కూతురు ఇంటికి వచ్చి ఆదివారం రోజున తన స్వగ్రామం కోనాపూర్ వెళ్లడానికి మాచారెడ్డి ఎక్స్ రోడ్ వద్ద బస్ కోసం ఎదురుచూస్తుండగా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన దుండగుల అలియాస్ ఆలకుంట సాయిలు అనే అతను చిందం విరయ్య దగ్గరికి వెళ్లి తన భార్య ఆరోగ్యం బాగాలేదు అని చెప్పి తనకు అడవిలో పెరిగే మోతుకు ఉడుగు దంచే చెట్ల వేర్లు కావాలని చెప్పగా అతని మాయమాటలు చెప్పి ఒక ఆటోను మాట్లాడుకుని పెద్దమ్మ అడవి ప్రాంతానికి తీసుకుపోయి మోసపూరిత మాయ మాటలు చెబుతూ చెట్ల వేర్లు తెచ్చేటప్పుడు ఎలాంటి బంగారు వెండి ఆభరణాలు ఉండకూడదని బలవంతంగా తన చెవి పోగులు బంగారివి వెండి కడియాలు దుండగుల సాయిలు ఎత్తుకొని పారిపోయాడని గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దొంగతనం చేసిన వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి 24 గంటలలోనే చాకచక్యంగా నేరస్థుడను పట్టుకుని బంగారం చెవి పోగులు వెండి చేతి కడియాలు నేరస్తునీ నుండి రికవరీ చేశామని ఎస్సై ఎల్ శ్రీకాంత్ తెలిపారు

# తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

## -మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్



**యాచారం డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక):-**తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి ఆదుకోవాలని మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని గ్రామాల్లోని పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహించారని,ఇందిరమ్మ కమిటిలను కూడా గ్రామాల్లో వేశారని,అయితే నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలని అమె కోరారు. ఒకే ఇంట్లో ముగ్గురు,నల్గురు అన్నదమ్ములు ఉండి,పెండ్లిలు అయి వేరే కాపురం చేస్తున్నారని,ఇండ్లు లేక ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అన్నారు. ఇంటి స్థలం సైతం కేటాయించి ఇండ్లు నిర్మించి ఇస్తే నిరుపేదలను ఆదుకున్న వారవుతారని అన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు అని,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అధికారులు,రాజకీయ వతిళ్ళకు గురి కాకుండా నిజమైన లబ్దిదారులకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులుసురభి నవీన్ కుమార్

**కోరుట్ల డిసెంబర్ 16(తెలంగాణ పత్రిక )**కోరుట్ల మండలం నాగులపేట్ గ్రామంలోని నాగులమ్మ దేవాలయంలో నాగులమ్మని దర్శించుకుని దేవాలయం ఆవరణలో జరుగుతున్న అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమానికి హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్, వారితోపాటు బీజేపీ,బి జె వై ఏం నాయకులు కార్యకర్తలు అభిమానులు భక్తులు పాల్గొన్నారు.



# సర్పంచులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు

**చేర్యాల, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):**పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచుల ఫోరం ధర్నాకు పిలుపు ఇవ్వగా చేర్యాల పోలీసులు మండలంలోని కొంతమంది సర్పంచులను సోమవారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎల్లారెడ్డి, దినేష్, సొంటి రెక్కల బిక్షపతి, కొండపాక బిక్షపతి, షేక్ సమీర్ లు మాట్లాడుతూ తమకు రావలసిన బిల్లుల కోసం పోరాటం చేస్తున్న తమను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు.



# సమస్యల సుడిగుండంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

**- అవినీతి అక్రమాలతో కాంగ్రెస్ పాలన పతనం ప్రారంభం**
**- రేవంత్ రెడ్డిది పూటకో మాట రోజుకొక మలుపు**
**- గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):** రాష్ట్రంలో స్కామ్లు, స్కీములు, అవనితి, అక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల సుడిగుండంలో చిక్కుకుందని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఆరోపించారు. గజ్వేల్ లో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి పూటకో మాట మార్చుతూ రోజుకొక మలుపును అనుసరిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాలన్నీ సగానికి పరిమితం చేస్తూ ప్రజల్లో చిచ్చు పెడుతున్నారని, రుణమాఫీకి సగం నిధులను కేటాయించి సగం మంది రైతులను నట్టేట ముంచిందన్నారు. గ్రామపంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు లేక పారిశుద్ధ్యం ఇతర నిత్యవసర పనులకు ఆటంకం ఏర్పడినట్లు ఆరోపించారు. రాష్ట్రంలో 67 లక్షలు మంది రైతులకు 49 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయవలసి ఉండగా రూ 20 వేల కోట్లు కేటాయించి చేతులు దులుపుకుండని మరో 29 వేల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉందని తద్వారా సగం మంది రైతులు రుణమాఫీ కాక ఆందోళన చెందుతున్నారని ఆరోపించారు. ఇంకా పెట్టుబడి సహాయం ఊసేలేదని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ 2500 ఇస్తామని ఇంకా అమలుకు నోచుకోలేదని, వృద్ధులకు, ఒంటరి మహిళలకు రూ. 4000 పెన్షన్ పెంచుతామని ఇప్పటివరకు పెంచలేదని, విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. గురుకులాల్లో సరైన ఆహారం అందించకపోవడంతో పలువురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో మృతి చెందడం, అనేకమంది విద్యార్థులు అస్వస్థత గురవడం దారుణం అన్నారు. రేవంత్ సర్కార్ లక్షల కోట్ల అప్పుచేసి ప్రజల నెత్తిన రుణభారం పెంచుతుందన్నారు. పత్తి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నామ్కే వాస్తే ప్రారంభించి రైతులను సమస్యలకు సుడిగుండంలో నెట్టిందన్నారు. బోనస్ ధాన్యముకు బోనస్ సరిగా ఇవ్వడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఫైలు కదలాలంటే కమిషన్లు ఇవ్వాల్సిందేనని అవినీతి అక్రమాలకు పెట్టింది పేరుగా కాంగ్రెస్ పరిపాలన మరోసారి చరిత్రలో నిలుస్తుంది అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు ప్రజల పనుల కోసం కమిషన్ లు నొక్కుతున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలు వదిలేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటకోసారి ఢిల్లీకి వెళ్తున్నారని ఎద్దేవా చేశారు.

# డంపింగ్ యార్డ్ ఆవరణలో నాటిన ప్రతి మొక్కను కాపాడాలి

**- సిబ్బంది డంపింగ్ యార్డ్ ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి గుప్త**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):** డంపింగ్ యార్డ్ ఆవరణలో నాటిన ప్రతి మొక్కను సిబ్బంది కాపాడాలని, సిబ్బంది డంపింగ్ యార్డ్ ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి గుప్త సూచించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్ ను సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి గుప్త పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూజీడి లోని భాగమైన ఎస్టిపి ను సందర్శించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తూ ట్రీట్మెంట్ ప్లాంటును పరిశీలించారు. డంపింగ్ యార్డ్ ను పరిశీలించి మున్సిపాలిటీ చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానాలను పరిశీలించి అవసరమైన సూచన చేశారు. డంపింగ్ యార్డ్ ఆవరణలో నాటిన ప్రతి చెట్టును కాపాడాలని సూచించారు. డంపింగ్ యార్డ్ అవరణ మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. డంపింగ్ యార్డ్ లోని కాంపౌండ్ వాల్ చుట్టు వేసిన కలర్ పెయింటింగ్ సందేశత్మక చిత్రాలను పరిశీలించారు. ప్రతినిత్యం పట్టణంలో సెప్టిక్ ట్యాంక్ ద్వారా స్వీకరించే మాలవిసర్జన శుద్ధికరణ ఎఫ్ఎస్టిపి ప్లాంటును పరిశీలించి అవసరమగు అన్ని సలహాలు సూచనలు చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ రోడ్ కు ఏర్పాటు చేసే ఇనుప స్వాగత గేటు పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. వారి వెంట మున్సిపల్ ఏఈ మహేష్, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్, సిబ్బంది శీను, తదితరులు ఉన్నారు.

# రోడ్డుపై దుకాణాలు తొలగించకపోతే చట్టపరమైన చర్యలు



**కొమురవెల్లి, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):** ప్రముఖ శైవక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణం ఈనెల 29న జరగనున్న దృష్ట్యా కళ్యాణం, జాతరను దృష్టిలో పెట్టుకొని దేవాలయ పరిసర ప్రాంతం, కళ్యాణ మండపానికి వెళ్లే దారిలో రోడ్డుపై ఉన్న దుకాణాల ముందు ఉన్న సామాగ్రిని వెంటనే ఖాళీ చేయాలని, లేనిపక్షంలో లైసెన్సులు రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజుగౌడ్ హెచ్చరించారు. సోమవారం ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాల ముందు ఎలాంటి సామాగ్రి ఉంచరాదని రోడ్డుపై సామాగ్రి కనిపించిన పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ విషయంలో ఎలాంటి వెసులుబాటు ఉండదని అన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరి ప్రసాద్, కానిస్టేబుళ్లు తిరుపతి, శ్రీశైలం గ్రామపంచాయతీ సిబ్బందిఅరవింద్, కనకయ్య పాల్గొన్నారు. ఇదే విషయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు గ్రామస్తులు కలిసి ఎస్ఐ రాజుగౌడ్, గ్రామ కార్యదర్శి హరి ప్రసాద్ లకు వినతిపత్రం సమర్పించారు.

# గోపూజతో ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు



**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 16**హుజూర్ నగర్ లోనిఅతి పురాతనమైన శ్రీ వేణుగోపాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు సోమవారం గోపూజతో ప్రారంభమయ్యాయనీ ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. మొదట గోమాతకు పూజలు జరిపి ముమ్మారు దేవాలయ ప్రదక్షిణ కావించారు. విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, కంకణ ధారణ,అఖండ దీప ప్రజ్వలన మొదలైన వైదిక క్రతువులను అర్చకులు నిర్వహించారు. సకల దేవతలకు నిలయమైన గోపూజతో ఉత్సవాలు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుంది. గోదా అమ్మవారిని, వేణుగోపాలస్వామి వారిని పట్టు వస్త్రాలతో, పూలు, తులసిమాలతో అందంగా అలంకరించారు. ఇట్టి సందర్భంగా దేవాలయాన్ని రంగులతో, విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలతో అలంకరింపజేశారు. ప్రసాదాలు రుచికరంగా తయారు చేసేట్టుగా ఏర్పాటు గావించారు. మొదట భక్తుల గోత్రనామాలతో పూజ చేసారు. గోదాదేవి రచించిన తిరుప్పావైని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో అర్చకులు మురళీకృష్ణమాచార్యులు స్థానాచార్యులు రామకృష్ణమాచార్యులు, జగన్నాథచార్యులు, మోహనాచార్యులు, కోట సూర్యప్రకాష్ రావు, గుండా రమేష్, నందయ్య, పొనుగుబాటి అశోక్, రామిశెట్టి రాము, కంచర్ల అరవింద్ రెడ్డి, వంకాయల పద్మ, వెన్న పద్మ, భారతమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# నెమలిగుట్ట తండాలో ప్రభుత్వ భవనాలు నిర్మించాలి




**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16:**నెమలిగుట్ట తండాలో ప్రభుత్వ భవనాలు నిర్మించాలని సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో నెమలిగుట్ట తాండ పలువురు నాయకులు రేతి పత్రాన్ని అందజేశారు. గత పది సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది గాని గ్రామపంచాయతీకి కావలసిన పంచాయతీ భవనం, పాఠశాల అంగన్వాడి తదితర భవనాలను నిర్మించడం మర్చిపోయింది. నేడు ఆ తండాల్లోని ప్రజలు గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవనం ఇతర భవనాలు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం నెమలిగుట్ట తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సభావత్ రవి, బానోత్ కిషన్లతో కలిసి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్, జిల్లా కార్యదర్శి దాసరి శ్యామ్ లతో కలిసి వినతి పత్రం అందజేశారు. త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో తండా ప్రజలు ఓట్లు వేయడానికి సైతం భవనాలు లేవన్నారు. ప్రభుత్వ వెంటనే స్పందించి భవనాలు నిర్మించల ఏర్పాటు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ వింత పత్రాన్ని అందజేసినట్లు వారు తెలిపారు.

## కొత్తగూడెం రైల్వే స్టేషన్ ను సందర్శించిన

# సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం (భద్రాచలం రోడ్డు)రైల్వే స్టేషన్ ను సందర్శించిన సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస రెడ్డి.స్వాగతించి ఘనంగా సత్కరించిన రైల్వే అధికారులు యూనియన్ నాయకులు,కరోనాలో రద్దు అయిన రైళ్ళను తిరిగి పునరుద్ధరించాలని విజ్ఞప్తి.రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశం.ఇటీవల సికింద్రాబాద్ డివిజన్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ గా నామినేటెడ్ అయిన వై. శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం రైల్వే స్టేషన్ ని సందర్శించి అధికారులతోపలు అంశాలను సమస్యలను చర్చించి రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించటం జరిగింది.ఈ సందర్భంగా వై. శ్రీనివాస్ రెడ్డిని రైల్వే అధికారులు యూనియన్ నాయకులు స్వాగతించి ఘనంగా సత్కరించడం జరిగింది.కరోనాలో రద్దయిన కొలహపూర్ ఎక్స్ప్రెస్, కాజీపేట్ మరియు డోర్నకల్ ప్యాసింజర్ రైళ్లు ను పునరుద్ధరించాలని భద్రాచలం రైల్వే లైన్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని కొత్తగూడెం కేంద్రంగా కొవ్వూరు రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.కొత్తగూడెం నుండి పుణ్యక్షేత్రమైన తిరుపతికి ప్రత్యేక స్పెషల్ ట్రైన్ ఏర్పాటు చేయాలని మణుగూరు నుండి డోర్నకల్ వరకు మంజూరైన డబుల్ రైల్వే ట్రాక్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని చెప్పారు.కొత్తగూడెం నుండి బలార్షా వరకు వెళ్లే సింగరేణి ట్రైన్ లో కూర్చోవడానికి సీట్లు, టాయిలెట్స్ తదితర సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తక్షణం పుష్పుల్ ట్రైన్ మార్చి పాత ట్రైన్ ని ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని, రైల్వే స్టేషన్లో ఎస్కలేటర్ తోపాటు క్లీన్ అండ్ గ్రీన్, వెయిటింగ్ హాల్స్ ,వెహికల్ పార్కింగ్, మంచి పరిశుభ్రమైన తిను బండారాలను, తదితర సౌకర్యాలను నిరంతరం నిర్వహించాలని అధికారులకు విన్నవించారు ,అట్లాగే కొత్తగూడెం నడి బొడ్డులో ఉన్న రాజీవ్ పార్క్ మరియు ప్రగతి మైదాన్ కు వెళ్లే వాకర్సు ప్రజల సౌకర్యం కోసం దారి సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా ఏరియా ఆఫీసర్ మీనా మాట్లాడుతూ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆఫీసర్ మీనా, ఏరియా ఇన్స్పెక్టర్ పాషా, స్టేషన్ సివిల్ ఇంజనీర్ జావేద్, మరియు సికింద్రాబాద్ డివిజన్ యూనియన్ ప్రెసిడెంట్ కాజా బాబా తో పాటు కాంగ్రెస్ నాయకులు బాల ప్రసాద్ రాజేష్, శ్యామ్, మాజీ స్టేషన్ మాస్టర్ చలం, నాయకులు రామారావు రవితేజ, సైదులు, శ్రీనివాస్, వెంకటేష్, సత్యనారాయణ ,శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**- డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**
**- ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్**
**-కారుపాకుల వెంకట్రా రాములు యాదవ్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు**



**పెబ్బేరు, డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక)**పెబ్బేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంకల్పంతో ప్రతి పేద కుటుంబానికి అందించే సీఎం సహాయనిధి చెక్కులు సోమవారం రోజు పెబ్బేరు పట్టణ మండల కేంద్రానికి చెందిన 18 మందికి నాలుగు లక్షల 90 వేల రూపాయల సీఎం సహాయనిధి చేక్కులను బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ జిల్లేల ఆదిత్యా రెడ్డి వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు, కారుపాకుల వెంకట్రాములు యాదవ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాధితులకు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, రాంపురం సహదేవుడు, శ్రీరంగాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాముల్ యాదవ్, రణధీర్ రెడ్డి, రాగి వేణు, రాజు నాయక్,హరిబాబు, ఎల్ల స్వామి, కృష్ణయ్య ఎండి ముస్తాక్, అనీల్ ఈశ్వర్ రెడ్డి విజయ్ గౌడు, గంధం అంజి, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

**- చేర్యాల మండల విద్యాధికారి కిష్టయ్య**



**చేర్యాల, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):**ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గణిత దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైమరీ హైస్కూల్ విద్యార్థులకు క్విజ్, టాలెంట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలలను బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ఉద్దేశంతో ఇలాంటి పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా మండలంలోని ముస్త్యాల మోడల్ పాఠశాలలో 19వ తేదీన ఉదయం 9:30 నిమిషాలకు ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ప్రతి పాఠశాల నుండి 5వ తరగతి విద్యార్థులను పాఠశాలకు ఇద్దరు చొప్పున పంపాలని ఆయన తెలిపారు. అలాగే హై స్కూల్ విద్యార్థులకు 20వ తేదీన నిర్వహించే క్విజ్ పోటీలకు తొమ్మిదవ తరగతి నుండి ఇద్దరు విద్యార్థులు, పదవ తరగతి నుండి ఇద్దరు విద్యార్థులను పోటీలకు పంపాలని అన్నారు. ఈ విషయంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపి విద్యార్థులందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# చుంచనకోట గ్రామంలో ట్రాక్టర్ల బ్యాటరీల దొంగతనం

**- కలకలం రేపుతున్న దొంగతనాలు**



**చేర్యాల, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):**చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు నాలుగు ట్రాక్టర్ల బ్యాటరీలను దొంగతనం చేసినట్లు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఇంటి వద్ద ఉంచిన ట్రాక్టర్ల బ్యాటరీలను అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వారు దొంగిలిస్తున్నారని గ్రామములోని సీసీ కెమెరాలు సరిగా పనిచేయడం లేదని అన్నారు. సీసీ కెమెరాలను వెంటనే మరమ్మత్తు చేయించాలని కోరారు. ఈ ట్రాక్టర్ల దొంగతనం విషయంలో చేర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు నిందితులను పట్టుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలని వారు ఫిర్యాదులు పేర్కొన్నారు. అయితే వివిధ గ్రామాలలో కూడా ఈ ట్రాక్టర్ల బ్యాటరీల దొంగతనాలు కలకలం రేపుతుంది. ఈ ఒక్క గ్రామంలోనే కాకుండా మండలం లోని మరికొన్ని గ్రామాలలో కూడా రాత్రిపూట ట్రాక్టర్ల బ్యాటరీలు దొంగతనాలు జరుగుతున్నట్లు ప్రజలు పేర్కొన్నారు.

# ప్రీ క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)**ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లో ఉప్పల్ చర్చి ఫాథర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యం లో జరిగిన ప్రి–క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు ,క్రైస్తవ మత పెద్దలు, పలువురు కాలనీ సభ్యులు , భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు.క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రతి ఒక్కరికీ ముందస్తు (అడ్వాన్స్) క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలను రజిత పరమేశ్వర్ రెడ్డి తెలియజేశారు. “ఈ పండుగ ప్రేమ, శాంతి, ఆనందాలను అందరికీ పంచాలని కోరుకుంటున్నాను” అని అన్నారు. రజిత పరమేశ్వర్ రెడ్డి ,గోనే ఫిలిప్స్ తదితరులు క్రిస్మస్ కేక్ కట్ చేసి పండుగ వేడుకలను ప్రారంభించారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారుఈ కార్యక్రమం లో యూ సి పి డబ్ల్యూ ఏ బిషప్ జాషువ,సల్ల ప్రభాకర్ రెడ్డి ఆనంద్ కుమార్ రమేష్ బాబు వసంత కుమార్,అగ్రిప్ప రాజు,గోనె అనిల్ కుమార్,ఆనంద్ గ్లోయ్ హెప్జిబహ్,రమేష్ పాల్ ,జాన్ వెస్లీ , తేజోమయ పాల్గొన్నారు

# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 16(తెలంగాణ పత్రిక)** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట లో శ్రీ హరిహర కుటీరంలోని అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి దర్శనం కోసం దేవన్న పేట నుండి శబరిమల యాత్రకు ఇరుముడి కట్టుకొని బయల్దేరి వెళ్ళారు. మేఘ రాజ్ నగేష్ గురుస్వామి ఆద్వర్యంలో 21 వ సారి వెళ్లిన పోలేపల్లి రాజు (మైకేల్), పోలేపల్లి సాంబయ్య, ఆడెపు అనిల్, చంద్రశేఖర్, మణికంఠ, సూరం రాజు, లు ఉన్నారు.

## ఎస్సై ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాతంగి జోజి




తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 16:మండల కేంద్రంలో నూతన ఎస్సై పి బాబు ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాతంగి జోజి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వేంది సామేలు,అమరవరపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ :రాజన్న ఆలయంలో ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు



వేములవాడ డిసెంబర్ 16 తెలంగాణ దినపత్రిక :వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం, ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ధను సంక్రమం పురస్కరించుకొని సీతారామచంద్ర స్వామి వారికి ఉదయం పాల భోగ నైవేద్యం, తిరుప్పావై భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు.

## మాజీసీఎం కేసీఆర్ ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



చిగురుమామిడి,డిసెంబర్16:(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల బిఆర్ఎస్ నాయకులు ఎర్రవెల్లిలోని కెసిఆర్ ఫామ్ హౌస్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కెసిఆర్ ను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ అధినేత కెసిఆర్ ను కలవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. మాజీ సీఎం కెసిఆర్ ను కలిసిన వారిలో చిగురుమామిడి మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి,బీసీ సెల్ మండల అధ్యక్షులు హనుమాన్ల సత్యనారాయణ,ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్కే సిరాజ్ పాషా,మండల రైతు నాయకులు నాగెల్లి రాజిరెడ్డి కలిశారు.

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు బెడ్ షీట్లు పంపిణీ

తుమతుర్తి : ప్రతినిధి (తెలంగాణపత్రిక)డిసెంబర్16:తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ ఆర్థిక సహాయంతో తుంగతుర్తి మండల కేంద్రంలోని సోమవారం 10 మంది పేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాడికొండ సీతయ్య, మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య, గునిగంటి సంతోష్, గోపగాని శ్రీను, బొజ్జ సాయి కిరణ్, గోపగాని వెంకన్న, బొంకురి మధు, కందే అంజయ్య, కొండగడుపుల శ్రీకాంత్,కొండగడుపుల వెంకటేష్, ఉప్పుల నాగమల్లు,తడకమళ్ల మల్లికార్జున్ కాసర్ల రాజశేఖర్, పొడేటి లతీఫ్, తడకమళ్ళ మధు, కడియం గోపి, ఏపూరి మహేష్ బొంకూరు శ్రీను తదితరులు.



# ఎన్నికలలో దళితులకు ఇచ్చిన వాగ్దానం అంబేద్కర్ అభయహస్తం(దళిత బందు) వెంటనే అమలు చేయాలి

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి-పాలడుగు నాగార్జున డిమాండ్



తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 16:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో దళితులకు ఇచ్చిన వాగ్దానం దళిత బంధు అంబేద్కర్ అభయ హస్తం స్కీమును 12 లక్షలగా నిర్ణయించి ఇస్తామన్న వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు ఈరోజు నకిరేకల్ పట్టణ కేంద్రంలోని నర రాఘవరెడ్డి భవనంలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానం దళిత బంధు కొనసాగిస్తామని వాగ్దాన భంగానికి పాల్పడిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో దళిత బంధు పేరు మార్చి అంబేద్కర్ అభయస్తం పేరా 12 లక్షలు ఇస్తామనే వాగ్దానాన్ని నేటికి ఎక్కడా అమలుపరచలేదని తెలిపారు. వెంటనే ప్రభుత్వం అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. నేటికీ ప్రభుత్వం ఎలాంటి విధివిధానాలు ప్రకటించలేదని కనీసం అర్హుల జాబితా ఎంపికకు కూడా ప్రయత్నం చేయడం లేదని అన్నారు ప్రభుత్వం అమలు చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన దళితులను ఏకం చేసి దళిత బంధు కోసం ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. మరియు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలయ్య స్కీములను పూర్తిగా రద్దు చేశారని వెంటనే యాక్షన్ ప్లాన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహితులకు ఇవ్వాల్సిన పారితోషకాన్ని మూడు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని వెంటనే ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఇండస్ట్రియల్ ద్వారా అమలయ్యే స్కీముకు గత నాలుగు సంవత్సరాలుగా సబ్సిడీ పడడం లేదని అన్నారు. దళితులకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం అమలు కావడం లేదని పేరుకే పథకాలు కొనసాగిస్తామని ఆర్భాటాలు చేస్తున్నారు తప్ప అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు వెంకన్న నాయకులు జమదగ్ని బొజ రాములు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ,మధుమేహ,గుండె నియంత్రణ కేంద్రాన్ని తనిఖీ

### రోగులకు 24 గంటల సేవలందించే విధంగా వైద్యులు అందుబాటులో ఉండాలి:కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 16:ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన జాతీయ క్యాన్సర్, మధుమేహ,గుండె నియంత్రణ కేంద్రం లో అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న జాతీయ క్యాన్సర్ ,మధుమేహ,గుండె నియంత్రణ కేంద్రాన్ని తనిఖీ చేసి సౌకర్యాలను పరిశీలించారు. ఈ కేంద్రంలో ఫిజీషియన్ తో పాటు, ఆంకాలజిస్ట్, గుండె వైద్య నిపుణులు,అవసరమైన అన్ని మౌలిక వసతులను, స్పెషలిస్టును ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందుకు అవసరమైతే నిధులను మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి లోని క్యాజువాలిటీ,సి టి స్కాన్, ఎస్ ఎన్ సి యు, ఎమర్జెన్సీ, ఐసీయు వార్డులను పరిశీలించారు. ఐ సి యు ,ఎమర్జెన్సీ వార్డుల్లో 24 గంటల సేవలందించే విధంగా వైద్యులు అందుబాటులో ఉండాలని,ఆసుపత్రి ద్వారా మెరుగైన సేవలు అందించే విధంగా చూడాలని చెప్పారు. ఆస్పత్రికి వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు, ఐసియు ,ఎస్ ఎన్ సియు ద్వారా ఆనందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు . దయాగ్నిస్టిక్, ల్యాబ్ పరీక్షల ను పరిశీలించారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణకుమారి, డిఎంహెచ్ఓ పుట్లశ్రీనివాస్, డిప్యూటీ డి ఎం హెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వాసుపత్రి డాక్టర్లు, తదితరులు ఉన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల తనిఖీ..

### - జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ




టేక్మాల్ డిసెంబర్ 16: తెలంగాణ పత్రిక : మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సోమవారం జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వంట వంటగదిని స్టోర్ రూమ్ ని కూరగాయలను బియ్యాన్ని పప్పులు వంట సరుకులను డీఇవో పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి ఇప్పుడు భోజనం ఎలా ఉంటుంది పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం సమయానికి పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ మాట్లాడుతూ. విద్యార్థులకు పోషకాలతో కూడిన బలవర్ధక నాణ్యమైన భోజనం పోషకాహారంతో పాటు విద్యను అభ్యర్థించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు మంచిగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు దూరంగా ఉన్నామని భావనను దరి చేరనివ్వకుండా మంచిగా చదువుకుని జీవితంలో కన్నవారి కలలు నిజం చేయాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చక్కగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు ప్రభుత్వ నిర్దేశించిన విధంగా మెనూ ప్రకారం ఉదయం టీ. టిఫిన్ మధ్యాహ్నం నాణ్యమైన భోజనం పౌష్టికాహారం విద్యార్థులకు సమయానికి అందించాలని వంట విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయకూడదని కస్తూర్బా గాంధీ పాఠశాల సిబ్బందికి సూచించారు.

# ప్రజావాణితో ఫిర్యాదులు సత్వర పరిష్కారం

### 50 మంది ఫిర్యాదులు స్వీకరణ: కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 16: ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి ఫిర్యాదులపై ఆమె సమీక్షించారు. రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్ , వ్యవసాయ తదితర శాఖల వద్ద ఫిర్యాదులు ఎక్కువగా పెండింగ్లో ఉన్నాయని, ఈ శాఖల అధికారులు ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాలని చెప్పారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని,ముఖ్యంగా ఫిర్యాదుల పరిష్కారం వేగంగా ఉండాలని అన్నారు. వచ్చే వారం నాటికి అన్ని శాఖలు సాధ్యమైనంత ఎక్కువ ఫిర్యాదులను పరిష్కరించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సంవత్సరం క్రిస్మస్ వేడుకలలో భాగంగా అన్ని నియోజకవర్గాలలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా విందు ఏర్పాటు చేయాలని,ఇందుకు సంబంధించి ఆర్డీవోలు, తహసిల్దారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇస్తే ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల్లో తీసుకోవాలని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారు తిరిగి దరఖాస్తు చేసుకోకూడదని ఆమె కోరారు. కాగా ఈ సోమవారం (50) మంది ఫిర్యాదు దారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరేందర్, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

# నెమలిగుట్ట తండాలో ప్రభుత్వ భవనాలు నిర్మించాలి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16:నెమలిగుట్ట తండాలో ప్రభుత్వ భవనాలు నిర్మించాలని సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో నెమలిగుట్ట తాండ పలువురు నాయకులు రేతి పత్రాన్ని అందజేశారు. గత పది సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది గాని గ్రామపంచాయతీకి కావలసిన పంచాయతీ భవనం, పాఠశాల అంగన్వాడి తదితర భవనాలను నిర్మించడం మర్చిపోయింది. నేడు ఆ తండాల్లోని ప్రజలు గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవనం ఇతర భవనాలు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం నెమలిగుట్ట తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సభావత్ రవి, బానోత్ కిషన్లతో కలిసి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్, జిల్లా కార్యదర్శి దాసరి శ్యామ్ లతో కలిసి వినతి పత్రం అందజేశారు. త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో తండా ప్రజలు ఓట్లు వేయడానికి సైతం భవనాలు లేవన్నారు. ప్రభుత్వ వెంటనే స్పందించి భవనాలు నిర్మించల ఏర్పాటు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ వింత పత్రాన్ని అందజేసినట్లు వారు తెలిపారు.

## విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:16 నిజామాబాద్ నగరం ఖలీల్ వాడిలో గల విశ్రాంతి ఉద్యోగుల భవనంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం వారు నిర్వహించిన నిజామాబాద్ జిల్లా స్థాయి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర కీలకమైందన్నారు. వారు అందించిన సేవలను కొనియాడారు. విశ్రాంతి ఉద్యోగుల క్రీడా పోటీల ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ , జిల్లా అధ్యక్షులు మామిడ్యాల రవీందర్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి భోజ గౌడ్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కార్ లక్ష్మి నారాయణ. రిటైర్డ్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎం,జీ,ఎన్,ఆర్,ఈ,జీ,ఎస్ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



పెబ్బేరు డిసెంబర్ 16 ( తెలంగాణ పత్రిక)వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెబ్బేరు మండలానికి ఎంజీ ఎన్.ఆర్ ఈజీఎస్ నిధుల నుండి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి 8 గ్రామాలకుగాను ? 45 లక్షలు రోడ్డుల నిర్మాణం కోసం మంజూరు చేసినట్లు,ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల అభివృద్దె లక్ష్యంగా నిధులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే మండల కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలియచేసారు.

## క్రీడల్లో ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయిలో జిల్లాకు పేరు తీసుకురావాలి:కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 16:సీఎం కప్ క్రీడా పోటీలలో పాల్గొంటున్న జిల్లా క్రీడాకారులు మంచి నైపుణ్యాన్ని కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో ఈనెల 16 నుండి 21 వరకు నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అంతేకాక సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభ సూచకంగా క్రీడా పథకాన్ని ఎగురవేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో రాణించే విధంగా శిక్షణ ఇవ్వడమే సీఎం కప్ క్రీడా పోటీల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. అందువల్ల క్రీడాకారులు వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి నర్సిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ఫోరం రాష్ట్ర సదస్సుల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పట్లోల్ల ప్రవీణ్ కుమార్

తెలంగాణ పత్రిక డిసెంబర్ 16:కర్ణాటక రాష్ట్రం బెంగళూర్ పట్టణంలో కర్ణాటక రాష్ట్ర సమాచార హక్కు ఫోరం వారి ప్రథమ వార్షికోత్సవ సమావేశానికి కర్ణాటక రాష్ట్ర సమాచార హక్కు ఫోరం వారి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్రం సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ సంస్థ పాల్గొనడం జరిగింది. అనంతరం అక్కడి సమావేశంలో కర్నాటక రాష్ట్ర అధ్యక్షులు హేమంత్ నాగరాజు,సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి,కర్ణాటక రాష్ట్ర లోకాయుక్త న్యాయముర్తి సంతోష్ హెగ్డే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ , ట్రెజరరీ ఖాజా మెయినోద్దీన్,నల్లగొండ జిల్లా అధ్యక్షులు మహేష్ ,సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.



## గోపూజతో ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 16: హుజూర్ నగర్ లోనిఅతి పురాతనమైన శ్రీ వేణుగోపాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు సోమవారం గోపూజతో ప్రారంభమయ్యాయనీ ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. మొదట గోమాతకు పూజలు జరిపి ముమ్మారు దేవాలయ ప్రదక్షిణ కావించారు. విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, కంకణ ధారణ,అఖండ దీప ప్రజ్వలన మొదలైన వైదిక క్రతువులను అర్చకులు నిర్వహించారు. సకల దేవతలకు నిలయమైన గోపూజతో ఉత్సవాలు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుంది. గోదా అమ్మవారిని, వేణుగోపాలస్వామి వారిని పట్టు వస్త్రాలతో, పూలు, తులసిమాలతో అందంగా అలంకరించారు. ఇట్టి సందర్భంగా దేవాలయాన్ని రంగులతో, విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలతో అలంకరింపజేశారు. ప్రసాదాలు రుచికరంగా తయారు చేసేట్టుగా ఏర్పాటు గావించారు. మొదట భక్తుల గోత్రనామాలతో పూజ చేసారు. గోదాదేవి రచించిన తిరుప్పావైని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో అర్చకులు మురళీకృష్ణమాచార్యులు స్థానాచార్యులు రామకృష్ణమాచార్యులు, జగన్నాథచార్యులు, మోహనాచార్యులు, కోట సూర్యప్రకాష్ రావు, గుండా రమేష్, నందయ్య, పొనుగుబాటి అశోక్, రామిశెట్టి రాము, కంచర్ల అరవింద్ రెడ్డి, వంకాయల పద్మ, వెన్న పద్మ, భారతమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో అంబేద్కర్ భవన
# నిర్మాణాలను ఎప్పుడు పూర్తి చేస్తారు
### ఆవేదన వ్యక్తం చేసిన అంబేద్కర్ భవన్ నిర్మాణ సమితి జిల్లా చైర్మన్ నెమలి నర్సయ్యమాదిగ

తెలంగాణ పత్రిక దిశంబర్ 16(ములుగు జిల్లా ప్రతినిధి )ములుగు జిల్లా కేంద్రం లోని ఎస్సీ కమ్యూనిటి హాల్ లో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసినసమావేశమునకు ముఖ్య అతిథులు అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి జిల్లా చైర్మన్ దళిత రత్న అవార్డు గ్రహీతనెమలినర్సయ్యమాదిగ మాట్లాడుతూ. ఉమ్మడి వరంగల్ జిల్లా కొనసాగుతున్న రోజుల్లో ములుగు డివిజన్ లో ప్రతి మండలానికి అంబేద్కర్ భవన్ లను ప్రభుత్వం నిర్మాణం చేయాలని డిమాండ్ చేసిన చరిత్ర అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి దని పోరాటాల తో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తదు పరి ములుగు జిల్లా నిర్మాణంలో గత ప్రభుత్వం పై జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో మరియు జిల్లాలోని అత్యధిక దళిత జనాభా ఉన్న ప్రతి గ్రామానికి అంబేద్కర్ భవన్ లు నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని ఎన్నో దపాలుగా కార్యాచరణ తో కూడిన పోరాటాలతో సాధించిన చరిత్ర అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి దని ఆనాడే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో వెనుకబడ్డ డివిజన్ డివిజన్ అయిన ములుగు కు మాదిగ,మాల ఆదివాసీ ఉప తెగ, కులాల నుండి జిల్లా కమిటీ సభ్యులుగా నియమించాలని సామాజిక న్యాయ పోరాటాలకు ఆదేశించిన ఘనత భారత దేశ సామాజిక ఉద్యమా ల వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ కే దక్కిందని ప్రజలకు, ప్రజాస్వామ్య వాదులకుపిలుపునిచ్చారు .గత ప్రభుత్వంలో ములుగు జిల్లాకు 14 అంబేద్కర్ భవన్ లు, ప్రతి మండల కేంద్రంతో పాటు కొన్ని అత్యధిక మాదిగ దళిత జనాభా కలిగిన గ్రామాల్లో అంబేద్కర్ భవన్ అసంపూర్తిగా నిర్మాణం చేసింది. అట్టి అంబేద్కర్ భవన్ లు మంజూరు చేయించుకునే కాడ ఎన్నో సార్లు రాష్ట్ర రాజధానిలో దళిత అభివృద్ధి శాఖకు జిల్లా కేంద్రాలకు పలు ధఫాలుగా విజ్ఞప్తులతో సామాజిక న్యాయపంథా ను ఉపయోగించి పోరాటం చేసి భవనాలు సాధించిన చరిత్ర అంబేద్కర్ భవన్ & విగ్రహ నిర్మాణ సమితి దక్కిందని ప్రజలకు పిలుపునిచ్చారు. మంజూరైన అంబేద్కర్ భవన్ నేటికి సంవత్సరాలు గడుస్తున్నా జిల్లాలో అంబేద్కర్ భవన్ లు అసంపూర్తి భవనాలుగా పూర్తిస్థాయిలో నిర్మాణం కాక జిల్లాలోకొట్టుమిట్టాడుతున్నాయని అంబేద్కర్ భవన్ లు నిర్మాణానికి తాత్సారం చేయడం వెనుక దళితులను అట్టడున ఉంచడమని సాక్ష్యంగా నిలుస్తుందని నెమలి నర్సయ్యమాదిగ, ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ భవన్ లు నేటికీ పూర్తిస్థాయి నిర్మాణం కాక దళి తులు ఆదివాసీలు అణగారిన వర్గాల ప్రజలు వారి వారి సమాజాభి వృద్ధి సమావేశాలు నిర్వహించుకునే కాడ ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని స్వయంగా ప్రస్తుత జిల్లా కలెక్టర్ గారికి విన్నవించడం జరిగిందని ఆ దిశగా జిల్లా పాలన యంత్రాంగం అంబేద్కర్ భవనాలు నిర్మాణం పూర్తిచేసే కాడ కాలయాపన చేయడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారువచ్చేనూతనసంవత్సరం2025, ఏప్రిల్ 14 వరకుజిల్లాలో ఏ రెండు మూడు భవనాలను పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసి ప్రభుత్వం సంబరాలు చేసుకుంటే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఫిలాసఫీ ని అవమానించడమేని సాక్ష్యం మిగులుతుందని. మిగతా మండలాల ప్రజలు మిగతా గ్రామాలప్రజలుఅవమానించినట్టే అవుతుందని వెంటనే జిల్లా యంత్రాంగం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇప్పటికే మంజూరి అ యిన అంబేద్కర్ భవన్, లను అన్ని మండల కేంద్రాల్లో తో పాటు మంజూరి అయిన అంబేద్కర్ భవన్, గ్రామాలలో ప్రభుత్వం అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తూ ప్రారంభోత్సవం చేయాలని విజ్ఞప్తి చేశారు భారత దేశ సామాజిక ఉద్యమాల వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఆవేదన సూత్రాలతోఏర్పాటు చేసినటువంటి ఉ ద్యమం అంబేద్కర్ భవన్ & విగ్రహ నిర్మాణ సమితి,ఈ జిల్లాలో అంబేద్కర్ భవన్ లు 14 భవనాలను మంజూరు చేయించే కాడ ఏ స్థాయి లో ఉ



ద్యమించిందో వాటిని ఏప్రిల్ 14 వరకు అన్ని భవనాలు ప్రారంభించే కాడ ఏమాత్రం కాలయాపన జరిగినా ప్రభుత్వం పై ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారుకార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ యం. యస్ పి రాష్ట్ర నాయకులు వావిలాల స్వామీమాదిగ, యం. యస్ పి మహాజన సోషలిస్ట్ పార్టీ, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లేపల్లి రమేష్ మాదిగ, అంబేద్కర్ ఫీలసాఫీ దళిత నాయకులు నద్దునూరి రమేష్ మాదిగ, మహాజన గుడిసె వాసుల సంఘం కో ఆర్డినేటర్ నాంపల్లి నాగరాజ్ మహాజన్, ఎమ్మార్పియస్ మండల నాయకులు పసుల రాజమౌళి మాదిగ, అంబేద్కర్ ఫీలసాఫీస్ట్ కనకం దాస్ మాదిగ,మహాజన సోషలిస్ట్ పార్టీజిల్లా కార్యదర్శి పెండ్యాల సుందర్ మాదిగ, తదితరులు పెద్ద యెత్తున పాల్గొన్నారు,

## మహాత్మ జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు
# అందుకున్న ముంజాల రాజేందర్ గౌడ్

నర్సంపేట డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి): మహాత్మ జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు 2024 సంవత్సరంనకు గాను బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మారావుపేట గ్రామ వాసి అయినా,ముంజాల రాజేందర్ గౌడ్ డిసెంబర్ 15వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన...బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ ( బిఎస్ఎ)నేషనల్ చైర్మన్ మరియు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ జాతీయ ప్రధాన కార్యదర్శి డా .యు. సుబ్రహ్మనియన్ చేతుల మీదులుగా అవార్డు అందుకున్నాను.. ఈ కార్యక్రమం లో విశిష్ట అతిథులుగా ఢిల్లీ క్యాబినెట్ మినిస్టర్ ముకేశ్ కుమార్ ఆహ్లేవత్ ముఖ్య అతిథులుగా ఢిల్లీ కరోల్ బాగ్ ఎమ్మెల్యే విశేష్ రవి మరియు మాన్యశ్రీ కాన్షిరాం సోదరి, కాన్షిరాం ఫౌండేషన్ చైర్ పర్సన్ , బిబి స్వర్ణ కౌర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ...ఎస్. సి..,ఎస్. టి,..,బి. సి..., %డ% మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు,రచయితలకు, కవులకు, మరియు స్వచ్ఛంద సంస్థలకు,ఈ అవార్డును అందజేయునట్లు తెలియజేశారు. ఇండియా లోని 27 రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరైనరాని తెలియజేశారు. ఈ అవార్డు అందజేసిన వారిలో... బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు మనవిర్సింగ్ పర్చా,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం గౌతమ్,రాష్ట్ర కో –ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు, మరియు అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ తాటికంటి ఐలయ్య, వివిధ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు. ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిబ పూలె నేషనల్ అవార్డు అందుకున్నానందుకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ కి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం. యం గౌతం కి రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాన్ల విష్ణు కి మరియు అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ తాటికంటే ఐలయ్య కి విజయగిరి



సమ్మయ్య కి ధన్యవాదాలు తెలుపుతూ నేను ఉస్మానియా యూనివర్సిటీ లో వున్నా రోజుల్లో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, రబ్బరు బుల్లెట్ తిన్న తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుని గా, సమాజం లో జరిగే విద్య సమస్యలు, సమాజం లో జరిగే అనేక సమస్యల పైన ఆర్. కృష్ణ అన్న తో ఎన్నో ధర్నాలు, ఉద్యమాలో పాల్గొన్నాను, మోకు దెబ్బ రాష్ట్ర నాయకునిగా ఎన్నో కార్యక్రమాలు చేశాను,బీసీలు సంక్షేమ పథకాలే కాదు, రాజ్యాధికార దిశగా ప్రయాణించాలని 2022లో దాసు సురేష్ అధ్యక్షునిగా,బీసీ రాజ్యాధికార సమితి ఏర్పాటు చేయడం జరిగింది, అప్పటినుండి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శిగా ప్రతి గ్రామ మండల జిల్లా కమిటీ ల తో పాటు, బీసీ లకు జరిగే అన్యాయ ల పైన నిరంతరం కొట్లాడుతూ గ్రామ స్థాయి నుండి చైతన్యం తేవడానికి అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది, అనేక కార్యక్రమలు చేయడానికి నాకు సహకరించిన బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ కి, రాష్ట్ర నాయకులు ఊరుగొండ శివ కి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ కి ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి శ్రీధర్ కి గోపి కి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ పేద కాసు కుమారస్వామి కి రాష్ట్ర అధికార ప్రతినిది కట్ల విష్ణు కి రాష్ట్ర కన్వీనర్ దమరకొండ (తెలంగాణ )కొమురన్న కి రాష్ట్ర మహిళా ఉప అధ్యక్షులు రాలు ఎరుకొండ హైమావతి కి రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తుల కవిత కి హన్మకొండ జిల్లా అధ్యక్షులు జూలూరి రమేష్ గౌడ్ కి, అధ్యక్షులు గాజు యుగేందర్ యాదావ్ కి నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ కొండ శ్రీశైలం కి మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్, కి జాతీయ జనరల్ సెక్రెటరీ రాగుల సిద్ధిరములు గౌడ్ కి, మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు రాగుల కిరణ్ అన్న కి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ కి, మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి లింగాల వీరబాద్రం గౌడ్ కి ప్రధాన కార్యదర్శి బూ డిగే భద్రసేన గౌడ్ కి, కార్యదర్శి గడ్డం సమ్మయ్య కి అధ్యక్షులు మద్యల శ్రీనివాస్ గౌడ్ కి వర్కింగ్ ప్రెసిడెంట్ గాడిపెల్లి శేఖర్ గౌడ్ కి, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న గౌడ్ కి, జేఏసీ కన్వీనర్ సమ్మెట వెంకన్న కి, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వల్లే శ్రీను అన్న కి, నా మిత్రులు కోరే కుమార స్వామి, లొంక అశోక్ కి కెళ్ళపు విష్ణు కి, కుండే ప్రభాకర్ కి,నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు చేసిన నా కుటుంబ సభ్యులకు అందరికి ధన్యవాదాలు

## జాతీయ సహాయ పునరుత్పత్తి, సాంకేతికత బోర్డు సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వరంగల్ ఎంపీ డా..కడియం కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక):జాతీయ సహాయ పునరుత్పత్తి, సాంకేతికత బోర్డ్ సభ్యురాలిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లోక్ సభ సభ్యులు ఇరువురు సభ్యులుగా ఉండే ఈ బోర్డుకు ముగ్గురు సభ్యులు నామినేషన్ వేయగా అందులో ఒకరు ఉపసంహరించుకున్నారు. డాక్టర్ కావ్యతో పాటు భార్తీ పార్థీ కూడా గెలుపొందారు. డాక్టర్ కావ్య ఇప్పటికే ఆరోగ్య మంత్రిత్వశాఖ కు అనుబంధంగా పనిచేసే ఆరోగ్య కుటుంబ సంక్షేమ సబ్ కమిటీ లేనూ, స్కిల్ డెవలప్ మెంట్ సబ్ కమిటీ లోనూ సభ్యురాలిగా కొనసాగుతున్నారు.

## శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 16(తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట లో శ్రీ హరిహర కుటీరంలోని అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి దర్శనం కోసం దేవన్న పేట నుండి శబరిమల యాత్రకు ఇరుముడి కట్టుకొని బయల్దేరి వెళ్ళారు. మేఘ రాజ్ నగేష్ గురుస్వామి ఆద్వర్యంలో 21 వ సారి వెళ్లిన పోలేపల్లి రాజు (మైకేల్), పోలేపల్లి సాంబయ్య, ఆడెపు అనిల్, చంద్రశేఖర్, మణికంఠ, సూరం రాజు, లు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ
### డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి-ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్-కారుపాకుల వెంకట్రా రాములు యాదవ్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు

పెబ్బేరు, డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక): పెబ్బేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంకల్పంతో ప్రతి పేద కుటుంబానికి అందించే సీఎం సహాయనిధి చెక్కులు సోమవారం రోజు పెబ్బేరు పట్టణ మండల కేంద్రానికి చెందిన 18 మందికి నాలుగు లక్షల 90 వేల రూపాయల సీఎం సహాయనిధి చేక్కులను బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ జిల్లేల ఆదిత్యా రెడ్డి వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు, కారుపాకుల వెంకట్రాములు యాదవ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాధితులకు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, రాంపురం సహదేవుడు, శ్రీరంగాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాముల్ యాదవ్, రణధీర్ రెడ్డి, రాగి వేణు, రాజు నాయక్,హరిబాబు, ఎల్ల స్వామి, కృష్ణయ్య ఎండి ముస్తాక్, అనీల్ ఈశ్వర్ రెడ్డి విజయ్ గౌడు, గంధం అంజి, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం రైల్వే స్టేషన్‌ను సందర్శించిన సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక): కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం (భద్రాచలం రోడ్డు)రైల్వే స్టేషన్ ను సందర్శించిన సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస రెడ్డి. స్వాగతించి ఘనంగా సత్కరించిన రైల్వే అధికారులు యూనియన్ నాయకులు,కరోనాలో రద్దు అయిన రైళ్ళను తిరిగి పునరుద్ధరించాలని విజ్ఞప్తి.రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశం. ఇటీవల సికింద్రాబాద్ డివిజన్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ గా నామినేటెడ్ అయిన వై. శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం రైల్వే స్టేషన్ ని సందర్శించి అధికారులతోపలు అంశాలను సమస్యలను చర్చించి రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా వై. శ్రీనివాస్ రెడ్డిని రైల్వే అధికారులు యూనియన్ నాయకులు స్వాగతించి ఘనంగా సత్కరించడం జరిగింది. కరోనాలో రద్దయిన కొలహపూర్ ఎక్స్ప్రెస్, కాజిపేట్ మరియు డోర్నకల్ ప్యాసింజర్ రైళ్లు ను పునరుద్ధరించాలని భద్రాచలం రైల్వే లైన్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని కొత్తగూడెం కేంద్రంగా కొవ్వూరు రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం నుండి పుణ్యక్షేత్రమైన తిరుపతికి ప్రత్యేక స్పెషల్ ట్రైన్ ఏర్పాటు చేయాలని మణుగూరు నుండి డోర్నకల్ వరకు మంజూరైన డబుల్ రైల్వే ట్రాక్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని చెప్పారు. కొత్తగూడెం నుండి బలార్షా వరకు వెళ్లే సింగరేణి ట్రైన్ లో కూర్చోవడానికి సీట్లు, టాయిలెట్స్ తదితర సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తక్షణం పుష్పుల్ ట్రైన్ మార్చి పాత ట్రైన్ ని ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని, రైల్వే స్టేషన్లో ఎస్కలేటర్ తోపాటు క్లీన్ అండ్ గ్రీన్, వెయిటింగ్ హాల్స్ ,వెహికల్ పార్కింగ్, మంచి పరిశు



భ్రమైన తిను బండారాలను, తదితర సౌకర్యాలను నిరంతరం నిర్వహించాలని అధికారులకు విన్నవించారు ,అట్లాగే కొత్తగూడెం నడి బొడ్డులో ఉన్న రాజీవ్ పార్క్ మరియు ప్రగతి మైదాన్ కు వెళ్లే వాకర్సు ప్రజల సౌకర్యం కోసం దారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఏరియా ఆఫీసర్ మీనా మాట్లాడుతూ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆఫీసర్ మీనా, ఏరియా ఇన్స్పెక్టర్ పాషా, స్టేషన్ సివిల్ ఇంజనీర్ జావేద్, మరియు సికింద్రాబాద్ డివిజన్ యూనియన్ ప్రెసిడెంట్ కాజా బాబా తో పాటు కాంగ్రెస్ నాయకులు బాల ప్రసాద్ రాజేష్, శ్యామ్, మాజీ స్టేషన్ మాస్టర్ చలం, నాయకులు రామారావు రవితేజ, సైదులు, శ్రీనివాస్, వెంకటేష్, సత్యనారాయణ ,శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కదిరే యశోదకు నివాళులర్పించిన ఏయంసి చైర్మన్ గంట సంజీవరెడ్డి

కేసముద్రం ప్రతిరిది, డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండలం అన్నారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కదిరే ప్రకాష్ తల్లి కదిరి యశోద మృతిచెందగా భౌతిక కాయానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు పూలమాలవేసి నివాళు లు అర్పించారు. వారితోపాటు బండారు దయాకర్,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,గండి శ్రీనివాస్,శేఖర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.



## టీయూడబ్ల్యూజే కరీంనగర్ జిల్లా నూతన అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ ను

# సన్మానించిన తెలంగాణ పత్రిక సీఈవో వెంకటేశం

**- కమిటీ మెంబర్లకు అభినందనలు తెలిపిన : సీఈవో వెంకటేశం**

కరీంనగర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 16బీ కరీంనగర్ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ కరీంనగర్ జిల్లా నూతన కమిటీ బాధ్యులందరికీ తెలంగాణ పత్రిక సీఈవో వెంకటేశం, కరీంనగర్ జిల్లా స్టాపర్ దూస సురేందర్, సిరిసిల్ల జిల్లా స్టాపర్ రమేష్ రెడ్డి కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. టి యు డబ్ల్యూ జే (ఐజేయు ) నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గాండ్ల శ్రీనివాస్ , కార్యదర్శిగా ఎన్నికైన కొయ్యడ చంద్రశేఖర్ , కోశాధికారిగా ఎన్నికైన గాజుల వెంకటేష్ , ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంపత్ లకు , మరో ఇద్దరు ఉపాధ్యక్షులు శైలేందర్, ఎండీ షుకూర్, సంయుక్త కార్యదర్శి లు



డి.సంపత్, పోలు సంపత్, చిర్ర తిరుపతి నూతన కమిటీ కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు

# మా హక్కుల కోసం మొదటిసారి డప్పు కొడుతున్నమ్

**- ఈ నెల 27 నుంచి జనవరి 27 వరకు లక్ష డప్పులు వెయ్యి -గొంతులతో కళా నాయకుల కవాతు**

**- ప్రతి డప్పు కళాకారుడు పాల్గొని విజయవంతం చేయాలి**

**- ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16(తెలంగాణ పత్రిక ): 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ ఎస్సి ఏబిసిడి వర్గీకరణ కోసం ఎంతో పోరాడుతున్నారని ఉద్యమం మందకృష్ణ మాదిగకు మద్దతుగా చివరి దశలో కళాకారుల వంతుగా లక్ష డబ్బులు వెయ్యి గొంతులతో కళానాయకుల కవాతు నిర్వహిస్తున్నట్లు ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న తెలిపారు. సోమవారం లక్ష డబ్బులు కళానాయకుల కవాతు నిర్వహణలో భాగంగా కళాకారులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 59 మాదిగఆ ఉపకులాల్లో కేవలం ఒక కులం మాత్రమే ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉందని మిగతా 58 కులాలు మద్దతుగా ఉన్నాయన్నారు. అన్ని ఉద్యమాల్లో, రాజకీయ పార్టీల గెలుపు ఓటములలో కళాకారుల పాత్ర ఎంతో ఉందని ఎంతో మందికి డప్పు కొట్టి పాట పాడమని మొదటిసారి మా హక్కుల కోసం డప్పు కొట్టబోతున్నామన్నారు. ఈనెల 27 నుంచి జనవరి 27 వరకు లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కళానాయకుల కవాతు కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కవాతులో 30 ఏళ్లుగా ఏబిసిడి వర్గీకరణలో భాగస్వాములైన విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులైన జాతి బిడ్డలను గౌరవించుకుంటూ వారిని సన్మానించుకోవడంతో పాటు అమరులైన అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేస్తానని హామీ ఇవ్వడంతో మా బలమైన ఆకాంక్షను తెలియజేసేందుకు మొదటిసారి మా హక్కుల కోసం డప్పు కొట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చింతలపాటి చిన్నశ్రీరాములు, ఎంఎస్పి ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ కందుకూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఎర్ర వీరస్వామి, నియోజకవర్గ ఇంచార్జి ముల్కలపల్లి రవి, నవిలె ఉపేందర్, మేడి కృష్ణ, ముల్గూరి రాజు, మిర్యాల చిన్ని, గాయకులు ఎర్ర అనుదీప్, శంకర్, కొంగరి సైదులు, గంట భిక్షపతి, దాసరి రాణి తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో రిటైర్డ్ విద్యాశాఖ అధికారి చంద్రమోహన్



పాలకుర్తి డిసెంబర్ 13 (తెలంగాణ పత్రిక): ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉమ్మడి వరంగల్ జిల్లా రిటైర్డ్ విద్యాశాఖ అధికారి గూడూరు కు చెందిన ఏలే చంద్రమోహన్ పోటీ చేయబోతున్నారు. 2025 మార్చిలో జరిగే ఈ ఎన్నికల కోసం ఇప్పటికే అర్హులైన ఉపాధ్యాయులు ,అధ్యాపకులు ఓటరుగా నమోదు చేసుకున్నారు .చంద్రమోహన్ 20 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. ప్రభుత్వ బీఈడీ కాలేజీలో అధ్యాపకుడిగా కూడా విధులను నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ మహబూబ్ నగర్ నల్గొండ జిల్లాలలో డీఈవోగా పనిచేశారు. 2018 లోనూ వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎన్నికల్లోను పోటీ చేశారు. ఈ ఎన్నికల బరిలో మరోసారి పోటీ చేయబోతున్నట్లు చంద్రమోహన్ తెలియజేశారు. ఈ మేరకు ప్రచారం కూడా మొదలుపెట్టారు.

# గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ





**- సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్**

**- జిల్లాలో 21 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో ముగిసిన గ్రూప్-%XX% పరీక్ష.**

**- పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది**

**- సెక్షన్163 బి ఎన్ ఎస్ ఎస్ (144సెక్షన్)అమలు.**

మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక)సోమవారం గ్రూప్ – %××% రాత పరీక్షలకు సంబంధించి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ పరిశీలించారు. పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మరియు పాఠశాల, ఫతిమా హై స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 21 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు.

# భార్య మృతికి కారణమైన భర్తకి 10 సంవత్సరాల జైలు శిక్ష,10,000 వేల రూపాయల జరిమానా

**- జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు శిక్షలతోనే సమాజంలో మార్పు..**

**- .జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 16. భార్య మృతికి కారణమైన భర్తకి 10 సంవత్సరాల జైలు శిక్ష, 10,000 వేల రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత గారు సోమవారం రోజున వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటన తెలిపారు. వివరాల్లోకి వెళితే గంబిరావు పేట మండల కేంద్రంలోని దోసల గూడెం కాలనీకి చెందిన కదరి రాజశేఖర్ తండ్రి విజయ రావ్ వయస్సు35 అనే వ్యక్తి అతని భార్య అయిన కదరి బాగ్య అను ఆమెను అనుమానంతో తేది:2.12.2020 రోజున బాగా కొట్టగా అట్టి దెబ్బల వలన భాగ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తేది 12.12.2020 రోజున ఆసుపత్రిలో మరంచినది ఈ సంఘటనపై అప్పటి ఎల్లారెడ్డిపేట సిఐ భాన్సీలల్ కేసు నమోదు చేసి రాజశేఖర్ ను రిమాండ్ కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్ %జమీ% కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 16 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శ్రీనివాస్ వాదించారు కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నింధితుడైన కదరి రాజశేఖర్ కి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10,000 వేల రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూసమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన పి పి పి.శ్రీనివాస్, సిఎంఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్ సిఎంఎస్ కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ అభినందించారు

# ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా కు వినతిపత్రం అందించిన... ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..



వెంకటాపురం తెలంగాణ పత్రిక డిసెంబర్ 16 వివిధ శాఖల అధికారులు లోపాయి కారంగా పని చేస్తూ ఉండడం తో షెడ్యూల్డ్ ప్రాంతం పూర్తిగా తన అస్థిత్వాన్ని కోల్పోతోంది అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం వెంకటాపురం వాజేడు మండలాలకు కలిపి వెంకటాపురం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో గిరిజన దర్బార్ ఏర్పాటు చేశారు. ఏటూరునాగారం ఐటీడీ ఏ పి ఓ చిత్ర మిశ్రా గిరిజన దర్బార్ నిర్వహించారు. ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి రెండు మండలాలకు సంబందించిన పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలు ప్రాజెక్ట్ అధికారికి ఇచ్చారు. వాజేడు మండలం చెరుకూరు గ్రామం లో వలస గిరిజనేతరుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందని అన్నారు. చెరుకూరు చెక్ డ్యామ్ ప్రధాన కాలువకు అడ్డంగా వలస గిరిజనేతరులు కాలువని పూడ్చి ఇంటి నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. దీని కారణంగా రైతులకు వ్యవసాయానికి నీళ్ళు రావడం లేదన్నారు. సుమారు వంద ఎకరాలకు సాగు నీళ్ళు ఇచ్చే కాలువను పూడ్చి నిర్మాణాలు చేస్తున్న పంచాయతీ, రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రాజెక్ట్ అధికారికి ఫిర్యాదు చేశామని అన్నారు. కోరం కనకయ్య పట్టా భూమిలో వలస గిరిజ నేతరుడు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేస్తున్నారని దీన్ని తొలిగించాలని ప్రాజెక్ట్ అధికారిని ని కోరినారు. ఆశ్రమ పాఠశాలల్లో అమల్లోకి వచ్చిన కొత్త మెనూ సక్రమంగా అందేలా చూడాలని వినతిపత్రం లో పేర్కొన్నట్లు తెలియజేసారు. హానికరం అయిన రసాయనాలు కలిపి తయారు చేసిన బకెట్ పెరుగు పిల్లలకు పెట్టొద్దన్నారు. అందుకు బదులుగా గ్రామీణ ప్రాంతాల రైతుల నుండి పెరుగు చేకరించి విద్యార్థులకు పెట్టాలని కోరినట్లు తెలిపారు.రోగాల భారిన పడి చనిపోయిన కోళ్ల చికెన్ అనారోగ్యానికి గురైన జంతువుల మటన్ టెండర్ ఏజెన్సీ వాళ్ళు విద్యార్థులకు పెడుతున్నట్లు చిత్త మిశ్రా కు వివరించారు. దీని కంటే గిరిజన యువతకు ఉపాధి కల్పించే విధంగా నాటు కోళ్ల ఫామ్ ఏర్పాటు చేసి మంచి మాంసాన్ని గిరిజన విద్యార్థులకు అందించాలన్నారు. గడువు ముగిసిన ఆహార పదార్థాల పైన నిఘా పెట్టాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఉన్నప్పటికీ బ్యాంక్ అధికారులు పంట రుణాలు ఇవ్వడం లేదని రైతులు ప్రాజెక్ట్ అధికారి ముందు తమ గోడు వెళ్ళబుచ్చారు. సింగిల్ లైన్ పరిపాలన అధికారాన్ని గిరిజన ప్రాంత రక్షణకు ఉపయోగించాలని కోరినట్టు నర్సింహా మూర్తి తెలియ పర్చారు. గిరిజన ప్రాంతం లో ఉన్న ఏ ప్రభుత్వ శాఖా పని చేయడం లేదన్నారు. వాజేడు, మండలం లో రెవిన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు గిరిజనేతరులతో లోపాయి కారంగా ఉంటూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని చిత్త మిశ్రా కు ఫిర్యాదు చేశారు. వీరి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు... ఎస్టీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని, కలిపాక ముత్తారం గిరిజన గ్రామాల పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించాలని ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ ప్రాజెక్ట్ అధికారిణి కోరినారు. ఈ కార్యక్రమం లో నాయకులు కుంజ మహేష్, రవి, యుగంధర్, గిరిజన రైతులు పాల్గొన్నారు

# వైభవంగా గుంటి పెరుమాండ్ల జాతర...

కోరుట్ల డిసెంబర్ 16(తెలంగాణ పత్రిక ) కోరుట్ల పట్టణంలోని చెరువు కట్ట క్రింద గల అతిపురాతన గుంటి పెరుమాండ్ల జాతర మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం విశ్వక్సెన ఆరాధన, పుణ్యాహ వాచనం స్వామి మూల విరాట్టుకు ఆలయ అర్చకులు చింత సునీల్ స్వామి ఫల పంచామృత అభిషేకాదులు జరిపారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను రథం పై ఊరేగించారు.కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మరియు బీజేపీ నాయకులు సురభి నవీన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అర్చకులు ఆదిశేషువర్ధన్ స్వామి, శ్రీ చరణ్, చింత సురేష్, పీతాంబర్, ప్రసాద్ మరియు భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేతుల్లో మోసపోయిన మరో వర్గం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు



**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూఉద్యోగుల న్యాయమైన అన్ని డిమాండ్లకు బిజెపి పార్టీ తప్పక మద్దతుగా ఉంటుంది..నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మొదటి దఫా కేసీఆర్ పాలన నిజాం ప్రభుత్వ పాలనపోయి నేడు రేవంత్ రెడ్డి పిచ్చి తుగ్లక్ పాలన వచ్చింది..పదవి కొరకు ఎన్నికల ముందు కన్నా ముమ్మరంగా డిల్లీకి మూటలు మోస్తూ సంవత్సర కాలంలో 80 రోజులకు పైగా డిల్లి చుట్టూ చక్కర్లు కొట్టే సమయం ఉంది కానీ,నమ్మి ఓట్లు వేసి గెలిపించిన దాదాపు 20 వేల మంది సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల దగ్గరకు వచ్చే సమయం మాత్రం లేదు...ఒక్కొకరు తమ జీవితంలో 1/3 వ వంతు జీవితం 20 సంవత్సరాలకు పైగా ఈ ఉద్యోగాల్లో రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యవస్థకు వెన్నుముకగా పనిచేస్తున్నారు.సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు ఎన్నికల ముందుగా హామీ ఇచ్చిన విధంగా కాంట్రాక్టు ఉద్యోగులను మెరిట్,రోస్టర్,ఇంటర్వ్యూ ప్రాతిపాదికన పర్మినెంట్ చేయాలి..సమగ్ర శిక్షా అభియాన్ ను విద్యా శాఖలో విలీనం చేయాలి..ఉద్యోగ స్థిరీకరణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు స్థిరత్వం కల్పించాలి.పెండింగ్ వేతనాల పూర్తి బకాయిలు చెల్లింపు మరియు ఇక నుండి క్రమం తప్పకుండా సమయానికి వేతనాలు చెల్లించాలి..పునర్వ్యవస్థీకరణ స్పష్టత ఉద్యోగుల భవిష్యత్తును సురక్షితంగా ఉండేలా స్పష్టమైన పథకాలను ప్రకటించాలి.ఉద్యోగ భద్రతతో పాటు వారికి 10 లక్షల రూపాయల కుటుంబ ఆరోగ్య భీమా పథకాన్ని అమలు చేయాలి.పదవీ విరమణకు దగ్గరలో ఉన్న వారికి విరమణ బెనిఫిట్ లు అందించాలి...

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టులు

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 16 తంగళ్ళపల్లి మండలంలో పలు గ్రామాల సర్పంచ్లను సోమవారం రోజున పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ మాజీ సర్పంచుల ఉపాధ్యక్షులు మాట్ల మధు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని చలో అసెంబ్లీ ముట్టడిస్తామని బయలుదేరుతున్నామని ముందస్తు సమాచారంతో మండలంలోని మాజీ సర్పంచ్లను అరెస్టు చేయడం జరిగిందని అలాగే రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచ్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని లేనియెడల పెద్ద ఎత్తున సమ్మెను చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా జేఏసీ వైస్ ప్రెసిడెంట్ గణప శివజ్యోతి, జిల్లా జేఏసీ కార్యవర్గ సభ్యులు సురభి సరిత నవీన్ రావు, మండల మాజీ సర్పంచ్లు ఉన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై రేపటి చలోహైదరాబాద్

**- కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.**

**- రాష్ట్ర సిఐటియు పిలుపు.**

బోయినిపల్లి( తెలంగాణ పత్రిక, డిసెంబర్,16)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు రేపటి చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముందస్తుగా గ్రామపంచాయతీ కార్మికులు, ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ఏవైతే ఉన్నాయో , కొన్ని నెలల నుంచి పెండింగ్ వేతనాలు, కనీస వేతనం 18000 అమలు చేయాలని, అలాగే జీవో 51 సవరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరీల వారీగా పని విభజన చేయాలని కోరుతూ గత కొంత కాలం నుంచి గత ప్రభుత్వాల నుంచి కూడా గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నో సందర్భాలలో ధర్నాలు, వినతి పత్రాలు ఇచ్చిన కూడా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్న తీరును గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంలో రేపటి కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని ఈ జిల్లాలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు రేపు పెద్ద ఎత్తున హైదరాబాద్ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర సిఐటియు పక్షాన పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అక్కనపెల్లి లక్ష్మణ్, సంతపురి సుమన్, సుమతి, ర్యకము మల్లేశం, శ్రీధర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి మార్గదర్శకులు సాయి సాకేత్,కీర్తన...

**- నూతన వధూవరులచే హాకీస్టిక్స్ పంపిణీ...**

కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన హాకీ క్రీడాకారులకు నూతన వధూవరులైన పెండ్లి సాయి సాకేత్, కీర్తన లు రూ.8 వేల విలువైన హాకీ స్టిక్స్ బహూకరించారు. వివరాలలోకి వెళితే.. కేసముద్రం స్టేషన్ కు చెందిన రావుల పరమేశ్వర్ (చిన్ని) , నర్మద దంపతుల కుమార్తె కీర్తన వివాహం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన పెండ్లి అశోక్,అనిత దంపతుల కుమారుడు సాయి సాకేత్ తో ఈనెల 14వ తేదీన జరిగింది. వివాహం పురస్కరించుకొని నూతన వధూవరులు తమకు క్రీడలపై ఉన్న మక్కువతో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సోమవారం క్రీడాకారులకు హాకీ స్టిక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పెండ్లి అశోక్ మాట్లాడుతూ... క్రీడాకారులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని,లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, పాఠశాల పిడి కొమ్ము రాజేందర్ తోపాటు పలువురు



అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రావుల మురళి, రావుల రమేష్, నాగనబోయిన వెంకటేశ్వర్లు,ముత్యాల శివకుమార్, తోట మధుసూదన్,తేరాల శ్యాం కుమార్, రావుల గంగాధర్, అల్లం సురేష్, షేక్ సఫ్దర్ అలీ తోపాటు పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా భావం పెంపొందించుకోవాలి...





**- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి...**

**- దివంగత మాధవ పెద్ది అనసూయ జ్ఞాపకార్థం 10వ,తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ..**

కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక)ప్రతి ఒక్కరూ సేవా భావం పెంపొందించుకోవాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అంద్రు రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మాధవ పెద్ది గోపాల్ రెడ్డి దివంగత మాధవ పెద్ది అనసూయ శేషారెడ్డి జ్ఞాపకార్థం పెనుగొండ జడ్పీ హైస్కూల్ లోని10వ,తరగతి విద్యార్థులకు రూ.15 వేల విలువైన ఆల్ ఇన్ వన్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఈఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...అభ్యసన సామర్థ్యాలు నేర్చుకోవడం లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్రయత్నించాలని, రానున్న పదవ తరగతి వార్షిక ఫలితాలలో మానుకోట జిల్లాను అగ్రభాగాన నిలపాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు నిర్వహించే చాప్టర్ వైస్ పరీక్షలకు ప్రతి విద్యార్థి తప్పనిసరిగా హాజరుకావాలని, విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకొని10వ,తరగతి వార్షిక ఫలితాలలో అగ్రశ్రేణి ఫలితాలు సాధించాలని డిఇఓ రవీందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా పెనుగొండ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం, మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ..పెనుగొండ జడ్పీ హైస్కూల్లోని పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేసిన మాధవ పెద్ది గోపాల్ రెడ్డి అభినందనీయులని అన్నారు.విద్యార్థులు ఆల్ ఇన్ వన్ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని, ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు చక్కని పేరు తేవాలని ఎంఈఓ కాలేరు యాదగిరి విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీజీ మందుల శ్రీరాములు, దాత మాధవపెద్ది గోపాలరెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ షమినా బేగం, స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి , కార్యదర్శి కృష్ణయ్య, గ్రామస్థులు ఉపేందర్ రెడ్డి,వీరస్వామి,పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య,గురునాథ రావు,హుస్సేన్,భీముడు, వెంకటగిరి ,భాస్కర్,సత్యం రవికుమార్, శ్రీనివాస రావు,మల్లేశం,వీరేందర్ , భాగ్యలక్ష్మి విజయ్ చందర్ పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్న స్వామినీ దర్శించుకన్నా మార్కెట్ కమిటీ చైర్మన్

కోరుట్ల డిసెంబర్ 16(తెలంగాణ పత్రిక ). మేట్ పల్లిమండలం లోని వెంకట్రావుపేట గ్రామం లో శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామి వారిని దర్శించుకున్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్. వారిని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమం లో దానవేణి శ్రీను,గోపునవేణి రమేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గంఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,బైండ్ల శ్రీకాంత్, ముద్దం ప్రశాంత్,సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు.



# గంగాధర లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే

**- చొప్పదండి నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.**

గంగాధర తెలంగాణ పత్రిక డిసెంబర్ 16 గంగాధర మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేలా చూడాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించినట్టు ఆయన తెలిపారు.ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీ కళాశాలను చదువుకోవడానికి గంగాధర తో పాటు చుట్టూ ప్రక్కల మండలాల విద్యార్థులు కరీంనగర్, జగిత్యాల పట్టణాలకు వెళ్లవలసి వస్తోందని, పేద మధ్యతరగతి విద్యార్థులు ఖర్చులు భరించలేక చదువును మధ్యలోనే నిలిపివేస్తున్న విషయాన్ని గతంలో తాము గుర్తించినట్టు ఎమ్మెల్యే తెలిపారు.గంగాధర లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే గంగాధర తో పాటు, చుట్టూప్రక్కల మండలాల విద్యార్థులకు డిగ్రీ విద్యను అభ్యసించడానికి సులువవుతుందని మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేసినట్టు ఎమ్మెల్యేగా



గెలిచిన తర్వాత నియోజకవర్గంలో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్టు తెలిపారు.ఈ మేరకు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి తరగతులు ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

జగిత్యాల జిల్లా డిసెంబర్ 16(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి ఎప్పుడు):రాయికల్ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పురోహితులు వేణుగోపాలస్వామి, శ్రీకాంత్ తెలిపారు. 18వ తేదీ బుధవారం సాయంత్రం పుణ్యావాచణ%శీ%, 19వ తేదీ గురువారం ఉదయం మరియు సాయంత్రం హెూమము, 20వ తేదీ శుక్రవారం రోజు ఉదయము హెూమము మధ్యాహ్నం 11 గంటలకు స్వామి వారి కళ్యాణము అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించబడును అని, ఇట్టి కార్యక్రమానికి సహాయ, సహకారాలు అందించేవారు పురోహితులు శ్రీకాంత్ ఫోన్ నెంబర్ 99082 41835,వేణుగోపాలస్వామి ఫోన్ నెంబర్ 99495 94377 లను సంప్రదించాలని కోరారు. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ వారు కోరారు.



# గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16: తెలంగాణ పత్రిక సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మాంటిసోరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిజిపిఎస్సి నిబంధనలు మేరకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని ఆయన పాటించారు. తన సెల్ ఫోన్ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా,సక్రమంగా జరిగేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రూప్ 2 పరీక్ష పరీక్షకు జిల్లాలో మొత్తం 5,855 మంది అభ్యర్థులకు గాను, రెండో



రోజు ఉదయం సెషన్ లో 2,815 మంది హాజరు కాగా, 3040 మంది గైర్హాజరు అయ్యారని 5,855.అభ్యర్థులకు గాను, మధ్యాహ్నం సెషన్ లో 2,809 పరీక్ష రాయిగా, 3046 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఎగ్జామినేషన్ సెంటర్ ఇంచార్జ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండెమోని జయమ్మ**

**-మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని మండల కాంగ్రెస్ కమిటీ తీర్మానం**

మంచాల డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక):-త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండెమోని జయమ్మ అన్నారు.సోమవారం రోజు మంచాల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు వింజమూరి రాంరెడ్డి ఆధ్వర్యంలో మండలం కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంచాల మండలంలోని అన్ని గ్రామాల,గ్రామశాఖ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండె మోని జయమ్మ,సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మమంత్ రెడ్డి కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత కొన్ని గ్రామాల్లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు నామినేటెడ్ పదవుల్లో అన్యాయం జరిగింది వాస్తవం అని అన్నారు.ఇప్పట్టి నుండి అలాంటి సమస్యలు తలెత్తకుండా అందరం కలిసికట్టుగా ఉండి ఎలాంటి పదవులు రావాలన్న మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో మండల కమిటీ తీర్మానం చేసిన వారికే పదవులు వచ్చేలా చూస్తాం అని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతి సీనియర్ నాయకుడికి న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు.మండలంలోని కాంగ్రెస్



పార్టీ నాయకులు కార్యర్తలు అందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ఇప్పట్టీ నుండే ప్రచారం చేస్తూ ప్రజలతో మమేకమై స్థానిక సంస్థల ఎన్నికల కుసిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతనంగా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన కొర్ర పాండు నాయక్,మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాఘవను ఘనంగా సన్మానించారు.ఈ యొక్క కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు,మంచాల మండల సహకార బ్యాంక్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్,మంచాల మండల మహిళా అధ్యక్షురాలు శిల్పరెడ్డి,మహిళా జిల్లా నాయకురాలు కల్పన,మంచాల మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి,మంచాల మండల మాజీ కోఆప్షన్ నెంబర్ యండి వాజిద్,మాజీ మండల అధ్యక్షుడు గుండె మోని మల్లేష్,వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

**- అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్**

**- 79 దరఖాస్తుల రాక**

సిరిసిల్ల, డిసెంబర్16.(తెలంగాణ పత్రిక):ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం చేయవద్దని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ స్పష్టం చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఆయా శాఖలకు వస్తున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు సిరిసిల్ల, వేములవాడ వెంకట ఉపేందర్ రెడ్డి,



రాజేశ్వర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్






తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16: కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. గ్రూప్ 2 రెండవ రోజున జరిగిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం రోజున తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటుచేసిన మౌలిక సదుపాయాలు త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, మెడికల్ సేవలు పై చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. తొలుత సి.ఎస్. రూం లో ఏర్పాటుచేసిన సి.సి. కెమరా, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్, కేంద్రంలోని గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.కిష్టయ్య , డిపార్టుమెంటల్ అధికారిణి రజిత, ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్, తదితరులు ఉన్నారు.

# 42వ అఖిల భారత పెన్షనర్ల దినోత్సవం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్,16)డి ఎస్ నకారా అని పిలవబడే ధరం స్వరూప్ నకారా .... 8వ ఏప్రిల్ 1914 లో ముంబైలో జన్మించారు. అలహాబాద్ యూనివర్సిటీ నుండి ఇంగ్లీష్ లిటరేచర్ డిగ్రీ లో గోల్డ్ మెడల్ సాధించారు. వీరు ఇంగ్లీష్ భాషతో పాటు ఉర్దూ సాహిత్యం పై మంచి పట్టు కలిగిన వారు. 1937 లో కేంద్ర ప్రభుత్వ డిఫెన్స్ అకౌంటింగ్ శాఖలో ఉద్యోగం లో ప్రవేశించారు. తదనంతరం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ లాంటి ప్రముఖ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తూ... ప్రాగా టూల్స్ చైర్మన్ గా సేవలందించారు. అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థల ఆర్థిక సలహాదారుగా నిజాయితీ తో కూడిన విశిష్ట సేవలు అందించారు. 1972లో ఆర్థిక శాఖలో భాగంగా కేంద్ర రక్షణ శాఖలో ఆర్థిక సలహాదారువా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేశారు.పెన్షనర్ల సమస్యలపై పోరాటం చేసి పెన్షనర్ల హక్కుల కాపాడిన వాడిగా ఆయనకు వచ్చిన పేరు చిరస్మరణీయం. యావత్ దేశంలోని పెన్షనర్లందరూ ఆయనను ఆరాధ్య దైవంగా భావిస్తున్నారు.పెన్షనర్ల కు పెన్షన్ల చెల్లింపులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివక్షను అందరికీ తెలియజేస్తూ వాటిపై అనేక పోరాటాలు సాగించారు. 1977 కంటే ముందు పెన్షన్లలో రకరకాల కోతలను విధించే పరిస్థితి ఉండేది. ఆ రోజుల్లో 675 పెన్షన్ మాత్రమే హైయెస్ట్ పెన్షన్ గా ఉన్నదంటే పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చు. 1979లో కేంద్ర ప్రభుత్వం చేసిన ఒక చట్టం ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసింది.కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం ప్రకారం 1979 తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు దీని కంటే ముందు రిటైర్ అయిన ఉద్యోగులకు తీవ్ర ఆర్థిక వ్యత్యాసాలు ఉండడంతో దాన్లో ఆయన కూడా బాధితుడు కావడం జరిగింది. ఈ వివక్షను వ్యతిరేకిస్తూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 32 క్రింద సుప్రీంకోర్టులో ఒక దాబా వేశారు అట్టి దావాపై 1982 డిసెంబర్ 17న సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మకమైన తీర్పును పెన్షనర్లకు అనుకూలంగా ఇచ్చింది. తీర్పులోని ముఖ్యాంశాలు :- పెన్షన్ అనేది యజమాని దయాబిక్ష కాదు, అది ఉద్యోగి హక్కు.పెన్షన్ అనేది అతడు గతంలో చేసిన సేవలకు గుర్తింపు మాత్రమే. ఉద్యోగి పదవి విరమణ అనంతరం అతని వృద్ధాప్య జీవితం గౌరవప్రదంగా ఉండాలి. మరియు అతడు తన స్వశక్తిపై జీవించాలి.ఒక నిర్దిష్టమైన తేదీకి ముందు,... తరువాత... పెన్షన్ల చెల్లింపులలో వ్యత్యాసం ఉండరాదు. ఒక క్యాడర్లో రిటైర్ అయిన వారిని ఒకే తరగతి గా భావించాలి.ఈ తీర్పు వల్ల యావత్ దేశంలోని లక్షలాదిమంది పెన్షనర్లకు ఎంతో మేలు చేకూరింది. ఆ తీర్పు వచ్చిన తేదీ,17 డిసెంబర్ ను అఖిలభారత పెన్షనర్ల దినోత్సవం గా జరుపుకుంటున్నాము. ఇంతటి తీర్పుకు కారకుడైన నకారా ను స్మరించుకుంటున్నాం.94 సంవత్సరాల నిండు జీవితాన్ని గడిపి, తేదీ 29 జూలై 2009 రోజున పెన్షనర్ల ఆశాజ్యోతి.... డిఎస్ నకారా గారు మరణించారు. వారి ఆశయాలను సజీవంగా ఉంచుతూ పెన్షనర్ల సంక్షేమం కొరకు కృషి చేయడమే మన ముందు ఉన్న కర్తవ్యం... సి.రామ రాజు,విశ్రాంత మండల విద్యాధికారి (రెగ్యులర్)

# మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా నీరడి లక్ష్మణ్ నియామకం...



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా నిజామాబాద్ జిల్లాకు చెందిన నీరడి లక్ష్మన్న నియమించారు. ఈ మేరకు సోమవారం మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా నియామక పత్రాన్ని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత రాజ్యాంగంలో షెడ్యూల్ కులాలకు పొందుపరిచిన హక్కుల పరిరక్షణ ఉద్యమంలో వర్గీకరణ వ్యతిరేకిస్తూ డాక్టర్: బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో గత కొన్ని సంవత్సరాలుగా క్రియాశీలక కార్యకర్తగా మాల మహానాడు సంస్థలో పనిచేయుచున్న నీరడి లక్ష్మన్ను నియమించారు. వీరి పదవికాలం 2 రెండు సంవత్సరాల వరకు కొనసాగుతారు. మూడు నెలల కాలంలో రాష్ట్ర కమిటీలు జిల్లా కమిటీలను వేయాలని సూచించారు అని తెలియజేశారు. మాల మహానాడు జాతీయ కమిటి ఆదేశాల మేరకు మంచి క్రమ శిక్షణతో పనిచేయాలి. క్రమశిక్షణ ఉల్లంఘించినచో వారిని పదవి నుండి తొలగించే అధికారం జాతీయ కమిటికి ఉంటుందని తెలిపారు.

# అపర శక్తి అపర దయామయి వారాహి మాత



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక జిల్లా) ప్రతినిధి: డిసెంబర్ 16:వారాహి మాత దేవాలయ నిర్మాణ అంకురార్పణ వృక్షోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ అపర శక్తి అపర దయామయి వారాహి మాత అని నిజామాబాద్ లో శ్రీ వారాహి మాత దేవాలయం అంకురార్పణ చేయడం సంతోషం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ అన్నారు. ఆదివారం నగరంలోని అమ్మ నగర్ అమ్మ వెంచర్ లో నూతనంగా శ్రీ వారాహి మాత దేవాలయం అంకురార్పణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు, అంతరం వృక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..అపర శక్తి అపర దయామయి అయిన వారాహి మాత ఆలయము నిజామాబాద్ నగరంలో మొట్టమొదటి ఆలయం కాబోతోందని అన్నారు. ఈ ఆలయ ప్రాంగణానికి సహకరించిన అమ్మ వెంచర్ కమిటీ సభ్యులు అధ్యక్షులు నరేష్ కు, కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆలయ నిర్మాణం సంకల్పము అమ్మవారి అనుగ్రహము ఈ ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చినటువంటి మా ఆప్త మిత్రుడు మంచాల జ్ఞానేందర్ స్వామి ప్రత్యేకమైన ధన్యవాదాలు అని, వారాహి మాత అమ్మవారి ఆలయం ఇందూరు నగరంలోనే ప్రత్యేక ఆలయంగా పేరుంది, భక్తులకు కొంగుబంగారంగా నిలవాలన్నారు. ఫిబ్రవరి 10 వ తేదీన శ్రీ హంపి పీఠాధిపతి చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమము జరుగుతుందని గుర్తు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమ్మ వెంచర్ కమిటీ సభ్యులు, హార్ట్ ఫుల్ యువర్ వాకింగ్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై రేపటి చలోహైదరాబాద్

**- కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.**

**- రాష్ట్ర సిఐటియు పిలుపు.**

బోయినిపల్లి( తెలంగాణ పత్రిక, డిసెంబర్,16) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు రేపటి చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముందస్తుగా గ్రామపంచాయతీ కార్మికులు, ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ఏవైతే ఉన్నాయో , కొన్ని నెలల నుంచి పెండింగ్ వేతనాలు, కనీస వేతనం 18000 అమలు చేయాలని, అలాగే జీవో 51 సవరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరీల వారీగా పని విభజన చేయాలని కోరుతూ గత కొంత కాలం నుంచి గత ప్రభుత్వాల నుంచి కూడా గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నో సందర్భాలలో ధర్నాలు, వినతి పత్రాలు ఇచ్చిన కూడా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్న తీరును గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంలో రేపటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ జిల్లాలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు రేపు పెద్ద ఎత్తున హైదరాబాద్ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర సిఐటియు పక్షాన పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అక్కనపెల్లి లక్ష్మణ్, సంతపురి సుమన్, సుమతి, ర్యకము మల్లేశం, శ్రీధర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గాడ్కరితో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, బీదర్ ఎంపీ సాగర్ కాండ్రే



జహీరాబాద్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 16 ఢిల్లీ లో పార్లమెంట్ ఆవరణం లో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, బీదర్ ఎంపీ సాగర్ కాండ్రే కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గాడ్కరితో సమావేశం ఐ రాష్ట్ర రహదారుల అప్గ్రేడ్ చేయమని ప్రతిపాదించరు ఈ చొరవ మన రాష్ట్ర అవసరాలను మరింత మెరుగుపరచటానికి, కనెక్టివిటీని పెంపొందించేందుకు, మరియు రవాణా అవస్థాపనను మెరుగుపర్చడానికి జరుగుతుంది . మెదక్, సంగ్రామ రెడ్డి, వికారాబాద్ జిల్లాలోని గుర్తించబడిన రాష్ట్ర రహదారులు (2 నోస్) వారి వ్యూహాత్మక ప్రాముఖ్యత, ట్రాఫిక్ ప్రవాహం, ప్రధాన ఆర్థిక కేంద్రాల్లో సామీప్యత మరియు భవిష్యత్ అభివృద్ధికి తోడ్పాడుతుంది పరిశ్రమల కేంద్రంగానూ, సంగారెడ్డిల కేంద్రంగా వికారాబాద్ జిల్లా ప్రసిద్ధి చెందినది, మెదక్ కేంద్రంగా ఆటోమొబైల్ తయారీ కేంద్రాలు, సందర్శించడానికి అనేక పర్యాటక కేంద్రాలు కూడా ఉన్నాయి. ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ (ఐసిఎల్), సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ), పెన్నా సిమెంట్స్, చెట్టినాడ్ సిమెంట్స్, మరియు వికాట్ సాగర్ వంటి ప్రధాన సిమెంటు సంస్థలు తాండూర్ వద్ద స్థాపించబడ్డాయి. సమయోజనీయ, మ స్ న్ ఆప్టిమస్, హానర్ మొదలైనవి, ఔషధ పరిశ్రమలు రవాణా కోసం ప్రధాన ఉపాధి వనరులు ఉన్నాయి. జాతీయ రహదారుల కోసం అప్గ్రేడ్ చేయడానికి ప్రధాన రహదారి విభాగాలు ఉపయోగం పడతాయి అని తెలిపారు

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం

**- జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెంవీరేందర్ రెడ్డి**



నర్సంపేట డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి)సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశము జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి సమీక్షంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశం 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కోసం నూతన మండలాల ఎన్నికల విషయం మరియు హైకోర్టు సుప్రీంకోర్టు సమాచార పరిరక్షణ కమిటీ వేసిన లేఖలు అనుకూలంగా వచ్చిన లేఖల విషయం గురించి కిందిస్థాయి అధికారులు తమ తప్పులను కప్పిపుచ్చుకుంటూ తప్పుడు ధ్రువ పత్రాలను సమాచారం అందిస్తున్న వారిపై ఆయా సెక్షన్ నెంబర్లను అనుసరించి వారిపై పోలీస్ కంప్లైంట్ పెట్టాలని నిర్ణయం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర గవర్నమెంటు వెంటనే స్పందించి సమాచార హక్కు చట్టం కమిషన్ నియమించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ ఇన్చార్జ్ పూర్ణ కుమార్, వరంగల్ యూత్ కన్వీనర్ సాదా బోయిన రాజు, న్యాయవాది మహమ్మద్ రహీముద్దీన్, వరంగల్ ఉపాధ్యక్షులు మల్లాడి వీర రెడ్డి, అసెంబ్లీ ఇన్చార్జ్ కుస సుదర్శన్, వర్ధన్నపేట ఇంచార్జ్ నాగరాజు, నర్సంపేట ఇంచార్జ్ జాటో యాకుబ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు చెలుకల పెల్లి రాజు ప్రధాన కార్యదర్శి గూగులోత్ అము నాయక్,దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్ మండల ఉపాధ్యక్షుడు మనుబోతుల శివకుమార్ నర్సంపేట మీడియా ఇంచార్జ్ మాదారపు శ్రీనివాస్ నర్సంపేట మండల అధ్యక్షుడు కట్ల మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నూనె అశోక్ , ఉపాధ్యక్షుడు పుట్ట సురేష్ నెక్కొండ మండల అధ్యక్షుడు జాటోత్ అనిల్ నాయక్ ప్రధాన కార్యదర్శి బానోతు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అక్రమ కలప రవాణా....

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**



రేగోడు (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 16 .రేగోడు మండలంలో జోరుగా అక్రమ కలప కొనసాగుతున్నప్పటికీ అక్రమ కలప రవణ అరికట్టే అధికారులు చూసి చూడనట్టు వ్యవరించడంతో అక్రమ కలప ను రవాణా చేసే వ్యాపారస్తులు ఇస్తా రాజ్యాంగ రైతుల దగ్గర తక్కువ ధరలకు చెట్లను కొనుగోలు చేసి ఇష్ట రాజంగా అక్రమ కలప రవాణా కొనసాగిస్తున్నారు. చెట్లను నరకాలంటే సంబంధిత అధికారులతో పర్మిషన్లు తీసుకోవాలి ఈ కలప వ్యాపారులు పర్మిషన్లు తీసుకుంటున్నారో లేదో కానీ ఎదుచ్చగా కలప రవాణా కొనసాగిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ కలపను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ







తుంగతుర్తి : ప్రతినిధి (తెలంగాణపత్రిక)డిసెంబర్15 సూర్యాపేట జిల్లా: తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండలంలోని పస్తాల గ్రామంలొ ఆదివారం రోజున శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్టు జాతీయ ఛైర్మెన్,నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు,సినీ హీరో,నిర్మాత పంజాల జైహింద్ గౌడ్ పాల్గొని పలు విషయాల పై మాట్లాడారు.రెడ్డిల, దొరల పరిపాలన చూస్తున్నము తప్ప బీసీలకు అస్సలే లేదు బహుజనులు వెనకబడ్డ వర్గాలు మనమందరం కలిసి మన బిడ్డల భవిష్యత్తు కొరకు మన వాటాలు మన హక్కులను సాదించుకొనుటకు కలిసి పోరాడాలి ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనార్టీ,నీరు పెద రెడ్డిలు కూడా అందరూ నీరు పేదలే,అందరం కలిసి మన హక్కులను సాధించుకోవాలని ఆయన అన్నారు. పస్తాల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహమును డొనేషన్ చేసిన యాదాద్రి, భువనగిరి జిల్లా గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు కప్పల రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ. 25 జిల్లాలలో 200 విగ్రహాలను డొనేషన్ ఇస్తున్నానని హామీ ఇవ్వడం జరిగింది ప్రతి నియోజకవర్గానికి ప్రస్తుతం ఉన్న గవర్నమెంట్ కాటమయ్య మూకులు ఒక్కొక్క నియోజకవర్గానికి 100 మూకులు పంపిణీ చేయడం జరిగింది. కానీ 50 నుంచి 60 మధ్యన జీవనోపాధి కోసం గౌడ సోదరులు గీత కార్మికులు తాళ్లు ఎక్కడం జరుగుతుంది. వారికి గ్రామానికి ఒక్కటే సేఫ్టీ మూక్కు చొప్పున వస్తుంది. మిగతావారు నిరాశలో ఉన్నారు వారికోసం గవర్నమెంట్ తక్షణమే నియోజకవర్గానికి రెండవ విడతగా 500 ముక్కులు పంపిణీ చేయాలి. దానికి సంబంధించిన శాఖకు మంత్రివర్యులకు మరియు ప్రిన్సిపల్ సెక్రటరీలకు మరియూ ముఖ్యమంత్రి వర్యులకు విజ్ఞప్తి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రెంటాల కరుణ కుమార్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముత్యాల బాలకృష్ణ,తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ జాని,నాగారం మండల అధ్యక్షులు అంజయ్య గౌడ్, బీసీ సంఘం చైర్మెన్ రాములు గౌడ్, బిసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీసీఎఫ్ మహిళా విభాగం గౌరవ అధ్యక్షులు కొండ లలితా బాయ్, బీసీఎఫ్ మహిళా అధ్యక్షులు సీత మహాలక్ష్మి,పెద్దగాడు జలగం అబ్బయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు లోడ రమేష్, వడ్లకొండ వెంకన్న, జక్కి లింగయ్య, వడ్లకొండ రాములు, జక్కి కాశయ్య, మామునూరు రామస్వామి, బండ్ల గొర్ల కుమారస్వామి, మేడే సుధాకర్, బొజ్జ బిక్షమయ్య,బుక్క శ్రీనివాస్, బొజ్జ ఎల్లయ్య,మాజీ సర్పంచ్, మల్యాల అశోక్, ఎక్స్ ఎంపిటిసి బండగోరుల నరేష్, కేసు గాని అంజయ్య, నాది అంజయ్య,జక్కయ్య స్వామి, అనగందుల శ్రీనివాస్, కందగట్ల అంజయ్య, కట్టంగూరు వెంకటరెడ్డి, మల్యాల ఆంజనేయులు, రాచకొండ అంజయ్య, పులుసు బుచ్చి రాములు, కట్ల పెద్ద సోమయ్య,జక్కి అనిల్, మొగల్ గాని అనిల్, చిత్తలూరు సంతోష్,జిల్లా మధు,వడ్లకొండ పెద్ద వెంకన్న, కోటి కంటి నరసింహా, పులుసు కృష్ణ,గడ్డం రాములు, హుస్సేన్, ఆకుల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గూస్‌బంప్స్ తెప్పిస్తున్న

# డాకు మహారాజ్...



బాబీ దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా వస్తోన్న ఈ చిత్రంలో బాలకృష్ణ టైటిల్‌రోల్‌లో నటిస్తున్నాడు. సంక్రాంతి కానుకగా 2025 జనవరి12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈనేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌లోభాగంగా ఈ మూవీ ఫస్ట్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు. దేగడేగడేగ..అంటూ సాగుతున్న ప్రోమో గూస్ బంప్స్ తెప్పిస్తోంది.

అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను నకాశ్ అజీజ్ పాడాడు. బాలకృష్ణ గండ్రగొడ్డుళ్లు ప ట్టుకొని సమరంలో ఉన్న లుక్ ఇప్పటికే నెట్టింటవైరల్ అవుతోంది. ఈ మూవీలోబాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మేకర్స్ యూఎస్‌ఏ టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న లో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు.

# సుందరవల్లి రాజసం



ఆ మధ్య తెలుగు సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చిన కన్నడ భామ నభా నటేష్ ప్రస్తుతం బిజీగా మారింది. ఇటీవలే 'డార్లింగ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించింది. ఆమె నిఖిల్ సరసన కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'స్వయంభూ'. భరత్ కృష్ణమాచారి దర్శకుడు. భువన్, శ్రీకర్ నిర్మాతలు. పీరియాడిక్ వార్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో హీరో నిఖిల్ వారియర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇదిలా వుండగా గురువారం కథానాయిక నభా నటేష్ జన్మదినం. ఈ సందర్భంగా సుందరవల్లి అనే పాత్రలో నభా నటేష్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. కథాగమనంలో సుందరవల్లి పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని, రాజసం కలబోసిన మహారాణిగా ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. ప్రస్తుతం 'స్వయంభూ' చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, రచన-దర్శకత్వం: భరత్ కృష్ణమాచారి.

## భారీగా పెరుగుతున్న

# మస్క్ ఆదాయం...

న్యూయార్క్, : ఎలోన్ మస్క్ 400 బిలియన్ డాలర్ల మొత్తం సంపదను కలిగి ఉన్నటువంటి ప్రపంచంలోని మొదటి వ్యక్తిగా నిలిచాడు. ఇప్పటి వరకు ఎవరూ ఇలాంటి చరిత్ర సృష్టించలేదు. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. స్పేస్ ఎక్స్ వ్యాపార విక్రయాల కారణంగా.. ఎలాన్ మస్క్ నికర విలువలో 50 బిలియన్ డాలర్లు అనూహ్యంగా పెరిగాయి. తన కంపెనీ టెస్లా షేర్లలో భారీ పెరుగుదల తర్వాత మస్క్ సంపద ఊహించని విధంగా పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఎలోన్ మస్క్ నికర విలువ బుధవారం ఒక్క రోజే 62 బిలియన్ డాలర్లు పెరిగింది. మొత్తం నికర విలువ 447 బిలియన్ డాలర్లకు చేరుకుంది. విశేషమేమిటంటే, డొనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత ఎలోన్ మస్క్ నికర విలువలో 183 బిలియన్ డాలర్లు పెరిగాయి. మరోవైపు, టెస్లా షేర్లు కూడా మంచి పెరుగుదలను చవిచూశాయి. డిసెంబర్ 4 నుండి టెస్లా షేర్లు 72 శాతానికి పైగా పెరిగాయి. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం స్పేస్ ఎక్స్, దాని పెట్టుబడిదారులు కంపెనీ ఉద్యోగులు, ఇతర వ్యక్తుల నుండి 1.25 బిలియన్ డాలర్ల విలువైన షేర్లను కొనుగోలు చేసేందుకు అంగీరించారు. ఈ డీల్ తర్వాత స్పేస్ ఎక్స్ విలువ 350 బిలియన్ డాలర్లుగా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ స్టార్టప్‌గా అవతరించింది. ఈ ఒప్పందం కారణంగా ఎలాన్ మస్క్ నికర విలువలో 50 బిలియన్ డాలర్లు పెరిగాయి. మరోవైపు టెస్లా షేర్లు పెరగడం వల్ల ఎలాన్ మస్క్ సంపద కూడా పెరిగి 12 బిలియన్ డాలర్లు లాభపడింది. ఎలోన్ మస్క్ ఒక్క రోజులో 62 బిలియన్ డాలర్ల లాభం ఆర్జించాడు. ఆ తర్వాత అతని మొత్తం నికర విలువ 447 బిలియన్ డాలర్లకు పెరిగిందిఅధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచిన తర్వాత ఎలాన్ మస్క్ సంపద పెరుగుదల మరింత పెరిగింది. నవంబర్ 5న ఎలోన్ మస్క్ నికర విలువ 264 బిలియన్ డాలర్లు. ఇప్పుడు అతని నికర విలువ 447 బిలియన్ డాలర్లు దాటింది. అంటే ఎలోన్ మస్క్ సంపద అతి తక్కువ సమయంలో 183 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రస్తుత సంవత్సరంలో 200 బిలియన్ డాలర్లకు పైగా పెరుగుదల కనిపించింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, జూలై 1, 2023 నాటికి, ఎలోన్ మస్క్ నికర విలువ 126 బిలియన్ డాలర్లు.



ఇందులో సుమారు ఒకటిన్నర సంవత్సరాలలో 3.55 రెట్లు అంటే 255 శాతం పెరుగుదల కనిపించింది.మరోవైపు టెస్లా షేర్లలో మంచి పెరుగుదల ఉంది. బుధవారం ట్రేడింగ్ సెషన్‌లో, టెస్లా షేర్లు సుమారు 6 శాతం పెరిగాయి. జీవితకాల గరిష్ట స్థాయి 424.88డాలర్లకి చేరుకుంది. టెస్లా షేర్లు నవంబర్ 4 నుండి మంచి పెరుగుదలను చూస్తున్నాయి. నవంబర్ 4న కంపెనీ షేర్ల విలువ 242.84 డాలర్లు. ఇందులో ఇప్పటి వరకు 75 శాతం వరకు పెరుగుదల కనిపించింది. అమెరికా స్టాక్ మార్కెట్ ముగిసిన తర్వాత, టెస్లా షేర్లు 5.93 శాతం లాభంతో 424.77డాలర్ల వద్ద ముగిసింది.ఎలోన్ మస్క్ ఈ సంవత్సరం ముగిసేలోపు 500 బిలియన్ డాలర్లపై దృష్టి పెట్టాడు. అక్కడికి చేరుకోవడానికి, ఎలోన్ మస్క్‌కి 15 రోజుల కంటే ఎక్కువ సమయం ఉంది. ఎలోన్ మస్క్‌కి 53 బిలియన్ డాలర్లు మాత్రమే అవసరం. అంటే 500 బిలియన్ డాలర్ల మార్కును చేరుకోవాలంటే, ఎలోన్ మస్క్ సంపద ప్రతిరోజూ సగటున 2.76 బిలియన్ డాలర్లు పెరగాలి. నవంబర్ 5 నుండి ప్రతిరోజూ ఎలోన్ మస్క్ సంపదలో సగటున 5 బిలియన్ డాలర్ల పెరుగుదల ఉంది. మస్క్ సంపద సంవత్సరం చివరి నాటికి 500 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది.

# క్లీంకార ఫొటో షేర్ చేసిన ఉపాసన..





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్- ఉపాసనల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కొన్నాళ్లు ప్రేమించుకున్న వీరు పెద్దలను ఒప్పించి పెళ్లి కూడాచేసుకున్నారు. అయితే ఈజంటకు గతేడాది జూన్ 20న ఒక పాప పుట్టింది. ఆమెకు క్లీంకార అనే పేరు కూడా పెట్టారు. కానీ, ఇప్పటి వరకు ఈ లిటిల్ ప్రిన్సెస్ ఫేస్‌ని మాత్రం వీళ్లు రివీల్ చేయలేదు. దీంతో మెగా ఫ్యాన్స్ క్లీంకారాను ఎప్పుడెప్పుడు చూపిస్తారా అని ఎంతో ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఉపాసన మెగా ప్రిన్సెస్ క్లీంకారకొణిదెల ఫొటోను షేర్ చేసింది. రామ్ చరణ్ -ఉపాసన దంపతుల గారలపట్టి క్లీంకార గుడికి వెళ్లింది. తన తాతయ్యతో కలిసి అపోలో ఆసుపత్రిలో ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయా న్ని దర్శించుకుంది. ఈ విషయాన్ని ఉపాసన సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. 'ముత్తాత (ఉపాసన తాతయ్య ప్రతాప్ రెడ్డి), తాతయ్య (ఉపాసన తండ్రిఅనిల్ కామినేని)తో కలిసి క్లీంకార అపోలో ఆస్పత్రిలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన పవిత్రోత్సవాల్లో పాల్గొంది. క్లీంకారను తన తాతయ్యఎత్తుకోవడం చూస్తుంటే నాకు నాచిన్నప్పటి రోజులు గుర్తుకు వస్తున్నాయి. అలాగే ఈ దేవాలయానికి నా మనసులో చాలా ప్రత్యేకమైన స్థానంఉంది' అని చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంది ఉపాసన. ఇక పోస్టు చివరిలో 'ఓం నమో వేంకటేశాయ' అని కూడా రాసుకొచ్చింది మెగా కోడలు. దీంతో ఈ పోస్ట్ కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక దీన్ని చూసిన నెటిజన్లు అబ్బా క్లీంకార ఎంత క్యూట్‌గాఉందో అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా ఈ ఫొటోలో తన గారాల పట్టి ఫేస్‌ని ఉపాసన కొంచెం బ్లర్ చేసి షేర్ చేసింది.

## 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు

# ముఖ్యఅతిథిగా సుకుమార్

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ తేజ్, ప్రముఖ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'గేమ్ ఛేంజర్'. సంక్రాంతి కానుకగా జనవరి 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన మూవీ పాటలు, టీజర్.. గేమ్ ఛేంజర్‌పై భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇక ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ అమెరికాలో నిర్వహిస్తున్నట్లు ఇటీవలే ప్రకటించారు. ఈ నెల 21న డల్లాస్‌లోని కర్టిస్ కల్‌వెల్ సెంటర్, 4999 నామన్ ఫారెస్ట్, గార్‌లాండ్ టీఎక్స్ 75040 వేదికగా ఈ మెగా ఈవెంట్ జరగనుంది. అయితే, తాజాగా ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వస్తున్న ముఖ్య అతిథిని మేకర్స్ వెల్లడించారు. ఆయన మరెవరో కాదు.

ఇటీవల 'పుష్ప-2'తో దేశవ్యాప్తంగా తన పేరు మార్మోగెలా చేసిన క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్.ఈ మేరకు చిత్ర బృందం ప్రత్యేక పోస్టర్ ద్వారా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఈ మెగా ఈవెంట్‌కి బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ సుకుమార్ ముఖ్య అతిథిగా వస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత రామ్ చరణ్, సుకుమార్ కాంబోలో 'ఆర్‌సీ17' రూపొందనుంది.

ఈ నేపథ్యంలో ఛరిష్మా డ్రీమ్స్ అధినేత రాజేశ్ కల్లేపల్లి ఆధ్వర్యంలో.. డల్లాస్‌లో జరగబోతున్న ' గేమ్ ఛేంజర్' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు సుకుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతుండటం విశేషం.

ఇక 'గేమ్ ఛేంజర్'లో రామ్ చరణ్ రెండు పవర్‌ఫుల్ పాత్రల్లో మెప్పించనున్నారు. చెర్రీ సరసన బాలీవుడ్ ముద్దుగుమ్మ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎస్‌ఎస్ థమన్ బాణీలు అందిస్తున్న ఈ మూవీని.. శ్రీవెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ ఈ మూవీకి కథను అందించారు. ఎస్. జెసూర్య, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర, అంజలి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# పవన్ ఓజీలో జపనీస్, థాయ్ యాకర్టు




టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ ఓజీ. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉండగా.. థాయ్‌లాండ్, బ్యాంకాక్‌లో షూటింగ్ లొకేషన్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా సినిమాటోగ్రఫర్ రవి కేచంద్రన్ ఆసక్తిక వార్తను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటమురు, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓజీ సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ వారితో దిగిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశాడు. ఇంతకీ ఈ క్రేజీ యాక్టర్లు ఓజీలో ఎలాంటి పాత్రల్లో కనిపించబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడీ వార్తతో సినిమాపై హైప్ మరింత పెరిగిపోతుంది. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా..

శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తుంది. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. మేకర్స్ చాలా కాలం క్రితం లాంచ్ చేసిన ఓజీ .. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# డిసెంబర్ 25లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### - గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి
### - ఇందిరమ్మ ఇండ్ల సర్వే, నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-16 (తెలంగాణ పత్రిక): ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే డిసెంబర్ 25 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాలలో నర్సరీ లలో బ్యాగ్ ఫీలింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ జరగాలని, రోడ్ల పై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, కంపోస్ట్ షెడ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, గ్రామం నుంచి వచ్చే తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఉపయోగిస్తూ సర్వే చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన మేర లాగిన్లు సిద్ధం చేసుకోవాలని, ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ డిసెంబర్ 25 లోగా పూర్తి చేసే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పి సీఈఓ నరేందర్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి





### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ -16 (తెలంగాణ పత్రిక): ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామ నివాసి బోగ కనకమ్మ తన భర్త భూమయ్య గ్రామ రెవెన్యూ సహాయకుడిగా ఎలిగేడు మండలంలో పని చేస్తూ డిసెంబర్ 5 2023 నా మరణించాడని, అతని యొక్క గ్రాచ్యూటీ ఇన్సూరెన్స్ ఇంతవరకు రాలేదని దాన్ని త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గోదావరిఖని బాపూజీ నగర్ కు చెందిన బోయిని ఓదెమ్మ తన భర్త జూలై 19, 2023 నాడు మరణించారని, తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేట్ మండలంలో మెరుగైన వైద్యం అందించడానికె అంబులెన్స్ ఏర్పాటు

### -నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక నూతనంగా ఏర్పడిన మాసాయిపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో ఆదివారం ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 108 వాహనాన్ని ఆయన ప్రారంభించారు. నూతన మండలం ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న గత ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మండలాన్ని అధికారికంగా ఏర్పాటు చేస్తూ గేజిట్ విడుదల చేసిందని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాట ఏ విధంగా చర్యలు తీసుకుంటామని త్వరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఎత్తిపోతల పథకానికి సర్వే చేపట్టామని రైతుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగి ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని వారిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం 108 వాహనాన్ని మంజూరు చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధిరాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ నాగరాజు ,రామంతపూర్ తాండ మాజీ సర్పంచ్ గోపి నాయక్ ,తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీలపై అనుచిత వాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి

### -మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ



నర్సంపేట డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ లపై గురిజాల గ్రామానికి చెందిన జయహో గురిజాల వాట్సాప్ గ్రూపులో అనుచిత వాఖ్యలు చేసిన పొదిల కుమారస్వామి అనే వ్యక్తిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అన్నారు. రాహుల్ గాంధీ మరియు ప్రియాంక గాంధీలు అన్న చెల్లెలు అన్న విషయం మరిచిపోయి వాళ్ళ మధ్య రహస్య రాసలీలలు అంటూ గురిజాల గ్రామంలోనీ జయహో గురిజాల గ్రూపులో అసభ్యకరమైన పోస్టులు పెడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న పొదిల కుమారస్వామి అనే వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షంచాలని స్థానిక చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె ఎస్ ఐ రాజేష్ రెడ్డి కి పిర్యాదు చేసారు.పిర్యాదు చేసిన వారిలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్ మండల నాయకులు బొంత శ్రీను భూక్య సురేష్ సాంబ లక్ష్మీ జీవన్ పాల్గొన్నారు...

# కొడిమ్యాలలో చాకలి ఐలమ్మ నూతన విగ్రహావిష్కరణ





కొడిమ్యాల డిసెంబర్ 16. (తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా లోకానికి స్ఫూర్తి దాయకం చాకలి ఐలమ్మ వెట్టి చాకిరి విముక్తి కోసం ఐలమ్మ ప్రదర్శించిన పోరాట పటిమ చాలా గొప్పదని, ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మహిళా లోకం తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక చాకలి ఐలమ్మ సేవలను ఆమె పోరాటంను దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్ లోని ప్రతిష్టాత్మకమైనమహిళా విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఏఎంసీ చైర్మన్ కొత్తూరు మహేష్, మల్యాల ఏఎంసీవైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ రవీందర్ రెడ్డి, నాయకులు నారాయణ గౌడ్, పిడుగు ప్రభాకర్ రెడ్డి. మహిపాల్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి మ్యాకల మల్లేశం, ముత్యం శంకర్, వినోద్ రెడ్డి, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపురం మల్లన్న స్వామి దేవాలయంలో 17న మహా రుద్రాభిషేకం

### -ఆలయ కమిటీ అధ్యక్షులు తలారి మల్లేశం



వెల్దుర్తి మండలం డిసెంబర్ 16తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని బస్వాపూర్ గ్రామం వద్ద ప్రసిద్ధిగాంచిన శ్రీ భ్రమరాంభ సహిత మల్లికార్జన స్వామి దేవాలయములో ఈనెల 17 న శ్రీ గురు మాధ నానంద సరస్వతీ పీఠాధీశ్వరులు శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో లోక కళ్యాణార్థంవందమంది బ్రాహ్మణోత్తములచే మహా రుద్రము, సహస్ర శ్రీసూక్త పారాయణములు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు తలారి మల్లేష్ పని పంతులు తెలిపారు. మంగళవారం జరిగే కార్యక్రమంలో లక్ష పుష్పార్చన తెలిపారు.18 న బుధవారము శ్రీవల్లిదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం జరుగుతుందని భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.జరుగుతుందని ఈ కార్యక్రమంలో పని పంతులు, గురు స్వామి తలారి మల్లేష్,ఆగం రవీందర్ గౌడ్, జగ్గ అశోక్ గౌడ్, లక్ష్మణ్, శ్రీకాంత్,కుమార్,సింహం, గణేష్,ప్రశాంత్ రెడ్డి,,శ్రీధర్ రెడ్డి

# ప్రజా ప్రభుత్వంలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### -కౌన్సిలర్ పెండెంలక్ష్మీరామానంద్

నర్సంపేట డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్దలు దొంతి మాధవరెడ్డి సారథ్యంలో అందించడమే లక్ష్యమని 19వ వార్డు కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు సోమవారం నాడు 19వ వార్డుకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వేను కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయడం జరిగింది..ఈ సందర్భంగా కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఇందిరమ్మ సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామని వారు మాట్లాడుతూ అన్నారుఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్రవంతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు కాట ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, కీసరి వెంకటేశ్వర్లు, కీసరి నరేందర్, కొండి రాజేష్, కొలువుల నాని, కొలువుల శివ, తదితరులు పాల్గొన్నారు..

# 34 మహా అన్నదాన ప్రసాద వితరణ



నర్సంపేట డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణం యందు ఈరోజు 16 డిసెంబర్ 2024వ రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ బృందం ఆలయ అర్చకులు చేతుల మీదుగా మహా అన్నదాత ప్రసాద విత్తరణ దాతలు చింతల సాంబ రెడ్డి శ్రీలత వెన్నంపల్లి వెంకట సత్యనారాయణ శర్మ, బస్వోజు రమేష్ జ్యోతి, యజ్ఞం వీరమాంబా రవీందర్ పోలబోయిన శారద జగన్మోహన్ బోడ పార్వతీ క్రాంతి దంపతుల కూతురు రిషి ప్రియా జన్మదినం మెరుగు జ్యోత్స్న శ్రీకాంత్, వరంగల్ వైష్ణవి జ్యువెలర్స్ లు పాల్గొనగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి విగ్రహాన్ని కి పూజలు నిర్వహించగా నామ గోత్రం ప్రదక్షిణలు చేస్తూ స్వామివారి నైవేద్యం శిరస్సుపై స్వీకరించి శరణు ఘోషతో చేతులు వెలిగిస్తూ నైవేద్యం సమర్పించగా మాలదర స్వాములకి భక్తులకి మహా అన్నదాన ప్రసాద విత్తరణ చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య బాల్నే సర్వే షం శ్రీరాముల శంకరయ్య శింగిరికొండ వేణుగోపాల్ గుప్తా బీరం రవీందర్ రెడ్డి భూపతి లక్ష్మీనారాయణ రాజశేఖర్ ఆలయ గురుస్వాములు కమిటీ బృందం గుమస్తా దేశము శ్రీధర్ మరి రాజులతోపాటు దాతల బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ



సుల్తానాబాద్, డిసెంబర్-16 (తెలంగాణ పత్రిక):సుల్తానాబాద్ పట్టణానికిచెందిన సీనియర్ న్యాయవాది కాసర్ల అనంత రెడ్డి మృతి పట్ల సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మౌనం పాటించారు. అనంతరం న్యాయవాదులు సంతాపం సూచకంగా విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, కార్యదర్శి రమేష్, ఏజీపీ దూడం ఆంజనేయులు, పబ్బతి లక్ష్మి కాంత రెడ్డి, ఆవుల లక్ష్మి రాజం, మాదూరి ఆంజనేయులు, మేకల తిరుపతి రెడ్డి తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ పై ఎస్సి, ఎస్టీ కేసు కొట్టివేత

మఠంపల్లి, డిసెంబర్ 16(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రామచంద్రాపురం మాజీ సర్పంచ్ మాలోతు భీముడు నాయక్ పై గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2017లో సెర్వే నెంబర్ 540భూమి విషయంలో గొడవలు జరుగగా 2019 ఎన్నికల్లో అక్రమంగా భీముడు పై పెట్టిన యస్సి, ఎస్టీ కేసును సోమవారం నల్గొండ కోర్టు కొట్టి వేసింది. ఆయన తోపాటు సోమ్లా నాయక్, హాతిరం నాయక్, కృష్ణ నాయక్, కూడా కేసులో నిర్దోషులు గా పేర్కొంటూ కేసును కొట్టి వేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చివరికి న్యాయమే గెలిస్తుందని తెలిపారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టులు



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 16 తంగళ్ళపల్లి మండలంలో పలు గ్రామాల సర్పంచ్లను సోమవారం తెల్లవారుజామున పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ మాజీ సర్పంచుల ఉపాధ్యక్షులు మాట్ల మధు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు చెల్లించాలనిచలోఅసెంబ్లీముట్టడిస్తామనిబయలుదేరుతున్నామ ని ముందస్తు సమాచారంతో మండలంలోని మాజీ సర్పంచ్లను అరెస్టు చేయడం జరిగిందని అలాగే రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచ్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని లేనియెడల పెద్ద ఎత్తున సమ్మెను చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా జేఏసీ వైస్ ప్రెసిడెంట్ గణప శివజ్యోతి, జిల్లా జేఏసీ కార్యవర్గ సభ్యులు సురభి సరిత నవీన్ రావు, మండల మాజీ సర్పంచ్లు ఉన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం.

## -గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 17 ఫిర్యాదులు స్వీకరణ.

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,



సిరిసిల్ల, డిసెంబర్ 16.(తెలంగాణ పత్రిక):ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ%ౕ%బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారంగ్రీవెన్స్డేకార్యక్రమంనిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు.భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి.

## -ప్రజలు ఆందోళన చెందకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలి.

## -జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం డిసెంబర్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా, పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ వినియోగం, సర్వే నిర్వహణపై అదనపు కలెక్టర్లు, ఆర్ డి ఓ, ఎం పి డి ఓ, ఎంపి ఓ లతో టేలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 90863దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు 10594 దరఖాస్తుల సర్వే పూర్తి చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సర్వే కొనసాగుతోందని ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్ లైన్ విధానం ద్వారా పంపించడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇల్లు సర్వే చెయడం జరుగుతుందనీ, ప్రజలు ఆందోళన చెందవద్దనీ, ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలనీ, ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదాకలెక్టరేట్లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ జిల్లా ప్రజలను కోరారు.

# పెండింగ్ బిల్లులో విడుదల చేయాలని సర్పంచ్లు

## -చలో అసెంబ్లీ ముందస్తుగానే అరెస్ట్ చేశారు



తెలంగాణ పత్రిక డిసెంబర్ 16సర్పంచ్ల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని రాయికొడ్ బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అంజి ముదిరాజ్ అన్నారు. సోమవారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్లను రాయికోడ్ పోలీసులు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులతో న్యాయమైన పోరాటాన్ని ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని పెండింగ్ బిల్లులు విడుదల చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు అల్లాపూర్ ప్రవీణ్,హన్మంతు, ప్రవీణ్,మండల యువనయకులు తమ్మాలి రాజ్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో రవీందర్ ప్రతిభ





## -ఆప్యాయతలు ఓలలాడాలి" కవితకు ద్వితీయ బహుమతి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక) తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో మందమర్రి పట్టణానికి చెందిన మట్టె రవీందర్ అత్యంత ప్రతిభ కనబరిచారు. ఆ సంస్థ మూడవ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి కవితల పోటీ నిర్వహించింది. ఓ 'నాగరికతా..! నీ ప్రయాణం ఎటువైపు..? అనే అంశంపై కవితలు స్వీకరించగా.. 'ఆప్యాయతలు ఓలలాడాలి..!' శీర్షికన మట్టె రవీందర్ రాసిన కవిత జాతీయ స్థాయి ద్వితీయ శ్రేణిలో నిలిచింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం జరిగిన జాతీయ సాహిత్య సంబరాల్లో భాగంగా పోటీల ఫలితాలు ప్రకటించడంతో పాటు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. తెలుగు వెలుగు సాహిత్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పైడి నవనీత రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డీఎస్ఓ రఘురమణ రాజు, ఇతర అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కవితా పురస్కారాలకు ఎంపికైన వారిని ముఖ్య అతిథులు, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షులు ఆర్ఎస్ఎస్వీఎస్ మూర్తి, ప్రధాన కార్యదర్శి నారాయణ రావు, సలహాదారు కిలపర్తి దాలినాయుడు, న్యాయ నిర్ణేతలు గౌరవరాజు సతీష్ కుమార్, గంటా మనోహర్ రెడ్డి, సహస్ర గేయ రచయిత మౌన శ్రీ మల్లిక్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి, నంది అవార్డు గ్రహీత సాధనాల వెంకట స్వామి నాయుడు, చొప్పదండి రాధా బహుమతులు అందజేశారు. విశాఖపట్నం, హైదరాబాద్, మహారాష్ట్ర, పాండిచ్చేరి, యానాం ప్రాంతాల నుండి పలువురు రచయితలు, కవులు మహా కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాల ప్రతిభా, యువతకు 'సమాజ సేవా పురస్కారాలు' అందజేశారు. జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతంతో ఆదివారం ఉదయం ప్రారంభమైన ఈ జాతీయ సాహిత్య సంబరాల పండగ రాత్రి ఎనిమిది గంటల వరకు కొనసాగింది. బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ దివ్య ప్రవచనం, ఆశీస్సులు అందించారు. కవితల పోటీల్లో ప్రథమ స్థానానికి కరిపె రాజ్ కుమార్ (కరీంనగర్), ఎంపికవగా ద్వితీయ బహుమతి మట్టె రవీందర్ (మందమర్రి), తృతీయ బహుమతి అశోక్ ముడుంబ (హైదరాబాద్) గెలుచుకున్నారు.

# పోటీ ఏదైనా ఆల్ఫోర్స్ విద్యార్థులే ముందంజ

## -రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఆల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

## - ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి.



సుల్తానాబాద్,డిసెంబర్-16 (తెలంగాణ పత్రిక): పోటీ ఏదైనా ఆల్ఫోర్స్ విద్యార్థులే ముందు వరుసలో ఉంటున్నారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో సుల్తానాబాద్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వై యోగేష్,గోపతి త్రిలోచన్ వర్మలను సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యార్థులకు అన్ని రంగాల్లో తర్ఫీద్ ఇవ్వడంతో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమంగా ఎదుగుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం కార్పొరేట్ స్థాయికి తగ్గకుండా అద్వితీయమైన ప్రతిభతో అద్భుతాలు సృష్టిస్తున్నారని అన్నారు. గణితశాస్త్రం సీనియర్ విభాగంలో తొమ్మిదో తరగతికి చెందిన వై. యోగేష్ ప్రథమ స్థానంలో నిలువగా సైన్స్ విభాగంలో గోపతి త్రిలోచన్ వర్మ ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపీ కావడం అభినందనీయమన్నారు. అలాగే గతేడాది ఇదే పాఠశాలకు చెందిన ఎం. పూజా శ్రీ అనే విద్యార్థిని సైన్స్ ఫెయిర్ లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు తీసుకొని జపాన్ లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకు బృందం తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

## -పత్రికా ప్రచురణార్థం

## -ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ.

ఏటూర్ నాగారం డిసెంబర్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ఈరోజు సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి.చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (5) దరఖాస్తులను .రాజ్ కుమార్ ఏటూర్ నాగారంకి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది.1చాల్వాక గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా. సుమతి చాల్వాక పెద్ద చెరువు మత్తడి కాల్వను పంట పొలాలకు రాకుండా మరలించుట గూర్చి దరకాస్తు చేసినారు.2చాల్వాక గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా . సుమతి బానాజీ బందం గ్రామం లో సమ్మక్క సారలమ్మ మినీ జాతరకు మౌలిక వసతులు కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.3ఏటూర్ నాగారం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా గుండుపల్లి కృష్ణా రావు ఏదైనా ఉపాది కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.4గొగుపల్లి గ్రమమ ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా జరుపుల భాను చందర్ తండ్రి పేరు శంకర్ గిరివికాసం క్రింద బోర్ వెల్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.5.కమలాపురం గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా కంపెల్లి అరుణ మా యొక్క భూమి సర్వే చేయుట కొరకు దరకాస్తు చేసినారు.ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్ డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం .ప్రభాకర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఐటీఐ ఏటూర్ నాగారం .ఆర్.మహేందర్ ప్రోగ్రాం మేనేజర్ ఎన్ హెచ్ ఎమ్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం.కే.ప్రభాకర్ పెస కో ఆర్డినేటర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

# మీ దాతృత్వం.! విద్యార్థులకు ఉపయుక్తం..

## - డిఇఓ రవీందర్ రెడ్డి.

## -జెడ్పిహెచ్ఎస్ కు పలువురు దాతలు వితరణ..

## -బాలోజి నాయక్- టెన్త్ మెటీరియల్ ప్రజెంటేషన్.

## -పిడి ఐలయ్య -హాకీ స్టిక్స్ బహుకరణ..

## -2005-6సం.విద్యార్థులు 20 కుర్చీలు అందజేత.

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్16: దాతల దాతృత్వం పాఠశాలకు,స్టూడెంట్స్ కు ఎంతో ఉపయుక్తమని డీఈవో ఎ.రవీందర్ రెడ్డి దాతల సేవానిరతిని కొనియాడారు.స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ టెన్త్ విద్యార్థులకు మాలోతు బాలోజీ నాయక్ ఆల్ ఇన్ వన్ మెటీరియల్,స్థానిక పిడి చెడు పల్లి ఐలయ్య నాన్న స్మారకార్థం విద్యార్థులకు హాకీ స్టిక్స్, 2005-6 సం.పూర్వ విద్యార్థులు 20 కుర్చీలు వితరణ చేయగా డీఈవో చేతుల మీదగా సోమవారం హెచ్ఎం మిట్టకోలు రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అందజేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.. దాతలు అందజేసిన సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని, టెన్త్ లో 100% ఫలితాలు సాధించి జిల్లాను సింగిల్ డిజిట్ లో నిలుపాలని సూచించారు. అనంతరం జాతీయ క్రీడల్లో పాల్గొన్న సెపక్ తాక్రవిభాగంలో ఎ.సుచరిత,షూటింగ్ బాల్ క్రీడలో బి జగన్, రాష్ట్రస్థాయి నెట్ బాల్ ఆటలకు ఎంపికైన ఎం.రితీష్ లను రవీందర్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు.కార్యక్రమంలో ఎసిజి శ్రీరాములు హెచ్ ఎం మిట్ట కోలు రవి, నాయకులు పొన్నం రాము గౌడ్, దాతలు బాలాజీ నాయక్, పిడి చెడుపల్లి ఐలయ్య, విద్యార్థులు ఆర్.భీమయ్య, కె.యాకయ్య నరేష్ ఉపాధ్యాయ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్ శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ ఇండ్లు

## -మండల సీనియర్ నాయకులు ఆధురి కిషోర్ రెడ్డి



మఠంపల్లి, డిసెంబర్ 16,(తెలంగాణ పత్రిక)అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ్ సహకారంతోఇలాంటి కండిషన్లు లేకుండా ఇండ్లు నిర్మించుకోవచ్చునని మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధురి కిషోర్ రెడ్డి అన్నారు.సోమవారం ఆయన స్థానికంగా విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు.ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రివర్యులు అభివృద్ధి ప్రదాత ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారంఇందిరమ్మ ఇండ్ల అర్హులైన వారికి ఇళ్ల అందించేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేరాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయటం జరుగుతుందని ఇండ్లు ఎలా నిర్మించుకోవాలో లబ్ధిదారులు ఇష్టానుసారం నిర్మాణం చేసుకోవచ్చునని ఎలాంటి కండిషన్లో లేవని కానీ టాయిలెట్స్ మాత్రం నిర్మాణం చేసుకోవాలని ఆయన అన్నారు.అర్హత ఉన్న లబ్ధిదారులను ఈ సర్వే ద్వార ప్రభుత్వం ఎంపిక చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

# తల్లికి పరీక్ష రెండు నెలల పాపాను ఎత్తుకొని ఆడించిన హెూం గార్డ్



వేములవాడ, డిసెంబర్ 16.(తెలంగాణ పత్రిక):రాష్ట్ర వ్యాప్తంగా రెండవ రోజు గ్రూప్ 2 పరీక్షలు కొనసాగుతుండగా,ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలోని దామిక డిగ్రీ కళాశాలలో పరీక్ష రాయడానికి ఒక మహిళ అభ్యర్థి తన రెండు నెలల పాపాతో వచ్చారు. తల్లి పరీక్ష రాయడానికి పరీక్ష కెద్రంలోనికి వెళ్లడంతో నానామ్మ దగ్గర ఉన్న పాపా ఎడవడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న హెూం గార్డ్ షాహనాజ్ గమనించి

# గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి గల్ఫ్ జేఏసీ కృషి.



జగిత్యాల జిల్లా డిసెంబర్ 16(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వీవీరావుపేట గల్ఫ్ జేఏసీ అధ్యక్షుడు పెనుకుల అశోక్ తెలిపారు.దుబాయ్ లో పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న మల్లాపూర్ మండలానికి చెందిన పలువురు గల్ఫ్ కార్మికులను ఆయన కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ దుబాయ్ ప్రభుత్వం కంపెనీలకు సంబంధం లేకుండ బయట ఉన్న కార్మికులు (కలివెల్లి) స్వదేశానికి వెళ్లడానికి ఈనెల 31వరకు అవకాశం కల్పించిందని గల్ఫ్ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అశోక్ సూచించారు.

# అసెంబ్లీ సమావేశాల్లో గొల్లకురుమల సమస్యల గురించి చర్చించాలి.

**-19న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి.**

**-జిఎంపిఎస్ మండల కార్యదర్శి జక్క రవి.**

నర్సంపేట డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల ఖాదర్ పేట,జల్లి, గొల్లపల్లె, చెన్నారావుపేట గ్రామాలలో ఈనెల 19న ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాని జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను గొల్లకురుమల నాయకులతో కలిసి ఆవిష్కరించారు, అనంతరం చెన్నారావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మండల కార్యదర్శి జక్క రవి మాట్లాడుతూ నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, ఈ సమావేశాలలో గొల్లకురుమల సమస్యల గురించి మాట్లాడి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు, ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రభుత్వ భూములను రక్షించి గొర్రెల కాపరులకు మూగజీవాల మేత కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు, కుక్కల దాడిలో,ఇతర కారణాలతో చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్



తో సంబంధం లేకుండా గొర్రెల కాపరికి నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలి, తదితర డిమాండ్ల సాధనకై డిసెంబర్ 19న ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాకు గొల్ల కురుమలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం మండల ఉపాధ్యక్షులు కుండే కుమారస్వామి, జక్క వెంకటేశ్వర్లు, కుండే కట్టయ్య, గుంటి కుమారస్వామి, కుండే రవి,కుక్కల రాజు,ఆరే మహేందర్,కుక్కల రజనీకాంత్, కుక్కల అజయ్, వడ్డే రవి, బట్టమేకల రవికుమార్, బట్టమేకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

వెంకటాపురం,(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 16 వెంకటాపురం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీం కాలనీ ఆదివాసుల పక్షాన రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ దీక్ష కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దీక్షను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ. వెంకటాపురం కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలు గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న,ఆదివాసీలు గతంలో ములుగు సబ్ కలెక్టర్ గా పని చేసిన విపీ గౌతమ్,ఆ యొక్క భూమిలో దిమ్మలు ఏర్పాటు చేసినారని తెలిపారు,మండలంలో కొంతమంది వలస గిరిజనేతరులు జీర్ణించుకోలేని పరిస్థితుల్లో అధికారులను ఒత్తిడికి గురిచేస్తూ ఆ యొక్క భూమిలో పంట వేసిన ఆదివాసీలు ఆ భూమి లోకి వెళ్లకుండా సి ఆర్ పి సి సెక్షన్ 145 విధించి ఆదివాసులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెల్లడించారు.ఏజెన్సీలో అధికారులు ఆదివాసుల హక్కుల కోసం మరియు ఆదివాసుల సంక్షేమం కోసం పనిచేయాలని అన్నారు.అధికారులు రాజకీయ పార్టీల నాయకుల మాటలు వింటున్నారని, ఆదివాసి సమస్యలను గాలికి వదిలేస్తున్నారని,ఏజెన్సీ చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా అధికారయంత్రాంగంనడుచుకుంటుందని ఆయన ధ్వజమెత్తారు.అలాంటి అధికారులు ఏజెన్సీలో పని చేయకుండా



వెళ్లిపోవాలని, అలాగే వాడగూడెం (జీ) సర్వేనెంబర్ 27 భూమిపై మరియు వ్యక్తులపై పెట్టిన 145 సెక్షన్ వెంటనే తొలగించి,సాగు చేస్తున్న కొమరం భీమ్ కాలనీ వాసులకు భూమిపై హక్కు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,ములుగు జిల్లా అధ్యక్షులు రేగ గణేష్,ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్,పూనెం మునేశ్వరావు, కొమరం భీం కాలనీ వాసులు తాటి లక్ష్మణ్,ఉమేష్,శ్యామల మగ్గయ్య,రమేష్,బిమ్మయ్య,సుశీల, శాంత,సీత తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 24న కరీంనగర్ - రాజన్న సిరిసిల్ల జిల్లాలో దిశ సమావేశం నిర్వహణ

**-జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి.శేషాద్రి**

సిరిసిల్ల, డిసెంబర్16.(తెలంగాణ పత్రిక):డిసెంబర్ 24న ఉదయం 11 గంటలకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోనికి ఆడిటోరియం హాల్ లో కరీంనగర్ %a% రాజన్న సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి.శేషాద్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చైర్మన్ గా జిల్లా అభివృద్ధి సమన్వయ మానిటరింగ్ కమిటీ సమావేశం డిసెంబర్ 24న జరుగుతుందని , ఇందులో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు, శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పాల్గొంటారని , ఇట్టి సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయుచున్న పథకాల పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, దానికి సంబంధించిన సమాచారంతో సంబంధిత అధికారులు విధిగా ఈ సమావేశానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో పాల్గొని రాణించాలి





**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16: జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 జిల్లా స్థాయి పోటీలను కలెక్టరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 సందర్భంగా జిల్లాలో గ్రామీణ, మండల స్థాయిల్లో క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని, ఈ రోజు నుండి ఈ నెల 21 వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుచున్నదనీ తెలిపారు. 16 ఈవెంట్స్ లో 323 క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొంటున్నారని తెలిపారు. సి.ఎం. కప్ 2024 క్రీడల్లో 8000 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, ఇందులో 2000 మంది క్రీడాకారులు సెలెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. గెలుపు ఓటమి లు కాకుండా పాల్గొనడం అనేది ముఖ్యం అని అన్నారు. జిల్లా స్థాయి క్రీడా కారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ ను కనబరచాలనీ తెలిపారు. జాతీయ స్థాయి క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆటలతో పాటు చదువులో రాణించాలని అన్నారు. క్రీడల పట్ల ముఖ్యమంత్రి సానుకూలం అని, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, జిల్లాలోని 25 మండలాల్లో 8 వేల మంది క్రీడాకారులు పాల్గొన్నారని, చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడల ల్లో రాణించాలని తెలిపారు. క్రీడల్లో ఆడి ఓడిన చింతించకూడదని , జిల్లా స్థాయి వరకు రావడం అభినందనీయమన్నారు. జిల్లాకు సి.ఎం. కప్ తీసుకురావాలని కోరారు. జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జగన్నాథన్ మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిల్లో గెలుపొందిన క్రీడాకారులు 323 మంది జిల్లా స్థాయిలో ఆడుతున్నారని తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి క్రీడలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, వార్డ్ కౌన్సిలర్ వనిత రాం మోహన్, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్, పి.ఈ.టీ.లు, పలు అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడా కారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వేను నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారథ్యంలో అందించడమే లక్ష్యంతో వారి ఆదేశాల మేరకు సోమవారం నాడు 11వ వార్డుకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వేను ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు స్థానిక మాజీ వార్డు సభ్యులు వడ్డే కుమారస్వామి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ గడ్డమీది సునీత, వార్డు ఆఫీసర్ శ్రీలత సమక్షంలో వార్డులో ఇందిరమ్మ ఇండ్ల ఆన్లైన్ సర్వే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంప రాజేశ్వర్, అనిశెట్టి జీవన్ కుమార్, సంగెపు శ్రీధర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు,



తదితరులు పాల్గొన్నారు...

# మంత్రి ఉత్తమ్ బాటలో ముందుకు సాగుతా

మఠంపల్లి,డిసెంబర్ 16,(తెలంగాణ పత్రిక)రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, సివిల్ సప్లై మంత్రి కెప్టెన్ యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిమానిగా ఆయన అనుంగ శిష్యుడు గా మండలంలోని మంచ్యతండా లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం నావంతుగా కృషి చేస్తున్నట్లు మంచ్య తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు, మంత్రి ఉత్తమ్ వీరాభిమాని మాలోతు బాబు నాయక్ తెలిపారు. సోమవారం ఆయన మఠంపల్లి లో విలేఖరులతో మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సూచనల మేరకు వర్ధాపురం వద్ద ఉన్న కాల్వ నుండి రైతులకు నీరు అందించాలనే లక్ష్యం తో తన స్వంత ఖర్చులతో కాలువను శుభ్రం చేయడం జరిగిందని దీనివల్ల రైతులు ఖరీఫ్ లో వరిపంట దిగుబడి పెరిగిందని అన్నారు. అదేవిధంగా దుప్పల గట్టు బంగారు మైసమ్మ దేవాలయం రోడ్డు మర మత్తులు, ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నాయకుల ఫొటోలు పెయింటింగ్ వేయించడం జరిగిందన్నారు.మంత్రి ఉత్తమ్, తండా వాసుల



దీవెనలతో మరింత ముందుకు సాగుతానని ప్రజల సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు సాగుతానని తెలిపారు.

# శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయమునకు విరాళం

కొడిమ్యాల డిసెంబర్ 16.( తెలంగాణ పత్రిక) కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కొడిమ్యాల వాస్తవ్యులు పూట్కురి మనోహర్ రెడ్డి-రజిత కూతుర్లు సాత్విక,సంజన తల్లిదండ్రులు మునిరెడ్డి - విమల.ల కుటుంబం ఆలయానికి శాశ్వత చందా దారులు గా. 25,116=00/-(ఇరువై అయిదు వేల నూట పదహారు )ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ, భక్తులు, గ్రామస్తుల తరపున



ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.స్వామివారి అనేక అనేక మంగళ శాసనములు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో నిసర్గ పేరిట ఘనంగా జరిగిన వార్షికోత్సవ వేడుకలు

కరీంనగర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 16: కరీంనగర్ పద్మా నగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో "నిసర్గ" పేరిట ఘనంగా జరిగినవార్షికోత్సవ ఘనంగా వేడుకలుస్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో "నిసర్గ" అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిసర్గ అనే అంశం ఆధారంగా (ప్రకృతితో పాటు సాగే జీవన ప్రయాణం) జరిగిన ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే నృత్యాలు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతిమాత గొప్పతనాన్ని గురించి ప్రదర్శింపబడిన నృత్యం, రైతుల యొక్క కృషి, మానవ జీవితంలో ప్రకృతి మరియు భూమాత యొక్క గొప్పతనం, మానవులు ప్రకృతి మరియు ప్రకృతిలోని జీవులతో మమేకమై, ప్రకృతిని మిగతా జీవించడమే గురించి ప్రదర్శింప బడిన నృత్యాలు నిసర్గ అనుభవాన్ని మరింత శోభాయమానం గా మార్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఈ.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని మరియు విద్యార్థుల కృషిని అభినందించి, వారు సర్వతోముఖ వికాసానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రకృతిని, ప్రకృతి వనరులను సద్వినియోగ పరుచుకుంటూ ప్రకృతితో మమేకమై జీవించాలని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల విద్యార్థులకు ఒక అద్భుతమైన అనుభవం మాత్రమే కాదు, వారిలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేసింది. ఈ కార్యక్రమంలో పారమిత







విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు,రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, టి.యస్.వి.రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, సరిత, రాము, నాగరాజు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు, ప్రముఖ విద్యావేత్తలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పై దృష్టి సారించాలి

**-విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకోవాలి**

**- టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్**

**-మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**

సుల్తానాబాద్,డిసెంబర్-16 (తెలంగాణ పత్రిక) : విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు కోడం అజయ్ అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సోమవారం పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను ప్రారంభించారు. జిల్లా లోని వివిధ పాఠశాలల నుంచి 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,లక్ష్యం దిశగా ముందుకు సాగాలని, గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, రాష్ట్రస్థాయిలో విజయం సాధించి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి



పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అసోసియేషన్ కోశాధికారి గోపికృష్ణ, సహాయ కార్యదర్శి ఇక్బాల్, తిరుపతి,పీఈటీలు ఆసియా, మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి..





## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16: ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూ జీ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అంగన్ వాడీ భవనాలు, తదితర సమస్యలపై అర్జీలను దరఖాస్తు దారులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల పై సమీక్షిస్తూ, ఆయా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలనీ, మండల అధికారులు సూపర్ చెక్ చేయాలని అన్నారు. అవసరమైన లాగిన్ లు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఇంటింటి సమగ్ర సర్వే ఆన్లైన్ లో పొందుపరచాలని తెలిపారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# 2వ రోజు గ్రూప్ -2 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీపీ

**- ప్రశాంతంగా కొనసాగుతున్న గ్రూప్ -%XX% పరీక్షలు**

**- జవాబు పత్రాల తరలింపు వరకు పోలీసు బందోబస్తు కొనసాగింపు.**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-16 (తెలంగాణ పత్రిక): రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్న గ్రూప్-%XX% పరీక్షలు. కమీషనరేట్ పరిధిలో మెదటి రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిగాయి, అదేవిధంగా రెండవ రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కమీషనరేట్ పరిధి లో 66 పరీక్ష కేంద్రాల నందు కొనసాగుతున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్(ఐజి) తెలిపారు. రెండవ రోజు పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలు పరీక్ష కేంద్రాలను సీపీ స్వయంగా పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల లోపల, పరిసర ప్రాంతాల నందు క్షుణ్ణంగా పరిశీలించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి సెంటర్ వద్ద అభ్యర్థులను ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లను లోపలికి తీసుకుపోకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉందని తెలిపారు. కమీషనరేట్ పరిధిలో 411 మంది పోలీస్ సిబ్బంది, ఇన్స్పెక్టర్ పై ర్యాంక్ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పరీక్ష కేంద్రాలను సందర్శించి పటిష్టమైన బందోబస్తు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని,ఇతర పోలీస్ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం, అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపు అర్మ్డ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్, తదితరులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఎస్ ఐ బాబు



మఠంపల్లి,డిసెంబర్ 16(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం అల్లీపురం గ్రామంలో ఇమ్మానియేల్ యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగాఏర్పాటు చేసిన హుజుర్ నగర్, కోదాడ నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను మఠంపల్లి ఎస్ ఐ పి బాబు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పాస్టర్ మార్టిన్,మాజీ ఎం పి టి సి భరత్ నాయక్,యం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు, యం ఈ ఫ్ మండల నాయకులు చిన్నపంగు విజయ్ కుమార్, రిటైర్డ్ ఉద్యోగులు వీరారెడ్డి, కోటేశ్వరరావు, లక్ష్మయ్య,ఆనందరావ్,పట్టేటి రాజశేఖర్, ఫీల్డ్ అస్సిటెంట్ గోపయ్య, నూకపంగు మహేష్, బూడిగే అనిల్, రాకేష్, పాతకోటి సీమోన్, చరణ్, తామస్, మదన్, మల్లేష్, రవి, రాజు, మనోజ్, బ్రహం, వీరబాబు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ



వేములవాడ , డిసెంబర్ 16.(తెలంగాణ పత్రిక):కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మల్లికార్జున్ తల్లి ఉరిడి రామవ్వగారు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు రాఘవరెడ్డి, బండ నరసయ్య, మామిడాల ప్రభాకర్, మంతెన సంతోష్, గంగాధర్, యూసఫ్, శ్రీనివాస్, చీటి సంధ్య, పల్లం నరసయ్య, శివతేజ, తదితరులు ఉన్నారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి





## -ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ.

ఏటూర్ నాగారం డిసెంబర్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ఈరోజు సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి.చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (5) దరఖాస్తులను .రాజ్ కుమార్ ఏటూర్ నాగారంకి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. 1.చాల్పాక గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా. సుమతి చాల్పాక పెద్ద చెరువు మత్తడి కాల్వను పంట పొలాలకు రాకుండా మరలించుట గూర్చి దరకాస్తు చేసినారు. 2.చాల్పాక గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా . సుమతి బానాజీ బందం గ్రామం లో సమ్మక్క సారలమ్మ మినీ జాతరకు మౌలిక వసతులు కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 3.ఏటూర్ నాగారం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా గుండుపల్లి కృష్ణ రావు వ్యవసాయపొడికల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 4.గోగుపల్లి గ్రామము ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా జరుపుల భాను చందర్ తండ్రి పేరు శంకర్ గిరివికాసం క్రింద బోర్ వెల్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 5.కమలాపురం గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా కంపెల్లి అరుణ మా యొక్క భూమి సర్వే చేయుట కొరకు దరకాస్తు చేసినారు.ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం .ప్రభాకర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఐటీఐ ఏటూర్ నాగారం .ఆర్.మహేందర్ ప్రోగ్రాం మేనేజర్ ఎస్ హెచ్ ఎమ్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం.కే.ప్రభాకర్ పెస కో ఆర్డినేటర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర...



ఏటూరునాగారం డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: ములుగు జిల్లా అధ్యక్షులు లిపోరిక రాహుల్ నాయక్ అధ్యక్షతన ఈరోజు ప్రజారాజోళ్ యాత్ర ములుగు జిల్లాకు చేరుకున్న సందర్భంగా మల్లంపల్లిలో ఆహ్వానం పలికిన సేవాలాల్ సేన విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నగర్ అలాగే సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్ అలాగే సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య జంపన్న,ఈ కార్య క్రమానికి సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే ములుగు జిల్లాలోనిర్వహించుకున్నారు . ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. సేవాలాల్ సేన పోరాట ఫలితంగా సాధించుకున్న విజయాలు చాలా ఉన్నాయని అందులో గిరిజన తండాలను గూడాలను పంచాయతీలుగా సాధించుకోవడం జనాభా దామాస ప్రకారం ఆరు శాతం నుండి 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంపుదలతో కృషి చేయడం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చేయడం అదేవిధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించడంలో సేవాలాల్ సేన ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక డిమాండ్ల సాధన తో పాటు వివిధ సమస్యలు పరిష్కరించి గిరిజన జాతి పక్షాన నిలబడ్డ ఏకైక సంఘం సేవాలాల్ సేన అని చెప్పారు గిరిజన చట్టాలను కాలరాస్తూ ప్రభుత్వ పాలకులు వ్యూహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాలను ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ గిరిజన రిజర్వేషన్లకు తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు ఈ నేపథ్యంలో సామాజికంగా రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ రంగాలలో గిరిజనులపై నిత్యం జరుగుతున్న భౌతిక దాడులను చూస్తుంటే గిరిజన జాతిని అణిచివేయుటకు బలమైన కుట్ర జరుగుతుందనేది అర్థమవుతుందని అన్నారు అందుకు మనకు మనమే రక్షించుకుంటూ గిరిజనుల పట్ల ప్రభుత్వ పాలకులు చూపిస్తున్న వివక్షతను ఎండగడుతూ గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గిరిజన మేధావులకు విద్యావంతులకు విజ్ఞప్తి చేశారు గత ఎన్నికలలో ప్రభుత్వ పాలకులు గెలుపుకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని రంగాలలో గిరిజనులకు రావాల్సిన హక్కులను పోరాడి సాధించుకునే దిశగా సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం ప్రజలను చైతన్యం చేయుటకు మరెన్నో న్యాయమైన డిమాండ్లతో ప్రజా రగ్ జోళ్ యాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు దేశవ్యాప్తంగా 15 కోట్ల బంజారా లు మాట్లాడే భాష గోర్ బోలిని భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి అధికార భాషగా గుర్తించాలి ఐదో ఆరవ షెడ్యూల్లో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి జీవో నెంబర్ 3ను పునర్జించి చట్టబద్ధత కల్పించాలి 100% అవకాశాలు ఏజెన్సీ గిరిజనులకు కల్పిస్తూ చట్టబద్ధత కల్పించాలి.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షులు సంతోష్ నాయక్ సేవాలాల్ సేన రైతు విభాగ అధ్యక్షుడు బద్రునాయక్ భద్రాద్రి కొత్తగూడెం రవి నాయక్ అలాగే ములుగు జిల్లా కమిటీ అజ్మీరా రతన్ సింగ్ ప్రధాన కార్యదర్శి దేటావత్ పవన్ కుమార్ విద్యార్థి విభాగ ములుగు జిల్లా అధ్యక్షులు ములుగు జిల్లా బంజారా నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నూతన పల్లె దవాఖానా భవన నిర్మాణానికై భూమి పూజ





చొప్పదండి నియోజకవర్గం శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యంకొడిమ్యాల డిసెంబర్ 16.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం తిరుమలాపూర్ గ్రామంలో నూతన పల్లె దవాఖాన భవన నిర్మాణానికై భూమి పూజ కార్యక్రమం చొప్పదండి నియోజకవర్గం శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య ఉప ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్యాధికారిని డాక్టర్ పరమేశ్వర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, ప్రజా ప్రతినిధులు, ఎం ఎల్ హెచ్ పి శ్రావణ్ కుమార్, సూపర్వైజర్ వెంకట నరసమ్మ, ఏఎన్ఎం మరియు ఆశాలు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క అసెంబ్లీలో చేసిన ప్రకటనను ఖండించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి)పంచాయతీ రాజ్ %d% రోడ్ల నిర్మాణాలపై మంత్రి సీతక్క అసెంబ్లీలో చేసిన ప్రకటనను ఖండించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ,ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఈ రోజు జరుగుతున్న అసెంబ్లీలో నిండు సభలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క) పక్క నియోజక వర్గ%శీ% ములుగు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు అన్నీ అబద్దాలు,అసత్యాలు మాట్లాడినారు...కొత్తగా రోడ్ల నిర్మాణము చేయడానికి సంబందించిన అన్నీ నిధులను విడుదల చేశామని, ప్రతీ గ్రామ పంచాయితీ తో పాటు , స్వచ్ఛభారత్ గ్రామాలు తండాలలో కొత్తగా రోడ్ల నిర్మాణం చేస్తున్నాం అని చెప్పి తప్పుడు ప్రకటన చేశారు.పక్క నియోజక వర్గం కుతా వేటు దూరంలో ఉన్న నర్సంపేట నియోజక వర్గంలో నేను శాసన సభ్యుడిగా గత ప్రభుత్వంలో మంజూరు చేసినటు నిధులు వందల కోట్ల రూపాయలు రద్దు చేసినారు .రద్దు చేయడం , దాటా వేయడం , కక్ష పూరితంగా వ్యవహరించడం మీకు కనపడడం లేదా ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేయడం శోచనీయం.ఒక్కనాడు అయినా నర్సంపేట కి వచ్చి సమీక్ష సమావేశం నిర్వహించారా.సమీక్ష చేయండి మీకే తెలుస్తుంది ఎందుకంటే పక్కనే ఉన్నారు కదా,నర్సంపేట నియోజకవర్గ%శీ% లో తండాలకు , గ్రామాలకు ,పల్లెలకు , ఇచ్చిన బిటి, సిసి,రోడ్లు పాటు, మహిళ భవనాలతో పాటూ అనేక రకాల అభివృద్ధి నిధులు , గతంలో నే మంజూరు అయి ఉన్నాయి.అనేక రాష్ట్ర స్థాయి ఇనిస్ట్యూషన్స్, విద్యాసంస్థలు, రిసెర్చ్ సెంటర్ లు, ఎక్కడికి అక్కడ మూలుగుతున్నవి.ఈ ప్రభుత్వానికి పట్టింపు లేదు, అసెంబ్లీ లో మాట్లాడానికి నీ పక్క నియోజకవర్గంలో జరిగే అటువంటి పరిస్థితులకు ఏ మాత్రం సంబంధం లేదు.ప్రభుత్వం పై పట్టు లేదు నియోజకవర్గంలో సమీక్ష%శీ%చే ఓపిక లేదు నర్సంపేట నియోజక వర్గానికి ఒక్కసారి అయినా వచ్చి సమీక్ష సమావేశం నిర్వహించే పరిస్థితి లేదు.సొంత జిల్లా పూర్వపు వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహించే సీతక్క నర్సంపేట అభివృద్ధి పై ఒక్కనాడు కూడా మీరు ఎందుకు సమీక్ష నిర్వహించలేదు.మీ ఎమ్మెల్యే లు, మీ అధికార పార్టీ కాంట్రాక్టర్ లకు వాటాలు ఉన్నటువంటి ఏజెన్సీలు పనిచేస్తే నేమొ 2 నెలలకే బిల్లులు వస్తాయి.గత ప్రభుత్వం లో పనులు చేసునటువంటి 1 సంవత్సరం పైబడిన వాళ్లకి సంవత్సరం నర దాటిన ఇవ్వాల్సిన బిల్లులు రావు కావాలని బిల్లులు ఆపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారు.బిల్లులకోసం 10 శాతం వసూలు చేస్తున్నటువంటి మీ ప్రభుత్వ వైఖరి పట్ల అసెంబ్లీలో మీరు ఎందుకూ మాట్లాడలేదు.రాష్ట్రంలో 10 శాతం వసూలు లేకుండా కాంట్రాక్టర్లకు బిల్లులు లేవు , మీ ప్రభుత్వానికి కప్పం కడితే రెండు నెలల్లోనే బిల్లులు ఎలా వచ్చినాయి.మీ కొత్త ప్రభుత్వం మార్పు వల్ల అభివృద్ధి ఆగిపోయింది , కొత్త నిధులు అడిగే వారు ఎవరు లేరు కానీ, ఉన్న నిధులు రద్దు అయినాయి. ఉన్న వ్యవస్థ మొత్తం ఆగిపోయింది , ఇకనైనా నర్సంపేట వైపు దృష్టి పెట్టండి , నర్సంపేట అభివృద్ధి కుంటుపడింది..

# ఆత్మరక్షణకు కరాటే,కుంగ్ ఫు అవసరం

## -ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్



జగిత్యాల జిల్లా డిసెంబర్ 16(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న కడకుంట్ల సాత్విక్, హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో కుంగ్ ఫు దో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఐదవ జాతీయ కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ లో పాల్గొని బ్రాన్జ్ మెడల్ సాధించగా,ప్రగతి పాఠశాల యాజమాన్యం విద్యార్థిని మెమెంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ..ఆత్మరక్షణ అనేది సమాజంలో ప్రతి వ్యక్తికి అవసరమని,ఈ నేపథ్యంలో కుంగ్ ఫు, కరాటే వంటి ఆత్మరక్షణ కళలు ఎంతో ప్రాధాన్యం సంతరించుకున్నాయని,ఈ విద్యార్థి కేవలం కుంగ్ ఫు మాత్రమే కాదు, తన వ్యక్తిత్వాన్ని కూడా మెరుగుపరుచుకున్నాడని, ఇది మిగతా విద్యార్థులకు ఒక ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఇతని విజయంతో ప్రేరణ పొందిన పాఠశాల మిగతా విద్యార్థులు కూడా ఆత్మరక్షణ కళలు నేర్చుకునే దిశగా ఆసక్తి చూపాలని,కుంగ్ ఫు వంటి కళలు కేవలం శారీరక శక్తిని పెంచడమే కాకుండా,మానసిక స్థైర్యాన్ని కూడా పెంపొందిస్తాయని, విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత మేలుచేస్తే అవకాశముందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ని కరాటే మాస్టర్లు ప్రభాకర్,ప్రవీణ్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆకస్మికంగా తనిఖీ



వరంగల్ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక) వరంగల్ లోని సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్,పరిపాలన విభాగం, ఆంటీనేటల్ వార్డ్, లేబర్ గది, పోస్ట్ నెటల్ వార్డ్, ఆపరేషన్ థియేటర్,ఫార్మసీ స్టోర్, కిచెన్ లను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. సమీకృత సలహా పరీక్ష(ఐసీటీసీ) కేంద్రాన్ని, అదేవిధంగా ఆసుపత్రిలోని హెచ్ఐవి టెస్ట్ సెంటర్ను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. ఆసుపత్రిలో ఏవైన ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించే వివిధ జబ్బులకు సంబంధించిన వివరాలతో కూడిన జాబితాను ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలతో అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు 300 మంది పేషంట్లు వస్తున్న దృష్ట్యా ప్రస్తుతమున్న రెండు ఓపి కౌంటర్లకు అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరుచుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వంటగదిను కలెక్టర్ స్వయంగా సందర్శించి సరుకుల నాణ్యతను, వండిన వంట పదార్థాలను పరిశీలించారు.ఆసుపత్రి డాక్టర్లతో పాటు సిబ్బంది అందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్ తో పాటు ఐ డి కార్డులు అందజేయాలన్నారు.ఆస్పత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేషెంట్లకు ప్రతి ఔషధం ఆస్పత్రి నుండే అందజేయాలని బయట నుండి పేషెంట్ల ద్వారా తెప్పించినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫార్మసీలో అధికంగా తక్కువగా వినియోగించే ఔషధాల వివరాలు



ఫార్మసిస్టును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో మల్టీ ప్యారా మానిటర్ను ప్రారంభించారు. ఆసుపత్రిని, పరిసరాలను పరిశీలించి పనికిరాని వస్తువులను పరిసరాలలో పేరుకొని ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. పరిసరాలలో ఎలుకల నివారణ నిమిత్తం కాంక్రీట్ వేయాలని సూచించారు. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా వారి సౌకర్యార్థం కావలసిన పరికరాలు, సిబ్బంది తదితర వివరాలను ఉన్నతాధికారులకు పంపుటకు గాను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ఆర్ ఎం ఓ లు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ సత్య జిత్ రే , ఏవో సాజిద్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగను పట్టుకున్న గంభీరావుపేట పోలీసులు..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 16 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో గత రెండు నెలల క్రితం రేణుక వైన్స్ షట్టర్ తలాలు పగలగొట్టి అందులోనుండి పదివేల రూపాయల నగదు తోపాటు ఫుల్ బాటిల్స్ ఎత్తుకెళ్లిన కేసులో ఏ1 చెప్పాల నర్సింలు తేదీ 24 10 2024 రోజున గంభీరావుపేట పోలీస్ ఆధ్వర్యంలో అరెస్టు చేయగా అదే కేసులో ఏ3 గా ఉన్న బీరప్పగారి హరీష్ అంతర్ రాష్ట్ర దొంగను పోలీసులు తేదీ 15 10 2024 రోజున రాత్రి 10 గంటల సమయంలో గంభీరావుపేట బస్టాండ్ పరిసర ప్రాంతంలో పట్టుకున్నారు

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం - చేర్యాల మండల విద్యాధికారి కిష్టయ్య



చేర్యాల, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గణిత దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైమరీ హైస్కూల్ విద్యార్థులకు క్విజ్, టాలెంట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలలను బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ఉద్దేశంతో ఇలాంటి పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా మండలంలోని ముస్త్యాల మోడల్ పాఠశాలలో 19వ తేదీన ఉదయం 9:30 నిమిషాలకు ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ప్రతి పాఠశాల నుండి 5వ తరగతి విద్యార్థులను పాఠశాలకు ఇద్దరు చొప్పున పంపాలని ఆయన తెలిపారు. అలాగే హై స్కూల్ విద్యార్థులకు 20వ తేదీన నిర్వహించే క్విజ్ పోటీలకు తొమ్మిదవ తరగతి నుండి ఇద్దరు విద్యార్థులు, పదవ తరగతి నుండి ఇద్దరు విద్యార్థులను పోటీలకు పంపాలని అన్నారు. ఈ విషయంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపి విద్యార్థులందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## కామారెడ్డి సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16:తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ పాత ఖైదీలు, టెర్మినల్లీ -3 ఖైదీల కోసం ప్రత్యేక ప్రచారం ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టీ నాగరాణి కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉప కారాగారాన్ని సందర్శించారు. ఖైదీల వివరాలు సేకరించి, ఖైదీల సౌకర్యాలు, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంట గది, వంట ఆహార సామాగ్రి తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది మోహన్ రావు, సబ్ జైలు సూపరింటెండెంట్ సంజీవ రెడ్డి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ జూనియర్ అసిస్టెంట్స్ శ్రవణ్ కుమార్ ,సాయిప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16**:తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ పాత ఖైదీలు, టెర్మినల్లీ %×××% ఖైదీల కోసం ప్రత్యేక ప్రచారం ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టీ నాగరాణి కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉప కారాగారాన్ని సందర్శించారు. ఖైదీల వివరాలు సేకరించి, ఖైదీల సౌకర్యాలు, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంట గది, వంట ఆహార సామాగ్రి తనిఖీ చేసారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది మోహన్ రావు, సబ్ జైలు సూపరింటెండెంట్ సంజీవ రెడ్డి, జిల్లా



న్యాయసేవాధికార సంస్థ జూనియర్ అసిస్టెంట్స్ శ్రవణ్ కుమార్ ,సాయిప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**కొమురవెల్లి, డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక)**:కొమురవెల్లి మండలంలోని తపాస్ పల్లి గ్రామంలో మిషన్ భగీరథలో వాటర్ మెన్ గా పనిచేస్తున్న వ్యక్తి వాటర్ ట్యాంక్ ను ఓవర్ ఫుల్ చేసి ప్రతిరోజు తన పొలమును పారించుకుంటున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సోమవారం కాళీ బిందెలతో నిరసన తెలిపిన సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం నుండి గ్రామంలో వాటర్ మెన్ తన సొంత అవసరాలకు నీటిని వాడుకుంటున్నాడని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మిషన్ భగీరథ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా పై అధికారులు వెంటనే స్పందించి అతనిపై చర్యలు తీసుకొని, నీటిని



వృధా కాకుండా చూస్తూ ప్రజలకు భగీరథ నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కదిరే యశోదకు నివాళులర్పించిన ఏయంసి చైర్మన్ గంట సంజీవరెడ్డి




**కేసముద్రం ప్రతిరిది, డిసెంబర్ 16( తెలంగాణ పత్రిక)**కేసముద్రం మండలం అన్నారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కదిరే ప్రకాష్ తల్లి కదిరి యశోద మృతిచెందగా భౌతిక కాయానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
అల్లం నాగేశ్వర్ రావు పూలమాలవేసి నివాళులు అర్పించారు.వారితో పాటు బండారు దయాకర్,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,గండి శ్రీనివాస్,శేఖర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## ఏసీబీ వలలో చిక్కిన మెట్పల్లి అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి అఫీసొద్దీన్



జగిత్యాల జిల్లా.తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 16:4500 రూపాయలు లంచం తీసుకుంటూ చిక్కన ఆఫీసోద్దీన్.రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలంకు చెందిన పల్లపు నరేష్ అనే వ్యక్తి దగ్గర ఎన్ఓసి పై సంతకం కోసం 4500 డిమాండ్ చేయగా బాధితుడు ఎసిబి కి పిర్యాదు చేయగా సాయంత్రం రెక్కి నిర్వహించి పథకం ప్రకారం పట్టుకున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో దళారుల రాజ్యం!

కరీంనగర్: కరీంనగర్ ఉమ్మడి జిల్లా రైతులు తమ ధాన్యం విక్రయించుకునేందుకు మునుపెన్నడూ లేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. వానకాలం సీజన్‌లో ఇప్పటికీ పూర్తి స్థాయిలో కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో పడగా, దీనిని ఆసరా చేసుకుంటున్న దళారులు ఏకంగా ప్రభుత్వం గుర్తించిన కొనుగోలు కేంద్రాల్లోనే అడ్డా వేస్తున్నారు. క్వింటాల్‌కు రూ.1,800 నుంచి రూ.1,850 చెల్లించి కొనుగోలు చేస్తూ, మిల్లర్లకు విక్రయించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక కేంద్రాల్లో ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. నిజానికి ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర క్వింటాలు ఏ గ్రేడు ధాన్యానికి రూ.2,320, సాధారణ రకానికి రూ.2,300 ప్రకటించింది. దళారులు చెల్లించే ధరకు కనీస మద్దతు ధరకు ఒక్క క్వింటాలుపై రూ.500 వ్యత్యాసం కనిపిస్తోంది. అంటే ఒక్క 20 క్వింటాళ్లు దళారులకు విక్రయించిన రైతు రూ.10 వేలు నష్టపోవాల్సి వస్తోంది. గత నెల 14 నుంచి ఎమ్మెల్యేలు, అధికారులు అట్టహాసంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. దాదాపు అన్ని చోట్లా ప్రారంభించిన అధికారులు, ఇప్పటి వరకు కొనుగోళ్లు మాత్రం మొదలు పెట్టలేదు. గత నెల మొదటి వారంలోనే కోతలు నిర్వహించుకున్న రైతులు, కేంద్రాల్లోనే ఆరబెట్టుకుంటూ విసిగి పోతున్నారు. ఇప్పటికే కొనుగోళ్లు జరిగితే ముందుగా కేంద్రాలకు వచ్చిన రైతుల చేతికి డబ్బులు వచ్చేవి. అయితే, రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితిని చూసిన దళారులు రంగ ప్రవేశం చేసి ఎక్కడ బడితే అక్కడ విచ్చల విడిగా ప్రభుత్వం ద్వారా ఐకేపీ, ప్యాక్స్, హాకా, డీసీఎంఎస్ కేంద్రాలను అడ్డాలుగా మార్చుకుని యథేచ్ఛగా కొనుగోళ్లు జరుపుతున్నారు.

# అందని మెడికల్ బోర్డు ధ్రువీకరణ పత్రాలు

మెడికల్ బోర్డు ధ్రువీకరణ పత్రం పొందేందుకు అనంతపురం సర్వజన వైద్యశాలకు వస్తున్న రోగులు అష్టకష్టాలు పడుతున్నారు. నడవలేనివారు, రోగులను వారి బంధువులు, సహాయకులు.. పలు వాహనాల్లో తీసుకువస్తున్నారు. వారు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. వైద్యులు రెండు గంటలే అందుబాటులో ఉండటంతో సూదర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు అవస్థలు పడుతూ వెనుదిరుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఎన్‌టీఆర్ భరోసా కింద నెలకు రూ.15 వేలు పింఛను పొందాలంటే ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మెడికల్ బోర్డు ధ్రువీకరణ తీసుకోవాల్సి ఉంటుంది. రోగి ఆరోగ్య సమస్యలను బట్టి ఆర్థో, న్యూరోసర్జరీ, న్యూరాలజి తదితర విభాగాల్లో పనిచేసే ముగ్గురు వైద్యులతో పాటు సూపరింటెండెంట్ సంతకాలు చేయాల్సి ఉంది. ప్రతి మంగళవారం, బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు జారీ చేస్తామని సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఉదయం 9 గంటలకే వచ్చి ఆసుపత్రి ఆవరణలోని రిజిస్ట్రేషన్ కౌంటర్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఆరోగ్య సమస్యలున్న వారు వస్తున్నారు. ఈమేరకు మంగళవారం 300 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోగా 130 మందిని వైద్యులు పరీక్షించి ధ్రువీకరణ పత్రాలను జారీ చేశారు. మిగిలిన వారందరూ వెళ్లిపోయి శుక్రవారం రావాలని సెక్యూరిటీ సిబ్బంది ప్రకటించటంతో రోగుల సహాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మా కూతురు రెడ్డిరాణికి పుట్టుకతోనే బుద్ధిమాంద్యం ఉంది. రూ.5వేలు వెచ్చించి.. కారును అద్దెకు తీసుకుని సర్వజన వైద్యశాలకు వచ్చాం. ఉదయం 9 గంటలకే వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం. నాలుగు గంటల కల్లా వైద్యులు సమయం అయిపోయిందని వెళ్లిపోయారు.



దూరప్రాంతం నుంచి వచ్చాం అని వేడుకున్నా ఎవరూ కనికరించలేదు. ఆమెను కారులో నుంచి తీసుకురావడానికి నేను, నాభార్య నానా అగచాట్లు పడ్డాం. శుక్రవారం రమ్మన్నారు.
ఆ రోజైనా ఇస్తారో.. తిప్పిపంపుతారో అర్థం కావటం లేదు. నాకు రెండు కాళ్లు పనిచేయవు. బ్రెయిన్ ట్యూమర్ ఉంది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వేచి ఉన్నాం. గోరంట్ల నుంచి అనంతపురం వచ్చి వెళ్లేందుకు ఐదు గంటలపైగా ప్రయాణం చేయాలి. వాహనం అద్దెకు రూ.6వేలు ఇవ్వాలి. ఉదయం నుంచి వైద్యులను అందుబాటులో ఉంచితే అవస్థలు తప్పుతాయి. రోగులకు ఇబ్బందులు లేకుండా ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. కొంతమంది రోగులకు ఇద్దరు వైద్యులు సంతకాలు పెట్టారని అలాంటి వారిని గుర్తించి.. మరో వైద్యుడితో సంతకం చేయించి అందజేస్తామన్నారు. రోగిని తీసుకురావాల్సిన అవసరం లేదని సహాయకుడు వస్తే అందజేస్తామన్నారు.

# యువత నైపుణ్యం వెలికితీత...

సూళ్లూరుపేట: యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు.. వారిలోని నైపుణ్యాలను తెలుసుకునేందుకు కూటమి ప్రభుత్వం ఇంటింటా గణన చేపడుతోంది. జిల్లాలో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో సచివాలయ సిబ్బంది ఎన్యుమరేటర్లుగా భాగస్వామ్యం కానున్నారు. దీనిపై ముందస్తుగా సచివాలయ సిబ్బందికి పురపాలిక, మండలాల వారీగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల ఇప్పటికే శిక్షణ పూర్తయింది. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నైపుణ్య గణన చేపట్టాల్సి ఉంది. ఇందులో 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న వారి వివరాలను తెలుసుకుని, యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. గణనలో భాగంగా కుటుంబీకుల విద్యార్హతలు, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, ప్రస్తుతం ఉపాధి వివరాలు, నైపుణ్యాలు, తదితరాలకు సంబంధించి 25 రకాల ప్రశ్నలకు సమాచారం సేకరిస్తారు. గణనలో ఆయా వ్యక్తుల విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఉద్యోగ ఆసక్తి, తదితర వివరాలను నమోదు చేస్తారు. గణన ఎన్యుమరేటర్‌తోపాటు ప్రతి పౌరుడు సైతం ప్లేస్టోర్‌కు వెళ్లి, నైపుణ్య యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, అందులో వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఆధార్ నంబరు ఆధారంగా వివరాలు నమోదు చేస్తారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు 15 నుంచి 59 ఏళ్లలోపు వారి వివరాలను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా వారివారి విద్యార్హతల ఆధారంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి, ఉద్యోగావకాశం కల్పించనున్నారు. గణన పూర్తయిన తర్వాత యువత 'నైపుణ్యం' పోర్టల్‌లోకి వెళ్లి వారి సబ్జెక్టును ఎంపిక చేసుకోవాలి. గణనలో భాగంగా కుటుంబీకుల విద్యార్హతలు, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, ప్రస్తుతం ఉపాధి వివరాలు, నైపుణ్యాలు, తదితరాలకు సంబంధించి 25 రకాల ప్రశ్నలకు సమాచారం సేకరిస్తారు.



గణనలో ఆయా వ్యక్తుల విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఉద్యోగ ఆసక్తి, తదితర వివరాలను నమోదు చేస్తారుఅక్కడ కనిపించే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. బాగుంది.. బాగాలేదు.. ఫర్వాలేదు.. అధ్వానం.. అని ర్యాంకింగ్ వస్తుంది. దీని ఆధారంగా సంబంధిత వ్యక్తి నైపుణ్యాలు ఏ మేరకు ఉన్నాయో ఎవరైనా తెలుసుకునే అవకాశం ఉంది.
ఆ మేరకు వారికి ఇంకా ఏమైనా నైపుణ్య శిక్షణ ఇప్పించాల్సి ఉందా.. లేదా.. తెలుసుకుని, ఆ దిశగా చర్యలు చేపడతారు. నైపుణ్య గణన సందర్భంగా ఒక వ్యక్తి వివరాలను ఎన్యుమరేటర్లు యాప్‌లో నమోదు చేసి, అప్‌లోడ్ చేసేందుకు 15 నుంచి 20 నిమిషాల వరకు సమయం పడుతోంది. దీంతో ఎన్యుమరేటర్ రోజుకు 15 మంది వివరాలను సేకరించే వీలుంది. నైపుణ్య గణన పూర్తయిన తర్వాత ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ఖాతా ఉంటుంది. దీని ఆధారంగా వారి నైపుణ్యం, విద్యార్హతలు తదితర సమాచారాన్ని పరిశ్రమల వారికి అందజేస్తారు. వారు అవసరమైన వారిని ఎంపిక చేసుకుని ఉద్యోగావకాశాలు కల్పిస్తారు.